నవతెలంగాణ

నవ్యత తెలుగు దినపత్రిక

1

వరంగల్-ములుగు

మంగళవారం సెప్టెంబర్ 24, 2024

రుణమాఫీ కాని రైతుల ఆందోళన

నవతెలంగాణ-పర్వతగిరి

రుణమాఫీ కాని రైతులు సోమవారం వర్ధన్నపేట ఎస్‌బీఐ బ్యాంక్ ఎదుట ఆందోళన చేపట్టారు.వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై బయటాయించి ధర్నా రాస్తారోకో నిర్వహించారు. గంటకు పైగా రాస్తారోకో-ధర్నా నిర్వహించడంతో గంట పాటు వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ భారీగా స్తంభించింది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడారు. రుణమాఫీ విషయంలో బ్యాంకు సిబ్బంది నెలల తరబడి తిప్పిస్తూ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే బ్యాంకు సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఈ నేపథ్యంలోనే అటుగా వెళ్తున్న టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావును అడ్డుకున్నారు. ఈ సందర్భంగా తమ సమస్యను పరిష్కరించాలని రైతులు గోడును వెలిబుచ్చారు. విషయం తెలుసుకున్న ఎస్సై రాజు చేరుకుని రైతులకు నచ్చజెప్పడంతో ధర్నాను విరమించారు.



'ప్రజావాణి'లో ఎస్‌బీఐ మేనేజర్‌పై ఫిర్యాదు

వరంగల్ జిల్లా వర్ధన్నపేట ఎస్బిఐ బ్యాంకులో రుణమాఫీ అయిన రైతులకు పంట రుణాలు ఇవ్వడంలో ఎస్‌బీఐ మేనేజర్ తీవ్ర జాప్యం చేస్తున్నారని రామవరం గ్రామానికి చెందిన ఆకోజు సాంబయ్య ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం పంట రుణమాఫీ చేయగా తమ రుణం మాఫీ అయిందని, మళ్లీ కొత్తగా రుణం కావాలని వెళ్తే బ్యాంకు అధికారులు పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. బ్యాంకు మేనేజర్ రైతులకు సమాధానం చెప్పకుండా బయటకు నెట్టేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. బ్యాంకులో రైతులకు జరుగుతున్న తీవ్ర ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతూ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు.

జీపీ కార్యదర్శులు విధులు సమర్ధవంతంగా నిర్వర్తించాలి

-డీఎల్ పీవో కుంట రాజీవ్‌కుమార్

నవతెలంగాణ-నర్సంపేట

గ్రామ పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉంటూ విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాలని డివిజనల్ పంచాయతీ అధికారి కుంట రాజీవ్‌కుమార్ అన్నారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన డివిజనల్ స్థాయి పంచాయతీ కార్యదర్శులు, డాటా ఎంట్రీ ఆపరేటర్‌ల సమావేశంలో విధుల పట్ల కార్యదర్శులు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతిరోజూ గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టేలా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు. ఇంటి పన్నులు, ఇతర పనులు సకాలంలో వసూలుచేసి పంచాయతీ ఖజానాలో జమ చేయాలని సూచించారు. గ్రామపంచాయతీ పరిధిలో నిర్మించిన డంపింగ్ యార్డ్ లను, స్మశాన వాటికలు, పల్లె ప్రకతి వనాలను, నర్సరీలను రోజువారీగా సందర్శించి పరిశుభ్రంగా ఉండేలా సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. గ్రామాలను సందర్శించి డంపింగ్ యార్డ్ లను, కంపోస్ట్ ఎరువు తయారీని క్షుణ్ణంగా పరిశీలిస్తామని తెలిపారు. గ్రామ పంచాయతీ రికార్డులను పూర్తి స్థాయిలో అప్డేట్ చేయాలన్నారు. విధుల పట్ల ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా శాఖ పరమైన చర్యలకు బాధ్యులు కావాల్సి వస్తుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎంపీఓలు సునీల్ కుమార్, పసరగుండ రవి, రామకష్ణతో పాటు పంచాయతీ కార్యదర్శులు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.



నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

నవతెలంగాణ- నెక్కొండ

కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చి కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయం చేసిందని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య అన్నారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లా యిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నెక్కొండ అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య హాజరై మాట్లాడుతూ యూనియన్ పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు, పనిగంటలు అక్రమ తొలగింపులు, మహిళా కార్మికుల హక్కులు ఆరోగ్యం, సంక్షేమం తదితర అనేక ప్రాథమిక హక్కులను భంగం కలిగించే ఈ లేబర్ కోడలను నిరసిస్తూ ఈరోజు బ్లాక్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. డీవైఎస్ మనబోతుల మల్లేశం మాట్లాడుతూ తక్షణమే కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి న్యాయం చేయాలని లేనియెడల ఉద్యమాలను ఉదతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూక్య నరేష్, చలకలపల్లి వీరస్వామి, ఈదునూరు సాయిలు, మదారు, బస్సుకే శీను, చెరుకు ప్రభాకర్, ఆదిరెడ్డి, సరూప, బుజ్జమ్మ సబితా, సింగం ఉపేంద్ర, వెంకటేష్, గుజ్జునూరి రాజు, రాజు, యాకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



బీసీ కుల గణన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

25న జరిగే కులగణన మార్చ్‌ను విజయవంతం చేయండి

-బీసీ సంఘం జిల్లా నాయకులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

నవతెలంగాణ-నర్సంపేట

ఈ నెల 25న హైదరాబాద్‌లో నిర్వహించనున్న కుల గణన మార్చ్‌ను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగల శ్రీనివాస్ కోరారు. సోమవారం పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 25న హలో బీసీ చలో హైదరాబాద్ కుల గణన మార్చ్ సుందరయ్య పార్క్ నుండి ఇందిరా పార్క్ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహార్యాలీలో వరంగల్ జిల్లాతో పాటు నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా బీసీ సంక్షేమ సంఘం గ్రామ, మండల, నియోజకవర్గ, వరంగల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, పార్టీలకతీతంగా బీసీ నాయకులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని కుల గణన మార్చ్‌ను విజయవంతం చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కిందటి అసెంబ్లీ ఎన్నికలకు ముందు అధికారంలోకి వస్తే సమగ్ర కులగణన ను చేపడుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ఇప్పటి వరకు చేపట్టలేకపోయిందన్నారు. బీసీల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ అధికారం అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్ నాయకులకు గుర్తు చేస్తున్నారు. కాంగ్రెస్ బీసీలకు ఇచ్చిన ఎన్నికల హామీని అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ జనవరిలో రాహుల్ గాంధీని కలిసి తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే సమగ్ర కుల గణన చేపట్టాలని కోరామన్నారు. ఆ సమయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కూడా కలవడంతో కలిసిన వారం రోజుల్లోనే రాష్ట్ర మంత్రి వర్గంలో తీర్మానం చేసి వెంటనే ఫిబ్రవరి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో అసెంబ్లీ బిల్లు పెట్టి ఏకగ్రీవ తీర్మానం చేశారని, జీవో నెంబర్ 26 ను విడుదల చేసి రూ.150 కోట్ల బడ్జెట్ కూడా కేటాయించారని తెలిపారు. ఇప్పటికైనా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ చెప్పినట్లు కులగణన చేస్తారా, లేదంటే మీ కుర్చీలు ఖాళీ చేస్తారా తేల్చుకోవాలన్నారు. ఈ సమావేశంలో బీసీ సంఘం జిల్లా నాయకులు, చెన్నారావుపేట మండల ఇంచార్జ్ చెన్నూరి రవి కుమార్ ముదిరాజ్, దుగ్గొండి మండల నాయకులు సంకటి శ్రీనివాస్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, కార్యదర్శులు ఓడపెల్లి రమేష్ మేర, శీరంశెట్టి రాజేందర్, బేతి భాస్కర్, గాండ్ల శ్రీనివాస్, బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.



డిప్యూటేషన్‌పై బల్దియాకు బొట్ల నరేష్

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహా నగర పాలక సంస్థలో సీనియర్ అసిస్టెంట్ బొట్ల రమేష్ చాలా ఏళ్ల నుండి విధులు నిర్వర్తించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం బదిలీలు చేపట్టగా కొన్ని నెలల క్రితం ఖమ్మం మహానగ రపాలక సంస్థకు బదిలీ కాగా సోమవారం డిప్యూటేషన్‌పై మళ్లీ వరంగల్ మహానగరపాలక సంస్థకు బొట్ల రమేష్ విధుల్లో చేరారు.

ఫిల్టర్‌బెడ్‌ను తనిఖీ చేసిన మేయర్

నవతెలంగాణ-వరంగల్

బల్దియా పరిధి 22వ డివిజన్ దేశాయిపేట ప్రతా పరుద్ర ఫిల్టర్ బెడ్‌ను నగర మేయర్ గుండు సుధారాణి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేసి ఫిల్టర్ బెడ్‌లోని సిబ్బంది హాజరు రిజిష్టర్, వాటర్ మానిటరింగ్ సెల్, హెయిర్ బ్లోయర్, ఫిల్టర్ మీడియా, సంప్, పంప్‌హౌస్‌లను పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ధర్మసాగర్ నుండి ఫిల్టర్ బెడ్‌కు వచ్చే రా వాటర్‌ను, ఫిల్టర్ బెడ్‌లో నీటిని శుద్ధి ప్రక్రియ, క్లోరినేషన్ చేసిన తదుపరి సరఫరా చేసే నీటి నాణ్యతను మేయర్ పరిశీలించారు. ఫిల్టర్ బెడ్ పరిధిలోని ప్రాంతాలకు నీటి సరఫరా వేళలు పాటిస్తూ సక్రమంగా తాగునీరు అందేలా ముఖ్యంగా రైల్వే గేట్ అవతలి ప్రాంతాలకు తాగునీటి సరఫరా జరిగేలా నిత్యం పర్యవేక్షించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ శ్రీనివాస్, డీఈ రంగారావు, రాజ్‌కుమార్, ఏ.ఈ.లు కష్ణమూర్తి, హరి, ముజమ్మిల్, హబీబుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.



నిరుపయోగంగా మిషన్ భగీరథ ట్యాంకు

- గత పాలకుల, అధికారుల నిర్లక్ష్యమే కారణం

- పునరుద్ధరణ పనులు చేపట్టాలని స్థానికుల వేడుకోలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కొంకపాకలో గత ఆరు సంవత్సరాల క్రితం మిషన్ భగీరథ వాటర్ ట్యాంకును నిర్మించారు.గ్రామంలో ఒకే ఒక వాటర్ ట్యాంకు ఉండటంతో వేసవి కాలంలో మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉంటుంది. ఈ ట్యాంకును గత ప్రభుత్వంలో మిషన్ భగీరథ నిధులు రూ.75లక్షలతో కొంకపాక లోని గొల్లపల్లె- షాపూర్‌కు వెళ్లే రోడ్డు పక్కనా నిర్మించారు. అప్పటి ఎమ్మెల్యే అరూరి రమేష్ 2018లో ప్రారంభించారు. అప్పటినుండి ఇప్పటి వరకు వాటర్ ట్యాంక్ నిరుపయోగంగానే ఉందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత పాలకుల అధికారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంబంధిత ఏఈ, కాంట్రాక్టర్‌ల నిర్మాణ తప్పిదం వల్లే వాటర్ ట్యాంకు పనికిరాకుండా పోయిందని కొంకపాక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ ట్యాంకుకు పునరుద్ధరణ పనులు చేపట్టాలని కోరుతున్నారు.ఈ ట్యాంక్ నుంచి నీటి సరఫరా జరిగితే తాగునీటి సమస్య తగ్గుతుందని ప్రజలు భావిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నిరుపయోగంగా ఉన్న విషయం గురించి 'నవతెలంగాణ' పంచాయతీ కార్యదర్శి కె.సదానందంను నవ తెలంగాణ ఫోన్‌లో వివరణ కోరగా ఇప్పటికే ట్యాంకును పరిశీలన చేశామని,ఈ విషయాన్నిఉన్నత అధికారుల దష్టికి తీసుకు వెళ్లి వెంటనే సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

బ్లాక్ డే జయప్రదం



నాలుగు లేబర్ కోడ్ ప్రతులను దగ్ధం చేసిన సిఐటియు

నవతెలంగాణ ఏటూరు నాగారం (ఐటిడిఏ)

కార్మిక హక్కులకు భంగం వాటిల్లే నాలుగు లేబర్ కోడ్‌లను సిఐటియు ఆధ్వర్యంలో దగ్ధం చేశారు .మండల కేంద్రంలో సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు దావూద్ హాజరై కేంద్ర ప్రభుత్వ నిరంకుశపాలనను ఉద్దేశించి మాట్లాడారు. 2019లో వేతనాల కోడ్ ను, 2020లో ఐ ఆర్ కోడ్, ఓఎసెహెచ్ కోడ్, సామాజిక భద్రతా కోడ్ ఇలా నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో ఆమోదించింది. అంతకు ముందున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లను తెచ్చి బిజెపి ప్రభుత్వం కార్మికవర్గ హక్కులను విదేశీ స్వదేశీ పెట్టుబడ దారులకు కట్టబెట్టిందన్నారు. కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టం చేసిందన్నారు. పార్లమెంట్లో ప్రజాస్వామ్య పద్ధతిలో చర్చలు జరపకుండా యాజమాన్యాలకు బిజెపి కొమ్ము కాసిందన్నారు.ఈ లేబర్ కోడ్లను దేశ వ్యాప్తంగా కార్మికవర్గం, రైతాంగం వ్యతిరేకిస్తూ ఈనెల 23న 'బ్లాక్ డే'గా ప్రకటించడం జరిగిందన్నారు.కేంద్ర, రాష్ట్ర యూనియన్ పెట్టుకునే హక్కు, సమ్మె హక్కు, పని గంటలు, అక్రమ తొలగింపులు, మహిళా కార్మికుల హక్కులు, ఆరోగ్యం, సంక్షేమం తదితర అనేక ప్రాథమిక హక్కులకు భంగం కల్గించే ఈ లేబర్ కోడ్లను నిరసిస్తూ కార్యక్రమంచేపట్టారు ఈ కార్యక్రమంలో మంచాల రామారావు. కూనపల్లి వెంకటేశ్వర్లు. పెయ్యల కష్ణ.లక్ష్మయ్య. వాసం పెంటయ్య. నాయని కష్ణ. కుండాయి లింగమూర్తి. చింతా నాగేశ్వరరావు లతోపాటు తదితరుల పాల్గొన్నారు.

నిరుపేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ-వరంగల్

నిరుపేదల సంక్షేమం అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.సోమవారం వరంగల్ పట్టణంలోని ఎల్బీ నగర్ క్రిస్టల్ గార్డెన్‌లో చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొని వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఖిలా వరంగల్, వరంగల్ మండలాలకు చెందిన 454 మంది లబ్దిదారులకు రూ.3 కోట్ల 97లక్షల 96 వేల 308 రూపాయల సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా వైద్యం అభివద్ధి సంక్షేమం పై ప్రత్యేక దష్టి సాధించి అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అక్టోబర్ 2వ తేదీ నుండి డిజిటల్ ఫ్యామిలీ హెల్త్ కార్డులను ప్రతి కుటుంబానికి అందించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం, 104, 108 వాహ నాల ద్వారా లక్షల మంది ప్రాణాలను రక్షించడం జరిగిందని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో రెండవ అతిపెద్ద నగరమైన వరంగల్‌పై ప్రత్యేక దృష్టి సారించి హైదరాబాద్‌కు ధీటుగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు బహు ముఖ వ్యూహాలను అమలు చేస్తున్నారని అన్నారు. 2050వరకు జనాభా పెరుగుదలను దృష్టిలో పెట్టుకుని దానికి అనుగుణంగా వరంగల్ నగర అవసరాలకు సరిపోయేలా మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తున్నామని, ఫార్మా సిటీ, ఐటి సర్వీసెస్, మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్స్, ఎకో టూరిజం, ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్, స్టేడియం, ఎయిర్ పోర్టు, లాజిస్టిక్స్ పార్కు, టూరిజం వంటి అంశాలు ప్రధానంగా ఉండేలా మాస్టర్‌ప్లాన్‌ను తయారు చేస్తున్నామని అన్నారు. వరంగల్ నగరం ఇన్నర్ రింగ్ రోడ్డు, ఔటర్ రింగ్ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనే జ్ పనులను యుద్ధ ప్రతిపాదికన చర్యలు చేపడు తున్నామని చెప్పారు. వరంగల్ లో ఎయిర్ పోర్టు నిర్మాణా నికి కషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. కోటి మంది మహిళలను వ్యాపార, పారిశ్రామికవే త్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తున్న దన్నారు. అందులో భాగంగా వరంగల్ నగరంలో కూడా ఇందిరా మహిళా శక్తి క్యాంటీ న్లను ఏర్పాటు చేయడం జరుగుతోందని మంత్రి తెలిపారు. త్వరలో వరంగల్ తూర్పు నియోజక వర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని మంత్రి అన్నారు. రెండు పడకల గదుల ఇళ్లను కూడా అర్హులకు మంజూరు చేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగేశ్వరరావు, ఇక్బాల్, కార్పొరేటర్లు, మహమ్మద్ పురా?న్, గుండు చందన పూర్ణచందర్, చింతాకుల అనిల్‌కుమార్, కావేటి కవిత, బైరబోయిన ఉమా దామోదర్, సురేష్ జోషి ముష్కమల్ల అరుణ సుధాకర్, భోగి సువర్ణ, సోమిశెట్టి ప్రవీణ్, బాల్నే సురేష్ పాల్గొ న్నారు.



మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ప్రభుత్వం కృషి

వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు

నవతెలంగాణ-పర్వతగిరి

మహిళలను కోటీశ్వరులు గా చేయడమే ప్రభుత్వ ధ్యేయం అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.మండల కేంద్రంలోని మదర్ తెరిస్సా మండల సమైక్య 18వ వార్షిక మహాసభ సమావేశాన్ని ఎంపీడీవో సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి మహిళలను కోటీశ్వరులను చేయాలని దఢ సంకల్పంతో ఉన్నారని, ఇందులో భాగంగా ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళలను కోటీశ్వరులు చేయాలని, ఈ మండలానికి ఇచ్చిన టార్గెట్స్‌ను 100శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. మండలంలో ఉన్న అన్ని గ్రామ సంఘాలకు ఆఫీసులను ముఖ్యమంత్రి అనుమతితో మంజూరు అయ్యేలాకషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇందిరా మహిళా శక్తి ద్వారా మంజూరైన పౌల్ట్రీ మదర్ యూనిట్ (రూ.295000), మెడికల్ షాప్ (రూ.250000), ఐస్‌క్రీమ్ కంపెనీని (రూ. 300000) ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్‌డిఓ రేణుకా దేవి, తహసిల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో శంకర్ నాయక్, డీపీఎంలు దయాకర్, సరిత, భవాని, ఎంపీఓ పాక శ్రీనివాస్, ఏపీఎం తోటకూరి క్రిష్ణమూర్తి, మండల సమాఖ్య అధ్యక్షురాలు నాగమణి, లత సంధ్య భాగ్యలక్ష్మి, కరుణ, సీసీ లు కాంతయ్య, రమాదేవి, రవీందర్ రాజు, సుధాకర్, మండల సమైక్య సిబ్బంది రాధిక, అరుణ, శ్రీనివాస్, వివిధ గ్రామాల నుండి వచ్చిన గ్రామ సంఘం ఓబి సభ్యులు, వివోఏలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు గోడువెళ్లబోసుకున్న వీవో

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేసిన పనులకు ఇంతవరకు బిల్లులు రావడం లేదని, వాటి వలన ఇంట్లో భార్యాభర్తలం గొడవ పెట్టుకోవాల్సి వస్తుందని మండల సమాఖ్య అధ్యక్షురాలు నాగమణి సమస్యను ఎమ్మెల్యే దష్టికి తీసుకెళ్లింది. ఆయా పాఠశాలల్లో పనులు నిర్వహించి నెలలు గడుస్తున్నా బిల్లులు రాక నానా ఇబ్బందులుఎదుర్కొంటున్నామనీ వాపోయింది.

గొల్లాల గుడి సందర్శించిన కలెక్టర్

నవతెలంగాణ-ములుగు

వెంకటపూర్ మండలంలోని రామప్ప దేవాలయ ఈస్ట్ రోడ్డు, గొల్లాల గుడిని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రామప్ప దేవాలయ ఈస్ట్ రోడ్డు అభివద్ధి పనులలో వేగం పెంచి, ఏరియా మ్యాపింగ్ సర్వే చేసి, బౌండ్రి పిల్లర్ ఫిక్స్ చేయాలని, కెనాల్‌కు సంబంధించిన ఏరియా సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంతకుముందు కలెక్టర్ రామప్ప ఉపాలయాల్లో ఒక టైన గొల్లాల గుడిని సందర్శించి గుడి పైకప్పు, దెబ్బతిన్న శిఖరం, పైకప్పులో వికసించే తామరపువ్వు గుర్తుతో ఉన్న పూర్తిగా ధ్వంసం అయినా శిల్పాన్ని పర్శిలించారు. దేవాలయం పూర్తి వివరాలు పురావస్తు శాఖ అధికారులు కలెక్టర్‌కు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేవాలయంలో ధ్వంసమైన శిల్పం, పువ్వు అన్ని డాక్యుమెంట్ చేయాలని, రాత్రి కాపలదారుని ఏర్పాటు చేయాలని పురావస్తు శాఖ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పురావస్తుశాఖ అధికారి మల్లేశం, ఇరిగేషన్ డిఈ రవీందర్, తహసిల్దార్ సదానందం, ఎంపీడీవో రాజు, ఆర్ఐ, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



పంటలకు మద్దతు ధర కల్పించాలి

బీఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న

నవతెలంగాణ-ములుగు

రైతుల పండించిన పంటకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర కల్పించడంతో పాటు, పార్లమెంటులో సమగ్ర చట్టం చేయాలని జిల్లా బీఆర్ఎస్ నాయకులు భూక్య జంపన్న అన్నారు. సోమవారం జంపన్న విలేకర్లతో మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక రైతుల పట్ల వివక్ష చూపుతుందన్నారు. రెండేళ్ల నుంచి దేశం నడిబొడ్డున రైతులు ఉద్యమాలు చేస్తున్నప్పటికీ, రైతుల మీద అక్రమ కేసులు పెట్టడం తప్ప రైతుల సమస్యలు పరిశీలించడంలో మోడీ విఫలమయ్యారని అన్నారు. కేంద్ర బడ్జెట్లో రైతాంగానికి తగిన బడ్జెట్ కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఉపాధి హామీ పథకానికి సంబంధించి గతంలో కంటే ఈసారి బడ్జెట్లో రూ.19వేల కోట్లు తగ్గించారని కూలీల పట్ల కూడా మోడీ, ఎన్డీఏ ప్రభుత్వం ఈ రకంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని, ప్రజలకు ఇచ్చిన ఆరు గారంటీలను అమలు చేయాలని, పూర్తిస్థాయిలో రెండు లక్షల రుణమాఫీని చేయాలని, రైతుల ఖాతాల్లో వెంటనే రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



ఏటూరు నాగారంలో మిర్చి క్లస్టర్ ఏర్పాటు చేయాలి

కలెక్టర్‌ను కోరిన జాతీయ మిర్చి టాస్క్‌ఫోర్స్ మెంబర్ సాంబశివరెడ్డి

నవతెలంగాణ-మంగపేట

స్థానిక యువతకు ఉపాధి కల్పించేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఏటూరునాగారం కేంద్రంగా మిర్చి ప్రాసెసింగ్, పారిశ్రామిక క్లస్టర్‌ను ఏర్పాటు చేయాలని సోమవారం కలెక్టర్ దివాకర్‌టీఎస్‌ను కోరినట్లు జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి సుగంధ పంటలకు సంబంధించిన పుస్తకాన్ని బహూకరించినట్లు తెలిపారు. ములుగు జిల్లాలో వాణిజ్య పంటగా మిర్చిని వేలాది ఎకరాల్లో రైతులు సాగు చేస్తున్నారని, ముఖ్యంగా ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం మండలాలతో పాటు పొరుగునే ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనూ మిర్చిసాగు విస్తారంగా చేస్తున్నారని కలెక్టర్‌కి వివరించినట్లు వెల్లడించాడు. మారుమూల మండలాల్లో పండిన మిర్చిని వరంగల్‌కు తరలించాలంటే రవాణా ఖర్చుల బారం రైతులపై పడుతోందని, ఎండుమిర్చి నిలువ కోసం కనీసం ఐదు వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్న శీతల గిడ్డంగి నిర్మాణానికి చొరవ చూపాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. దీంతో స్థానిక యువతకు కూడా ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట షేక్ మోయునుద్దిన్ కటుకూరి సాంబశివరావు ఉన్నారు.



నేడు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా పరిధిలో మంగళవారం (నేడు)జరిగే డయల్ యువర్ డీఎం డయల్ యువర్ ఆర్టీసీ కార్యక్రమం నేడే దిగ్విజయం చేయాలని వరంగల్ 2 డిపో ఆర్టీసీ డీఎం జ్యోత్స్న సోమవారం కోరారు. ఈ కార్యక్రమం ఉదయం 11 నుండి 12 గంటల వరకు టిజిఆర్టిసి వరంగల్ 2 డిపో నందు డయల్ యువర్ ఆర్టిసి డీఎంకార్యక్రమం నిర్వ హించడం జరుగుతుందని తెలిపారు. ములుగు జిల్లా పరిధిలోని ప్రయా ణికులు 99592 26048 నెంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యలను టిజిఆర్టిసి, వరంగల్ 2 డిపో డీఎంకు సలహాలు సూచనలు సమస్యలను తెలియజేయాలన్నారు.

ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

కోనాపురం, పాపయ్యపేట గ్రామాల్లో పల్లె దవఖానాలు ప్రారంభం

అమీనాబాద్ మోడల్ స్కూల్‌లో డైనింగ్ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-చెన్నారావుపేట

ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కోనాపురం, పాపయ్యపేట గ్రామాలలో రూ.40లక్షలతో నిర్మించిన పల్లె దవఖానాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్లె దవఖానాలలో రికార్డులను పరిశీలించారు. అనంతరం వైద్యులకు, వైద్య సిబ్బందికి పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. అలాగే అమీనాబాద్ గ్రామంలోని మోడల్ స్కూల్‌లో విద్యార్థుల సౌకర్యార్థం రూ.30లక్షలతో డైనింగ్ హాల్ నిర్మాణ పనులను శంకుస్థాపన భూమి పూజ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాలలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికే కాంగ్రెస్ ప్రభుత్వం పల్లెదవఖానాలను ఏర్పాటు చేసి ప్రారంభిస్తుందన్నారు. ప్రజలు పల్లెదవఖానాలను ఉపయోగించుకొని వైద్య సేవలు పొందాలని సూచించారు. అమీనాబాద్ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను రూ.1 కోటి 20లక్షలతో ఏర్పాటు చేయడం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్‌ఓ ప్రకాష్, ఎంపీడీవో నల్ల శ్రీవాణి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సరోజ, ఏపీఎం ముక్కెర ఈశ్వర్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చిట్ల జ్యోతి, ప్రసన్న లక్ష్మి, కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి, పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, పెండెం రామానంద్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, పలు గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దొంతికి జీపీ కార్మికుల వినతి

మల్టీ పర్పస్ వర్కర్ విధానంను వెంటనే రద్దు చేసి కనీస వేతనాలు అమలు చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బుదాసి అశోక్ అన్నారు. సోమవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి వినతి పత్రాన్ని అందించారు..

ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మెల్యే ఆకస్మిక సందర్శన

చెన్నారావుపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని గదులను పరిశీలించారు. ఎంపీడీవో నల్ల శ్రీవాణి మండల ప్రజా పరిషత్ కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరిందని వర్షం వస్తే భవనంలోని గదులు మొత్తం కురుస్తున్నాయని తెలిపారు. అంతేకాక పెచ్చులు ఊడి పడుతున్నాయని నూతన భవనాన్ని మంజూరు చేయించి నిర్మించాలని ఆమె ఈ సందర్భంగా దొంతి మాధవరెడ్డికి విన్నవించారు. ఆయన వెంటనే ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి నూతన భవనాన్ని మంజూరు చేయించేందుకు కషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, పెండెం రామానంద్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, మండల పరిషత్ సూపరిండెంట్ ఆయేషా పర్వీన్, సీనియర్ అసిస్టెంట్ నరేందర్, ఆఫీస్ సబార్డినేట్లు సారంగం, నీల పాల్గొన్నారు.



నెక్కొండ : నెక్కొండ మండల కేంద్రంలో రెవెన్యూ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి లబ్దిదారులకు చెక్కులను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, తహసీల్దార్ రాజ్‌కుమార్, టీపీసీసీ సభ్యులు రామానంద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ పాల్గొన్నారు.

ప్రజాకంటక పాలన పోయి ప్రజాపాలన వచ్చింది : ఎమ్మెల్సీ కోదండరాం



నవతెలంగాణ-భీమదేవరపల్లి

రాష్ట్రంలో ప్రజా కంటక పాలన పోయి ప్రజా పాలన వచ్చిందని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. మండలంలోని కొత్తకొండ వీరభద్రస్వామిని ఆయన సోమవారం దర్శించుకున్నారు అనంతరం కోదండరాం మాట్లాడుతూ భూ కబ్జాలు, దోపిడీ లేని పరిపాలన ప్రస్తుతం నడుస్తుందన్నారు . హైడ్రా పేరుతో ఆక్రమణకు గురైన భూములను స్వాధీనం చేసుకోవడం సాహసోపేతమైన చర్యని అన్నారు. ధరణిలోని లోపాలను సవరించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా ప్రజాపాలన సాగుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మండల జేఏసీచైర్మన్ డేగల సారయ్య, నాయకులు కవ్వాలక్ష్మారెడ్డి రేణికుంట్ల బిక్షపతి, చెప్పియాల ప్రభాకర్, కాశిరెడ్డి ఆదిరెడ్డి, ఉప్పుల కుమారస్వామి, గాడ్ల పద్మ, మేకల వీరన్న, సిద్ధమల్ల శ్రీనివాస్, పిడిశెట్టి శ్రీను, ముక్కెర రాజు, యాటపోలు శ్రీనివాస్, పిడిశెట్టి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి వినతులను వెంటనే పరిష్కరించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



నవతెలంగాణ-సుబేదారి

ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు వివిధ సమస్యలపై అందించిన వినతులను వెంటనే పరిష్కరించే విధంగా సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని వివిధ శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు వివిధ సమస్యలపై వినతి పత్రాలను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ప్రజల నుండి వినతిపత్రాలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఆయాశాఖల ఉన్నతాధికారులు ప్రజావాణిలో వచ్చిన వినతులను వెంటనే పరిష్కరించేవిధంగా కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 139 వినతులు వచ్చాయి.

ఈ కార్యక్రమంలో డీఆర్ఓ వైవి.గణేష్, ఆర్డీవోలు వెంకటేష్, డాక్టర్ కె.నారాయణ, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

100 పడకల ఆసుపత్రి నిర్మించాలని మంత్రికి వినతి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండల కేంద్రంలోని పీహెచ్‌సీని వందపడకల ఆసుపత్రిగా మంజూరు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి వినతిపత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన పొన్నం ప్రభాకర్ ఏర్పాటుకు సహకరిస్తానని తెలిపారు.జనాభా నిరంతరం ఎక్కువవుతున్న, రోడ్డు ప్రమాదాలకు గురై అత్యవసర చికిత్స అందక గంటల వ్యవధిలో చనిపోతున్నారు. ఈ ప్రాంతం మూడు ఉమ్మడి జిల్లా కేంద్రాలకు మధ్య ఉన్న ప్రాంతం, అభివృద్ధికి నోచుకోక వెనక బాటు తనానికి గురై, ప్రజలు ఆరోగ్య ఆరోగ్యం అందించిన కొరకు వందపడకల ఆసుపత్రిని ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఆయన వెంట మండల కార్యదర్శి రాములు,కర్రే లక్ష్మణ్, బి.సంతోష్, వెంకటరమణ, మరి శ్రీనివాస్, విజయ్, రాజ్ కుమార్, కొట్టే పాక రవి, తండ మొండయ్య, తదితరులు కలిసి వినతిపత్రం అందించారు.

లాడెళ్లలోఉచిత మెగా వైద్య శిబిరం



నవతెలంగాణ-దామెర

మండలంలోని లాడెళ్లలో ఈనెల 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించు సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా బీజేపీ పరకాల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి, డాక్టర్ కాళీప్రసాద్‌రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రోగులను పరీక్షించి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విజయచందర్‌రెడ్డి మాట్లాడుతూ సీజనల్ లో వచ్చు విష జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరిశుభ్రతను పాటిస్తూ ఆహార నియమాలను పాటించాలని కోరారు. జర తీవ్రతను బట్టి నిపుణులైన డాక్టర్ల సలహా మేరకు రక్త పరీక్షలు నిర్వహించుకొని తగిన మందులను వాడాలన్నారు. ఈ ఆరోగ్య శిబిరంలో రెడ్‌క్రాస్ వైద్యులు డాక్టర్ జి.కిషన్‌రావు, డాక్టర్ మహమ్మద్ తాహర్‌మసూద్, గురజాల శ్రీరామ్ రెడ్డి, ముత్యాల శ్రీనివాస్ గౌడ్ ,పిట్టల రమేష్, యాదగిరిరావు, బత్తుల సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

పెగడపల్లి సొసైటీలో అవకతవకలపై ఫిర్యాదు



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని పెగడపల్లి పీఏసీఎస్‌లో 1050మంది రైతులకు రూ.9.5కోట్ల రుణమాఫీ కాలేదని, సొసైటీలో అవకతవకలు జరిగాయంటూ సోమవారం గ్రీవెన్స్ సెల్‌లో జిల్లా కలెక్టర్‌కు సొసైటీ మాజీ సభ్యులు ఫిర్యాదు చేశారు. సొసైటీ పాలకవర్గం పదవీ కాలం 4నెలల్లో ముగిస్తుండడంతో కమీషన్‌ల కొరకు మాత్రమే, అభివృద్ధిపేరిట సొసైటీ నిధులు రూ.30లక్షలకు ఎసరుపెట్టారని పెగడపల్లి ప్యాక్స్ మాజీ డైరెక్టర్ చల్ల సంపత్ రెడ్డి, బైరి తిరుపతిరెడ్డి, ఇతర సభ్యులు ఫిర్యాదులో తెలిపారు. సొసైటీ పాలకవర్గం, సొసైటీ సిబ్బంది ఇచ్చిన తప్పుడు నివేదికలతో రూ.9.50కోట్లు రైతు రుణమాఫీకాక సుమారు 1050 మంది రైతులకు అన్యాయం జరిగిందన్నారు.

దామెర విద్యార్థులకు పతకాల పంట



నవతెలంగాణ-దామెర

వరంగల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పోటీలలో 12 ఏళ్ల బాలుర లాంగ్‌జంప్‌లో ఆరవతరగతి విద్యార్థి ఎస్ రుత్విక్ గోల్డ్ మెడల్ సాధించగా పదేళ్ల బాలికల విభాగంలో బ్రాడ్ జంప్‌లో ఐదవ తరగతి పి.రమ్య సిల్వర్ మెడల్ సాధించారు. 60 మీటర్ల రన్నింగ్‌లో నాలుగవ తరగతికి చెందిన ఎ.అక్షయ సిల్వర్ మెడల్ సాధించగా వీరిని పాఠశాల హెచ్ఎం రాజేష్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ ఎం దేవేందర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మల్లికా, పిఎస్ హెచ్ఎం సబితా దేవి పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

టీచర్ల రేషనలైజేషన్ జీవోను ఉపసంహరించాలి

నవతెలంగాణ-వేలేరు

టీచర్ల రేషనలైజేషన్ జీవోను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సన్నెబోయిన తిరుపతి అన్నారు. టీపీటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని మల్లికుదుర్ల ,పీచర, వేలేరు, గుండ్లసాగర్, శాలపల్లి తదితర గ్రామాలలోని ఉన్నత ప్రాథమిక పాఠశాల, కేజీబీవి ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించి ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమాలకు ఉపాధ్యాయులను సన్నద్ధ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ ప్రభుత్వము ఇటీవల ఉపాధ్యాయుల సర్దుబాటు కు సంబంధించి రేషనలైజేషన్ జీవో 25 ను విడుదల చేసింది.ఈ జీవో పూర్తిగా అశాస్త్రీయమైనదని, ఇది ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను మూసివేసి ప్రైవేటుపరం చేసే కుట్రలో భాగంగానే విడుదల చేశారన్నారు. ఈ సమావేశంలో టీపీటీఎఫ్ మండల అధ్యక్షులు గంటె సదయ్య, మారపాక జెన్నయ్య, సత్తార్, సదానందం, హరిలాల్‌లు పాల్గొన్నారు.

ఐఎఫ్‌డబ్ల్యూజె నేషనల్ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-ధర్మసాగర్

ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఐఎఫ్ డబ్ల్యూజే కౌన్సిల్ సమావేశం ఈనెల 28 నుండి 30 వరకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని మధురలో జరిగే సమావేశాలను విజయవంతం చేయాలని టీయుడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు టీవీ.రాజుగౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులు ఈ మూడు రోజులపాటు జరిగే ఈ సమావేశంలో అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశాలకు వచ్చే జర్నలిస్టులకు ఈ మూడు రోజులపాటు అకామిడేషన్స్ అందించేందుకు సమావేశ నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్నారని, వర్కింగ్ జర్నలిస్టులు విధిగా హాజరయ్యేందుకు ముందుకు రావాలని తెలిపారు. కార్యక్రమంలో టియుడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి పొలుమారి గోపాల్, కమిటీ సభ్యులు ఇసంపల్లి రమేష్ గజ్జల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

సర్వేనెం. 964లో ప్రభుత్వ భూమికి హద్దులు నిర్ణయించాలి

- ఇండ్లులేని నిరుపేదలకు ప్రభుత్వ భూమిని పంపిణీ చేయాలి
- సీపీఐ(ఎం) హన్మకొండ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి



నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ హంటర్ రోడ్డు సర్వేనెం.964లోని ప్రభుత్వ భూమినికాపాడి, వాటికి హద్దులు నిర్ణయిం చాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి గ్రీవెన్స్‌సెల్‌లో కలెక్టర్ పి.ప్రావీణ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) హన్మకొండ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సారంపెల్లి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ హంటర్‌రోడ్డు జూపార్కు నుంచి దీన్‌దయాల్‌నగర్ వరకు గుట్టవైపు ఉన్న ప్రభుత్వ భూమి సర్వేనెం.964లో కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు నోటరీలపేరుతో తప్పుడుడాక్యు మెంట్లు సృష్టించి అక్రమంగాఆక్రమించుకుని ఆ ప్ర భుత్వ భూములను కూడా విక్రయిస్తున్నారన్నారు. ఈ విషయాన్ని 2021లో సంబంధిత జిల్లా రెవెన్యూ అధి కారుల దృష్టికి తీసుకెళ్లగా వారు ఈ భూమిలో ప్ర భుత్వ భూమి అని బోర్డుపెట్టడం జరిగిందని గుర్తుచే శారు. కానీ గత పదిరోజులుగా ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసిన బోర్డును తొలగించి కొందరు వ్య క్తులు ఎలాంటి నిర్మాణ అనుమతులు లేకుండా అక్ర మ నిర్మాణాలు చేపట్టారని వారిని వెంటనే ఆపాలని అన్నారు. ఉండడానికి ఇండ్లులేక వసతి సౌకర్యాలులేని నిరుపేదలకు పంపిణీ చేయాలన్నారు.

అలాగే ఈ ప్రభుత్వ భూమిని కాపాడి, కబ్జాచేస్తున్న సదరు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని, 964 సర్వేనెం.లోగల భూమిని ప్రభుత్వ సర్వేయర్లతో సర్వే చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ఆలకుంట్ల యకయ్య, బొల్లారం సంపత్, అలకుంట్ల మల్లయ్య, ఎన్నాం వెంకటేశ్వర్లు, కంచర్ల కుమార్, నోముల కిషోర్, కావ్య, స్రవంతి, నవ్య ,స్వయంశక్తి సంఘాల మహిళలు పాల్గొన్నారు.

దసరా కానుకగా రైతులకు రైతు భరోసా : ఎమ్మెల్యే నాగరాజు

- రుణమాఫీ కాని రైతులు అధైర్యపడవద్దు
- సొసైటీ నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-హసన్‌పర్తి

దసరా కానుకగా రైతులు పండించే వరి ధాన్యానికి రూ.500 బోనస్ అందించడంతో పాటు,దసరా నాడు రైతులకు సీఎం నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసా పథకాన్ని అమలు చేయనున్నట్లు ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు తెలిపారు. సోమవారం మండల పరిధిలోని జీడబ్ల్యుఎంసీ 2వ డివిజన్ వంగపహాడ్‌లో పీఏసీఎస్ నూతనభవనం, గోదాం, సీఎస్‌సీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరంగల్ డిక్లరేషన్‌లో రాహుల్‌గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ అసెంబ్లీఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా మూడుదఫాలుగా రైతులకు సుమారు రూ. 39వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత మన కాంగ్రెస్ ప్రజాప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రూ.2లక్షల రైతు రుణమాఫీ కానీ వారు ఎవరు అధైర్య పడవద్దని సాంకేతికంగా ఇబ్బంది ఉన్న వారిని వ్యవసాయ శాఖ మంత్రి, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రుణమాఫీ అయ్యేవిధంగా చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గవ్యాప్తంగా రైతులకు సుమారు రుణమాఫీ రూ. 436 కోట్ల మేర రుణమాఫీ ఇప్పటి వరకు జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ ఛైర్మన్ మార్నేని రవీందర్‌రావు, పాక్స్ చైర్మన్ మెరుగు రాజేష్‌గౌడ్, పాక్స్ డైరెక్టర్ లు, స్థానిక కార్పొరేటర్ లావుడ్య రవినాయక్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పింగిళ్లి వెంకట్‌రెడ్డి, హసన్‌పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగేళ్లపల్లి తిరుపతి, 2వ డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘు, మాజీ ఫాక్స్ చైర్మన్ పొలం అనిల్ రెడ్డి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు నలుబోలు రవీందర్, రిజిస్ట్రార్ జగన్ మోహన్‌రావు, డిసివో, ఏవో, మార్కెట్ డిఈ, అగ్రికల్చర్ ఏడి, అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తి కాపాడుకోవాలి : ఎమ్మెల్సీ కోదండరాం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

విశ్వవిద్యాలయల స్వయంప్రతిపత్తి కాపాడుకోవాలి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. విశ్వవిద్యాయలయ ఎకనామిక్స్ విభాగ అధిపతి ఆచార్య బి.సురేష్‌లాల్ అధ్యక్షతన సెనెట్ హాల్‌లో సోమవారం ఉదయం నిర్వహించిన 'డికేడల్ డెవలప్‌మెంట్ ఆఫ్ తెలంగాణా స్టేట్-ఇష్యూస్ అండ్‌చాలెంజెస్' అనే అంశం పై నిర్వహించిన సింపోజియంలో ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను, పరిశోధకులను, ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ రాజకీయ స్వభావం, రాజకీయ పార్టీలనుబట్టి ఉంటుందని, తద్వారా ఆర్థిక అభివృద్ధి ఉంటుందని పేర్కొన్నారు. గతంలో విధానిర్ణయాల్లో మేధావులు భాగస్వామ్యం లేదన్నారు. ధరణి, కాళేశ్వరం, మిషన్ భాగీరథలాంటి పథకాలలో చాలా లోటుపాట్లు ఉన్నాయన్నారు. ప్రతి వ్యవస్థ కొల్లగొట్టబడి పదేళ్లలో రాష్ట్రం అప్పుల్లోకి నెట్టబడిందని, 75శాతం నిధులు పాత అప్పులు తీర్చటానికే సరిపోతున్నాయన్నారు.

పదేళ్ల అభివృద్ధిపై క్షేత్రస్థాయిలో పరిశోధనలు జరగాలి, పరిణామాలపై సిద్ధాంతీకరణ జరగాలని, కేవలం రాష్ట్రస్థూల ఉత్పత్తి పెరుగుదల కాకుండా, అంతర్లీనంగా అ సంపద కొద్దిమందికే చేరి అసమానతలు పెరిగాయనిఅన్నారు. అందరివాడు డాక్టర్ కే.జయశంకర్ అని కొనియాడారు. రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయాల్లో నిధులు, అధ్యాపకుల కొరత ఉందన్నారు. దిరిటేకల్ మోడల్స్‌ను అభివృద్ధి చేసి భవిష్యత్ అంచనాలను రాబట్టి తద్వారా అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్‌లు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాల్లో కొనసాగుతున్న ప్రగతి విప్లవం : ఎమ్మెల్యే రేవూరి



నవతెలంగాణ-నడికూడ

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ పాలనలో గ్రామాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని, పాలనలో రాష్ట్రంలోని అన్నిగ్రామాల్లో ప్రగతి విప్లవం కొనసాగుతోందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మండలంలోని పులిగిళ్ల పంచాయతీ పరిధిలో ఎస్‌డిఎఫ్ నిధుల నుండి విడుదలైన రూ. 15లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. సీసీరోడ్డునిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.గత ప్రభుత్వ పాలకుల చేతుల్లో గ్రామాలు అభివృద్ధిలో నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైనా నేడు గ్రామాల్లోని ప్రతి వార్డులోను ప్రజల కనీస అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించిందని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజలందరి సహకారంతో నియోజకవర్గంలోని గ్రామాలు మరింత అభివృద్ధిపథంలో ముందుకు తీసుకెళ్తామన్నారు. గ్రామాల్లోని అంతర్గతరోడ్లకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఏళ్లతరబడి మట్టిరోడ్లతో బురదమయమైన గ్రామాల్లో నేడు సీసీరోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ చెప్పినట్లుగా ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజా ప్రభుత్వం అమలుచేస్తుందని ఆ పథకాలు అర్హులైన ప్రతీపేదవాడికి దక్కేవిధంగా చేసే బాధ్యత నాది అన్నారు. అలాగే ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్‌మాట ఇచ్చినట్లుగా ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిసారథ్యంలో రైతులందరికీ రూ. 2లక్షల రైతు రుణమాఫీచేసి రైతుల పక్షాన ప్ర భుత్వం కాంగ్రెస్ నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

దళితుల స్మశానవాటిక ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన సీపీఐ(ఎం) బృందం



నవతెలంగాణ-సుబేదారి

పెద్దమ్మగడ్డలోని దళితులు స్మశాన వాటికను అక్రమంగా కూల్చివేసి కబ్జా చేయాలని చూస్తున్న వారిపై కఠినచర్యలు తీసుకొని వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసునమోదు చేసి స్మశానవాటికను రక్షించాలని సీపీఐ(ఎం) ప్రతినిధి బందం కలెక్టర్ ప్రావీణ్యకు విజ్ఞప్తి చేశారు. సోమవారం కలెక్టర్ ఆఫీస్ ముందు ఆందోళన నిర్వహించి అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి మాట్లాడుతూ హనుమకొండ మండలం పెద్దమ్మగడ్డ ప్రాంతంలోని దళితుల స్మశానవాటికకు 1971లో నల్లెల కట్టయ్య తనకు చెందిన భూమిని 4ఎకరాలు ఇచ్చారు. అప్పటి నుండి ఆస్థలంలో పెద్దమ్మ గడ్డకు చెందిన దళితులు స్మశానవాటికగా ఉపయోగించుకొని ఆ ప్రాంతంలోని చనిపోయిన వారిని దహన సంస్కరణలు, సమాధులు, గోరీలు కట్టుకొంటున్నారు. ఈ స్థలంపైన కన్నేసి కబ్జాకు చేయాలని దొంగ కాగితాలు సృష్టించి కిషన్ రాజు,ప్రభాకర్ జ్యోతిలు కోర్టులో కేసులు వేసి దళితులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేసారు. అలాగే ఈనెల 19న బుల్డోజర్లు తీసుకొచ్చి స్మశాన వాటిక చుట్టూ నిర్మించిన ప్రహరిగోడను కూల్చి, సుమారుగా 1.5 ఎకరంలో ఉన్న సమాధులను, గోరిలను కూల్చివేసారన్నారు. స్మశానవాటిక భూమిని కబ్జా చేస్తు, సమాధులు, గోరీలను కూల్చివేసిన భూకబ్జాదారులపై చట్ట రీత్యా చర్యలు తీసుకొని, వారిపై ఎస్సి, ఎసిటి కేసు నమోదు చేసి, ఈ స్మశానవాటిక స్థలాన్ని రక్షించాలని, చుట్టూ ప్రహరిగోడను నిర్మించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సారంపల్లి వాసుదేవరెడ్డి, నార్త్ మండల కార్యదర్శి గాదె రమేష్, నాయకులు మంద మల్లేశం తదితరుల పాల్గొన్నారు.

చదువుతోపాటు సాంకేతిక పరిజ్ఞానంలో రాణించాలి

- పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రస్తుత పోటీ ప్రపంచంలో చదువుతో పాటు సాంకేతిక పరిజ్ఞానంలో ప్రతి ఒక్కరు రాణించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ కిషన్‌పురలోని చైతన్య డిగ్రీ కాలేజ్ ఫౌండర్ సిహెచ్. పురుషోత్తంరెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్న టెక్నోవిస్తా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలనా చేసి కార్యక్రమాన్ని ప్రారభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ఇంజనీరింగ్ విభాగంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించడంలో ఈ కార్యక్రమం విద్యార్థులకు వేదిక అని ఎమ్మెల్యే అభివర్ణించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో చదువుతో పాటు సాంకేతిక పరిజ్ఞానంలో ప్రతిఒక్కరు రాణించాలి. ఈ కార్యక్రమం ద్వారా మీరు కూడా అన్ని రంగాల్లో ప్రతిభ చూపిస్తూ దేశ భవిష్యత్తులో ఉపయోగపడేలా చూడాలి.సాంకేతిక పరమైన ఇలాంటి కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం అదష్టంగా భావిస్తున్నానని, కళాశాల యాజమాన్యానికి ప్రత్యేక అభినందలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రవీందర్, వీర వెంకటయ్య, దామోదర్, కవిత, సతీష్, రాంబాబు పద్మ యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా ప్రభుత్వ పాఠశాల



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడేపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో రాత్రి వేళల్లో గుర్తుతెలియని వ్యక్తులు మద్యం సేవిస్తూ, బహిర్భూమికి వెళ్తూ అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుస్తున్నారు. పాఠశాల పనివేళలు పూర్తయ్యాక ప్రాంగణంలో మంచినీటి ట్యాంక్ ఉండడంతో మల్టీపర్పస్ సిబ్బంది గేట్‌వాల్ బంద్ చేయడానికి, ఓపెన్ చేయడానికి చిన్న గేటును తెరిచి ఉంచుతున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు. దీన్ని ఆసరాచేసుకొని గుర్తుతెలియని వ్యక్తులు పాఠశాల ప్రాంగణంలో రాత్రి వేళల్లో మద్యం సేవించి బీర్ సీసాలు పగలగొట్టి వేయడమే కాక, స్టాఫ్ రూమ్ వెనుక భాగంలోని చెట్లలో బహిర్భూమికి వెళ్తున్నారు. ప్రాంగణంలో నిరోధ్ ప్యాకెట్లు కూడా దర్శనం ఇస్తున్నాయి. పాఠశాలలో రాత్రివేళ ఎవరు ఉండకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుతుంది. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రత్యేక చొరవతీసుకొని పాఠశాల ప్రాంగణంలోకి ఎవరురాకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇదే విషయమై హెచ్ఎం సారయ్యను వివరణ కోరగా పాఠశాల సమయం ముగిసాక గేట్లకు తాళం వేసి వెళ్తున్నామని, వాటర్ ట్యాంక్ నీళ్ల సరఫరా కోసం మల్టీపర్పస్ సిబ్బంది రావడానికి చిన్న గేటు తీసి ఉంచుతున్నట్లు తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తులు స్టాఫ్‌రూమ్‌కు సమీపంలో బహిర్భూమికి వెళ్తుండడంతో దుర్వాసన భరించలేకపోతున్నట్లు తెలిపారు. కిచెన్ షెడ్డు లో టైల్స్ నిర్మాణం పూర్తి కాకపోవడంతో తమకు అప్పగించలేదని, సంబంధిత కాంట్రాక్టర్ కూడా ఈ విషయాన్ని తమ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఇదే విషయమై మండల, జిల్లా విద్యాశాఖ అధికారులకు తెలియజేసి, స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఆకతాయిల నుండి పాఠశాలను కాపాడాలని కోరారు.

విషజ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-ఆత్మకూరు

మండల కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ స్పందన ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఆవరణలో వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో 103 మందికి ఓపి నిర్వహించి అందులో 18 మందికి రక్త నమూనాలు సేకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఎవరికైనా జ్వరాలు వస్తె ఆందోళన చెందనవసరం లేదని వైద్యుల సూచనల మేరకు మందులు వాడితే తగ్గిపోతుందని తెలిపారు. వాతావరణం మారడం వల్ల వైరల్ ఫీవర్ వస్తున్నాయి . వైరల్ ఫీవర్ వస్తే విపరీతమైన శరీరం నొప్పులు ఉంటాయని తెలిపారు. జ్వరం తగ్గే వరకు వేడి నీటి తాగాలని సూచించారు. బయటి వస్తువులు తినకూడని తెలిపారు . అలాగే కుటుంబ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. సోమవారం డ్రై డే కార్యక్రమంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ నరసింగరావు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతుల సహకారంతో ముందంజలో పీఏసీఎస్



నవతెలంగాణ-ధర్మసాగర్

రైతుల సహకారంతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము లాభాల బాటలో పయనిస్తుందని పీఏసీఎస్ చైర్మన్ గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి అన్నారు. మండలంలోని సహకార సంఘం కార్యాలయంలో సోమవారం పీఏసీఎస్ మహాజన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ నడవడానికి సహకరించిన రైతుసోదరులందరికీ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. గత ఏడాది కంటే రూ.59 లక్షల లాభాలు రావడం గొప్ప శుభపరిణామం అన్నారు. ఇదే తీరులో మండల కేంద్రంలో పాలకవర్గం ఆధ్వర్యంలో రూ.1 కోటి అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. త్వరలోనే నూతన బ్రాంచి ఓపెన్ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము పరిధిలో సభ్యత్వం కలిగి రుణం పొంది ప్రమాదశవత్తు మృతి చెందిన గొడుగు లింగయ్య అనే రైతుకు రూ.1లక్ష ప్రమాదబీమా సొమ్మును నామిని గొడుగు రాజమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమం వైస్ చైర్మన్ యధా కుమారస్వామి, డైరెక్టర్లు బొడ్డు లెనిన్, పోలుమారి విజయ, బిల్లా అమరేందర్ రెడ్డి, చాడ విజయ, మాచర్ల కానుకరాజ్, మురవత్ బిక్షపతి మడికండి రాజయ్య శామాల రమేష్ రెడ్డి, జంగా వీరయ్య, పీఏసీఎస్ సెక్రటరీ పీ.రాజిరెడ్డి, సంఘ సిబ్బంది, ఆవుల కుమారస్వామి, సీహెచ్.సురేఖ, కలకోటి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



సమస్యలు పరిష్కరించాలి : ఏఈఓలు

నవతెలంగాణ -కోల్ బెల్ట్

తమ సమస్యలు పరిష్కరించాలని వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు) కోరారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యవసాయ అధికారికి ఏఈఓ అసోసియేట్ ప్రెసిడెంట్ పోలు ప్రవీణ్ కుమార్, జనరల్ సెక్రటరీ శివకృష్ణ నేతృత్వంలో వినతిపత్రం అందించారు. అనంతరం ప్రవీణ్ మాట్లాడుతూ.. ఏఈఓలు అధిక పని ఒత్తిడి భారంతో సతమతమవుతున్నారని, వారికి క్షేత్రస్థాయిలో సహాయకులను (వీఏఏ) నియమించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగంలో చేపట్టిన ప్రతి పనిని పరిపూర్ణంగా నిర్వహిస్తున్న ఏఈఓల సమస్యలను ఏడు సంవత్సరాలుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నా పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో సరాసరిగా అయిదు నుండి ఆరు రెవెన్యూ గ్రామాలకు 6,500 ఎకరాల సాగు భూమికి ఒక ఏఈఓ మాత్రమే ఉన్నారని అన్నారు. రైతుబంధు, రైతు బీమా, పీఎం కిసాన్, పంట నమోదు, పంట నష్టం, పంటకోత ప్రయోగాలు, పంటల కొనుగోలు కేంద్రాలు కార్యక్రమాలు, రైతులకు అవగాహన సదస్సులు వంటి 40 రకాల రెగ్యులర్ విధులే కాకుండా తెలంగాణ ప్రభుత్వం వివిధ ఇతర శాఖలలో చేపడుతున్న కార్యక్రమాలను అమలుపరచడం తలకు మించిన భారాన్ని మోస్తున్నామని అన్నారు. పని ఒత్తిడిని తట్టుకోలేక చాలామంది ఏఈఓలు మానసికంగా ఇబ్బందులకు గురై అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగితే కఠిన చర్యలు : డీఎస్పీ సంపత్‌రావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు హెచ్చరించారు. భూపాల పల్లి పట్టణం బాంబులగడ్డ, సీఆర్‌నగర్‌లో సోమవారం సిఐ నరేష్‌కుమార్, ఎస్సైలు పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. కాలనీలో ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలపై ఆరా తీశారు. నెంబర్ ప్లేట్ లేని సరియైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడారు.మావోయిస్టు వారోత్సవాలు దృష్ట్యా అనుమానితులు కనిపిస్తే సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కాలనీలో ఏదైనా ఇబ్బంది తలెత్తితే డయల్ 100కు గాని, స్థానిక పోలీసులకు తక్షణమే ఫోన్ చేయాలని సూచించారు. కిరాయి ఎక్కువగా వస్తుందనే ఉద్దేశంతో కొత్త వ్యక్తులకు ఎవరైనా ఇళ్లను అద్దెకు ఇస్తే వారు పాల్పడే నేరాలపై యజమానులు కూడా బాధ్యులవుతారని సూచించారు.సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. తెలియని వ్యక్తులకు ఓటీపీలు చెప్పకూడదని, ఆధార్ కార్డు పాన్ కార్డు, బ్యాంకు బుక్ అప్డేట్ అని ఎవరైనా అలా ఫోన్ చేస్తే అది తప్పుడు సమాచారం అనే విషయాన్ని గమనించాలి అన్నారు. కాలనీవాసులంతా ఐక్యంగా నిఘా నేత్రాల అమర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు భాస్కరరావు, సుధాకర్, రమేష్, సంధ్యారాణి, స్వప్న కుమారి, అశోక్, ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పంట రుణాలు మంజూరు చేయాలి

తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

పోడుపట్టాలకు పంట రుణాలు మంజూరు చేయాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ డిమాండ్ చేశారు. సోమవారం సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ రావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసీ సంఘం జిల్లా కార్యదర్శి పోలెం రాజేందర్ మాట్లాడుతూ.. జయశంకర్ జిల్లాలో ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పొందిన రైతులు ఐదు వేల కుటుంబాలు పదివేల ఎకరాలకు పొంది ఉన్నారని, వారికి పంట రుణాలు ఇవ్వడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. ఒక వైపున రైతు భరోసా రాక మరోవైపున బ్యాంకర్లు పంట రుణాలు మంజూరు చేయకపోవడంతో, రైతులు ఆందోళన చెంది, ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తులని ఆశ్రయించాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. సమస్యపై ఐటీ పరిశ్రమల శాఖ శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు, స్థానిక ఎమ్మెల్యే పరిష్కార మార్గం చూపాలని కోరారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సూదుల శంకర్, జిల్లా కమిటీ సభ్యులు మేకల రాజు, కుమ్మరి గణేష్, అసోదుల కుమార్, కొవ్వూరి కిష్టయ్య, ఓలపు శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతను పాటించని ప్రభుత్వాస్పత్రి

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ప్రీతి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో పరిశుభ్రత నియమాలు పాటించడం లేదని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ప్రీతి అన్నారు. సోమవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భూపాలపల్లి జయశంకర్ ప్రభుత్వ జనరల్ హాస్పటల్ సందర్శించారు. హాస్పిటల్ లోని అన్ని వార్డుల నిర్వహణపై ఆరా తీశారు ఈ సందర్భంగా హాస్పిటల్ నిర్వహణపై జిల్లా కార్యదర్శి ప్రీతి మాట్లాడుతూ... డెలివరీ వార్డులలో బాత్రూమ్స్ పరిశుభ్రంగా లేదని డాక్టర్లు రాసే మందులు లేవని బయట తీసుకోవాలని, జనరల్ వార్డులు పరిశుభ్రంగా లేవు అని అన్నారు. హాస్పిటల్ పరిశుభ్రత నిర్వహణకు తగినంత సిబ్బంది నియమించుకొని ప్రభుత్వ ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు వంగల విజయలక్ష్మి, కార్యదర్శి ప్రీతీ,జిల్లా కమిటీ సభ్యులు రజిత, రజిని, ఉషారాణి, సునీత, గోమాత,శారదా, తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీహెచ్ఎస్‌లో వైద్య శిబిరం

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సోమవారం డాక్టర్ నాగరాణి ఆధ్వర్యంలో, మండలంలోని నర్సింగపూర్ గ్రామంలో డాక్టర్ సంధ్య ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగరాణి మాట్లాడుతూ సీజన్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా ప్రబలే అవకాశం ఉన్నందున పరిసరాలతోపాటు చేతులను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులు వేడి వేడి ఆహార పదార్థాలు తినాలని, కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని, దోమలు కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డ్రైడే పాటించి, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, డ్రమ్ములలో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయపాల్ రెడ్డి, సూపర్వైజర్ సునీత జమున, హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి, ఏఎన్ఎం శ్రీలత, స్వరూప, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు,విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

డెంగ్యూ జ్వరంతో యువకుడు మృతి

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలంలోని బెగుళూరు గ్రామానికి చెందిన పొట్లపల్లి రామచంద్రం(21) డెంగ్యూ జ్వరంతో సోమవారం మృతి చెందాడు. గ్రామస్తులు, మృతుడి బంధువుల వివరాల ప్రకారం.. రామచంద్రం చిన్నప్పుడే తల్లిదండ్రులు కోల్పోవడంతో అతని పెదనాన్న వద్ద ఉంటున్నాడు. ఐదు రోజుల నుండి జ్వరంతో బాధపడుతుండగా ఆదర్శ యూత్ క్లబ్ సభ్యులు మహదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడనుండి మెరుగైన వైద్యం కోసం భూపాలపల్లి వంద పడకల ఆస్పత్రికి తీసుకువెళ్లగా పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినట్టు తెలిపారు. గ్రామస్తులు, మృతుడి బంధువుల సహకారంతో సోమవారం సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు.

బొడ్డెమ్మ.. బొడ్డెమ్మా... కోల్..

ప్రారంభమైన పండుగ





నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాల్లో భాగమైన బొడ్డెమ్మ వేడుకలు ఊరూరా సోమవారం ప్రారంభమయ్యాయి. 'బొడ్డెమ్మ..బొడ్డెమ్మా కోల్..' అంటూ వాడవాడలా ఆడబిడ్డల సందడి మొదలైంది. ఆడబిడ్డలు బొడ్డెమ్మను అంగరంగ వైభవంగా నిర్వహించారు. బొడ్డెమ్మ పండుగ అనగానే గుర్తుకొచ్చేది యువతుల పండుగ. వివాహం కాని యువతులు, చిన్నారులు ఆడే పండుగే బొడ్డెమ్మ. ఈ పండుగ వచ్చే నెల 2వ తేదీ వరకు నిర్వహించనున్నారు.

ఎంగిలిపూల బతుకమ్మకు ముందుగా నిర్వహించే పండుగే బొడ్డెమ్మ. చతురస్రాకారంలో ఉన్న చెక్కపై పుట్టమన్నుతో దొంతురాలుగా, గోపురం ఆకారం వచ్చే వరకు నిర్మించి, వీటిలో పూలు పెడుతారు. ప్రతి రోజు ఈ పూలను నిమజ్జనం చేస్తారు. బొడ్డెమ్మ పండుగ సందర్భంగా ప్రతి రోజు సాయంత్రం ఆడే ప్రాంతంలో శుభ్రం చేసి ఎర్రమట్టితో అలికి, ముగ్గులు వేస్తారు. ఈ ముగ్గులలో బొడ్డెమ్మలను తీసుకువచ్చి యువతులు చుట్టు తిరుగుతూ పాటలు, పాడుతు ఆడుతారు. చివరి రోజు బొడ్డెమ్మలను చేరువుల వద్ద నిమజ్జనం చేస్తారు. అందుకు గాను అధికారులు చెరువుల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. మండల వ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది, దీంతో ముందుగానే బొడ్డెమ్మ బతుకమ్మ పండుగల సందడి కనిపిస్తుంది.

అందరం కలిసి ఆడుతాం : మమత, తాడిచెర్ల

మేము అందరం కలిసి బొడ్డెమ్మల వేడకలు జరుపుకొంటాం. సాయంత్రం కాగానే పూలతో బొడ్డెమ్మలను అందంగా అలంకరిస్తాం. అన్ని బొడ్డెమ్మలను ఒకే చోట పెట్టి, పాటలు, ఆటలు ఆడుతాం. బొడ్డెమ్మ పండుగను బతుకమ్మ పండుగ వలే నిర్వహిస్తాం. ఆడిన తరువాత చెరువు వద్ద పాటలు పాడుతూ పూలను చెరువులో నిమజ్జనం చేస్తాం.

ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తాం : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కార స్వభావంపై ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. సోమవారం ఐడఓసీ కార్యాలయపు సమావేశపు హాల్‌లో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యలతో వచ్చిన ప్రజల పట్ల జవాబుదారీగా ఉండాలని అన్నారు. ప్రజావాణి, హైదరాబాద్ ప్రజాభవన్ నుండి వచ్చిన 49 దరఖాస్తులపై ప్రతి సోమవారం అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. మండల పర్యటనలో గుర్తించిన సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణి దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మన పరిధిలో పరిష్కరించడానికి అవకాశం ఉన్న దరఖాస్తులు పరిష్కారానికి కాలయాపన చేయొద్దని పేర్కొన్నారు. జిల్లా నలుమూల నుండి ధరణి సమస్యలు, రుణ



మాఫీ సమస్యలతో పాటు ఇతర సమస్యలపై 70 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులు కొన్ని...

కాటారం మండలానికి చెందిన రామిళ్ళ రాజబాబు అనే యువకుడు బ్రాందీ షాపులలో కొన్ని రకాల బీర్లు, బ్రాందీ క్వార్టర్లు లభించకుండా బెల్టు షాపులను తరలిస్తూ అధిక ధరలకు విక్రయిస్తున్నారని పిర్యాదు చేయగా రెండు రోజులలో విచారణ చేపట్టి నివేదిక ఇవ్వాలని ఎక్సైజ్ సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. మహాముత్తారం మండలం, స్తంభంపల్లి గ్రామానికి చెందిన జాడి రాజయ్య అనే దివ్యాంగుడు రెండు కాళ్ళు పోలియో వ్యాధి వల్ల పని చేయడం లేదని తనకు చార్జింగ్ త్రి చక్ర వాహనం మంజూరు చేయాలని దరఖాస్తు చేశాడు. పరిశీలించిన జిల్లా కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం జిల్లా సంక్షేమ అధికారికి ఎండార్స్మెంట్ చేశారు. భూపాలపల్లి శాంతి నగర్ గ్రామానికి చెందిన కొంతమంది ప్రజలు సింగరేణి ఉపరితల ఘని నుండి బొగ్గు తీసేందుకు జరుగుతున్న పేలుళ్ల వల్ల తమ ఇండ్లు పాడవుతున్నాయని, పగుళ్లు వస్తున్నాయని, పేలుళ్ల వల్ల భయాందోళనలు చెందుతున్నామని దరఖాస్తు చేశాడు. తగు చర్యలు నిమిత్తం సింగరేణి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. భూపాలపల్లి మండలం కొంపల్లి గ్రామానికి చెందిన ప్రజలు తమ ఓటు హక్కు మున్సిపాలిటీల్లో ఉండటంతో రెండు వందలకు పైగా బోగస్ ఓట్లు గుర్తించడం జరిగిందని, వాటిని తొలగించాలని దరఖాస్తు చేశారు. వెంటనే బోగస్ ఓట్లు తొలగించి నివేదిక అందించాలని ఆర్డీఓను కలెక్టర్ ఆదేశించారు. భూపాలపల్లి మున్సిపాల్టీ పరిధి 10వ వార్డు పుల్లూరు రామయ్యపల్లి వాసులు కొంతమంది గుడిసెల్లో నివసిస్తూ జీవనం సాగిస్తున్నామని తమకు మిషన్ భగీరథ మంచినీరు సరఫరా చేయాలని దరఖాస్తు చేయగా మిషన్ భగీరథ మంచినీరు అందించాలని, మౌలిక వసతులు కల్పించాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మీ, పలు శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలిస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో ఎస్పీ 21మంది బాధితుల నుంచి పిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. బాధితుల సమస్యలపై చట్టరంగా విచారణ జరిపి వేగవంతంగా పరిష్కరించాలని సంబధిత అధికారులను ఆదేశించారు.

విశ్వకర్మ పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సిద్ధార్థ రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

విశ్వకర్మ పథకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సిద్ధార్థ రెడ్డి తెలిపారు. 2023 నుండి 2028 వరకు ఈ పథకానికి దరఖాస్తు చేయడానికి కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు ఆయన తెలిపారు. చేతి వత్తులపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న చేతి వృత్తులపై ఆధారపడిన కుటుంబాల వ్యక్తులు కామన్ సర్వీస్ కేంద్రాల నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేయడానికి అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఎంచుకున్న పథకానికి శిక్షణ ఇప్పిస్తామని, తదుపరి 15వేల రూపాయల విలువ గల టూల్ కిట్లు అందచేస్తామని తెలిపారు. పీఎం విశ్వకర్మ యోజన పథకంలో 18 రకాల వ్యాపారాలకు రుణ సదుపాయం పొందే వీలున్నట్లు ఆయన తెలిపారు. ప్రధానంగా కమ్మరి, వడ్రంగి, స్వర్ణకార, శిల్పి, కుండలు, దుస్తులు, చీపుర్ల తయారు, బార్బర్, చెప్పులు కుట్టేవారు, బొమ్మల తయారీ, చేపల వల, దండలు చేసేవారు, తాపీ పని లాంటి వత్తులు చేసే వారిని ప్రోత్సహిస్తారన్నారు. లబ్ధిదారులను ఎంపిక చేసి వృత్తి నైపుణ్య శిక్షణనిస్తారని అన్నారు. అధునాతన వత్తి పరికరాల కొనుగోలు కోసం రూ.15 వేల ఆర్థిక సాయంతో పాటు మరో రూ.లక్ష వరకు రుణం మంజూరు చేస్తారని జీఎం తెలిపారు.

రామగుండం థర్మల్ ప్లాంట్‌లో సింగరేణి భాగస్వామ్యాన్ని ఒప్పుకోం...

- రాష్ట్ర పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ స్పష్టీకరణ
- కేటీపీపీ ప్రధాన గేటు ముందు నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన

నవతెలంగాణ-గణపురం

రామగుండం థర్మల్ ప్లాంట్‌లో సింగరేణి భాగస్వామ్యాన్ని ఒప్పుకునేది లేదని తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్, తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ అసోసియేషన్ నాయకులు స్పష్టం చేశారు. సోమవారం మండలంలోని చెల్పూర్ మేజర్



గ్రామపంచాయతీ పరిధిలోని కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ ప్రధాన గేటు ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు విద్యుత్‌శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో గృహ, వాణిజ్య వినియోగదారులకు ముఖ్యంగా రైతులకు (24/7) నాణ్యమైన విద్యుత్ అందించడానికి ఇంజినీర్లందరూ కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. టీజీ జెన్కో, సింగరేణి ఆధ్వర్యంలో జాయింట్ వెంచర్‌గా 1x800 మెగావాట్ల ప్లాంట్ నిర్మించాలని తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థ టీజీ జెన్కో ద్వారానే రామగుండం థర్మల్ పవర్ ప్లాంట్ (1x800) నిర్మించాలని కోరారు. పాల్వంచ పాత ప్లాంట్ స్థానంలో 1x800 మెగావాట్ల పవర్ ప్లాంట్, కేటీపీపీ(స్టేజ్-3) 1x800 మెగావాట్ల విద్యుత్ పవర్‌ప్లాంట్ నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్లాస్టిక్ నిషేధం పట్ల అవగాహన



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం స్వచ్ఛ హీ సేవలో భాగంగా ప్రజలకు ప్లాస్టిక్ నిషేధం పట్ల సమావేశం నిర్వహించారు. ఉపయోగించిన ప్లాస్టిక్‌ను ఏవిధంగా వినియోగించాలి ? వాటితో తయారు చేసిన పరికరాల గురించి అవగాహన కల్పించారు. వర్మీ కంపోస్ట్ ఎరువు తయారీ గురించి వివరించారు. పంచాయతీ కార్యదర్శి కల్పన,ప్రభుత్వ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, టీచర్స్, స్కూల్ పిల్లలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.అదేవిధంగా సూరారం ఎడపల్లి, అన్నారం, కాళేశ్వరం, చంద్రుపల్లి, పలుగుల, అంబటిపల్లి, బెగుళూరు పెద్దంపేట, ఎల్కేశ్వరం, బొమ్మాపూర్, కుదురుపల్లి గ్రామపంచాయతీలలో ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

సీఐటీయూ జిల్లా జాయింట్ సెక్రెటరీ ఆకుదారి రమేష్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలూగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా జాయింట్ సెక్రటరీ రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో సీఐటీయూ కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో డిమాండ్స్‌డేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుదారి రమేష్ మాట్లాడుతూ... కార్మికులు అందరికీ కనీస వేతనం రూ.26వేలుగా నిర్ణయించాలని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని నేషనల్ మానిటైజేషన్ పైపులైన్ రద్దు చేసి, బొగ్గు బ్లాక్‌ల వేలం విరమించుకొని, సింగరేణి కి నేరుగా గనులను కేటాయించాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం అందించి కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. అంగన్‌వాడీ ఆశ, మధ్యాహ్న భోజనం, ఐకెపి, వీవోఏ, వైద్య ఆరోగ్య రంగంతో పాటు వివిధ పథకంలో పనిచేస్తున్న స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి చట్టాలు అమలు చేయాలని అన్నారు. ఈపీఎఫ్ చెల్లింపులో జాప్యం చేసిన వారికి జరిమానాలను తగ్గించడానికి ఉపసంహరించుకొని సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కార్మికులకు హయ్యర్ పెన్షన్ చెల్లించాలని కోరారు. కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని అన్నారు. ఈపీఎస్ పెన్షన్ దారులకు కనీస పెన్షన్ రూ.9వేలు చెల్లించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలు విరమించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వెలిశెట్టి రాజయ్య, గడప శేఖర్, కార్మికులు శంకర్, అబ్బాస్, నవీన్, జ్ఞానేశ్వరి గోమాత, రజిత, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గ్రామీణ బ్యాంక్ పథకాలపై అవగాహన

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ గ్రామీణ బ్యాంక్ తాటిచెర్ల బ్రాంచ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో సోమవారం ఎంవి రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళాజాత ఆధ్వర్యంలో బ్యాంకు పథకాలపై బ్యాంక్ స్కీమ్స్ పై మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సురక్ష బీమా యోజన, జీవనజ్యోతి, భీమా యోజన అటల్, పెన్షన్ యోజన,ఎన్ పిఎస్ వాత్సల్య చిన్నపిల్లల కొరకు కొత్త స్కీమ్ 18 నుంచి 80 సంవత్సరాల లోపు వారు కూడా రిటైర్మెంట్ స్కీమ్ గురించి స్కూల్ విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ భాస్కర్ రావు, బ్యాంకు మేనేజర్ సాయి,బ్యాంకు అటెండర్ అమీర్,కళాజాత బందం సభ్యులు విజయ్ విజేషన్ రియాజ్ డప్పు కళాకారులు పాల్గొన్నారు.

నికర లాభాన్ని పక్కదారి పట్టిస్తున్న యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం

సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ)

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

2023-24కు గాను సింగరేణి సంస్థకు వచ్చిన నికర లాభాలను సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడులు పేరుతో పక్కదారి పట్టిస్తున్నాయని, కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కంపేటి రాజయ్య సోమవారం ప్రకటనలో తెలిపారు. నికర లాభం రూ.4701కోట్లు అని, ఇందులో నుంచి పెట్టుబడుల కోసమంటూ రూ.2289 కోట్లు పక్కన బెట్టి మిగతా వాటిపై మాత్రమే 33శాతం కార్మికులకు లాభాల వాటా ప్రకటించడం మోసం చేయడ



మేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం కూడా చోద్యం చూస్తున్నదని మండిపడ్డారు. నికర లాభాన్ని స్థూల లాభంగా ఏఐటీయుసీ నాయకులు చెప్పటం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. కొన్నేండ్లుగా నికర లాభం పై కార్మికులకు లాభాల వాటా ప్రకటిస్తా ఉంటే ఈ సంవత్సరం ప్రతి కార్మికుడికి గత సంవత్సరం వచ్చిన లాభాల కంటే రెండు రెట్లు అధికంగా వచ్చేదని అన్నారు. ప్రభుత్వ యజమాన్యానికి ఏఐటీయుసీ నాయకత్వం ఇలా అంటగాగటం సరైనది కాదని కార్మికులు అన్ని విషయాలను గమనిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా వాస్తవాలు తెలియజేసి కంపెనీ పై ఒత్తిడి తీసుకొచ్చి నికర లాభంపై 33% కార్మికులకు ఇప్పించాల్సిన బాధ్యత గెలిచిన కార్మిక సంఘంపై ఉన్నదని అన్నారు. గత ప్రభుత్వం సింగరేణికి అన్ని విధాల ఆర్థికంగా నష్టం చేసిన విధానాలని ఇప్పుటి ప్రభుత్వం కూడా కొనసాగిస్తే సింగరేణి పరిస్థితి అగమ్య గోచరంగా మారుతుందని అన్నారు. కార్మికులందరూ మెలకువతో కంపెనీని కాపాడుకునేందుకు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

కేజీబీవీని ఎంపీడీఓ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-మహదేవపూర్



పలిమెల మండలం పంకెన గ్రామం లోని కేజీబీవీ పాఠశాలను సోమవారం ఎంపీడీఓ అకస్మాత్తుగా సందర్శించి మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలిం చారు. మెనూ ప్రకారం పిల్లలకు భోజనం అందించాలని అన్నారు. పిల్లలకు స్వ చ్ఛత హి సేవ 2024 లో భాగంగా వ్యాసరచన పోటీలు, ప్లాస్టిక్ నిషేధం పై పిల్లలకు అవగాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా హాస్టల్ స్పెషల్ ఆఫీసర్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో కలెక్టర్ జిల్లా అధికారులందరితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులందరూ క్షేత్ర స్థాయిలో సందర్శన తప్పనిసరిగా చేయాలని, పాఠశాలలు, అంగన్వాడీలు, ఆసుపత్రులు, తదితరాలను పర్యవేక్షించాలని, దీనిపై ప్రత్యేక దష్టి సారించాలని ఆదేశించారు. అలాగే క్షేత్ర పర్యటన వివరాలతో నివేదికను ప్రతి నెల 5వ తేది వరకు సీపీఓ ద్వారా సమర్పించాలని సూచించారు. అదే విధంగా గణపతి నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు గాను రెవెన్యూ, పోలీసు, జిల్లా అధికారులు, సిబ్బంది, అందరికీ అభినందనలు తెలిపారు. ఇదే సమన్వయంతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో ఘనపూర్ (స్టేషన్) ఆర్డీఓ వెంకన్న, జెడ్పీ సీఈఓ సరిత, డీఆర్‌డీఓ వసంత, సీపీఓ ఎల్. శ్రీనివాస్, డీఈఓ రాము, డీపీవో స్వరూప, డీఏఓ రామారావునాయక్, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్‌కు సీపీఎం నాయకుల నివాళి

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



కామ్రేడ్ శ్రీనివాస్ పార్థివ దేహానికి నివాళులర్పించిన సిపిఎం నాయకులు సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు బొట్ల శ్రీనివాస్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం ఉదయం మృతి చెందగా సీపీఐ(ఎం) పార్టీ పాలకుర్తి మండల కమిటీ, ప్రజా సంఘాల నాయకులు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, పాలకుర్తి పార్టీ మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, పార్టీ సీనియర్ నాయకులు మాసంపల్లినాగయ్య ,తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మైలారం వెంకటేశ్వర్లు, ఏ దునూరి మదార్ శ్రీనివాస్ భౌతికకాయంపై పూలదండ వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీనివాస మతి చాలా బాధా కరమని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అకుంటిత దీక్షతో పార్టీ, ప్రజాసంఘాల్లోపనిచేసిన నాయకున్ని కోల్పోవడం చాలా బాధాకరం అన్నారు. జనగామ జిల్లాలో శ్రీనివాస్ లేని లోటు పార్టీకి తీరని లోటు అని అన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-తరిగొప్పుల



గ్రామ పంచయతీ కార్యదర్శులు తమ వత్తి పట్ల ఎదుర్కొంటున్న సమస్యలను, మానసిక సమస్యల పరిష్కారానికి పంచాయతీ కార్యదర్శుల జనగామ జిల్లా కమిటీ పిలుపు మేరకు ఎంపీడీవో దేవేందర్ రెడ్డి, ఎంపీఓ మాలతి లకు మండల కేంద్రం తో పాటు పలు గ్రామాలలో పనిచేస్తున్న కార్యదర్శులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

తెలుగు విశ్వవిద్యాలయానికి పాల్కురికి సోమనాథుని పేరే పెట్టాలి

నవతెలంగాణ-పాలకుర్తి



తెలుగు విశ్వవిద్యాలయానికి తెలంగాణ ఆదికవి పాల్కురికి సోమనాథుని పేరే పెట్టాలని సోమనాథ కళాపీఠం సాహిత్య సాంస్కృతిక వేదిక, ఆధ్వర్యంలో సోమవారం మండల రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తహశీల్దార్‌కు విజ్ఞాపన పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా సోమనాథ కళా పీఠం అధ్యక్షుడు డాక్టర్ రాపోలు సత్యనారా యణ, ఉపాధ్యక్షుడు డాక్టర్ మార్గం లక్ష్మీ నారాయణ, బీజేపీ మండల అధ్యక్షు డు, దుంపల సంపత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు భూమా రంగయ్య, ఎడవెల్లి వెంకన్న, బజ్జూరి శ్యామ్ ప్రసాద్, కేర్ల కరుణాకర్, భూక్యా వెంకన్న మాట్లాడుతూ తెలుగు విశ్వ విద్యాలయానికి పాల్కురికి సోమనాథుడు పేరునే పెట్టాలని, సిఎం రేవంత్ రెడ్డి, మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని పున: సమీక్షించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

బాధిత కుటుంబాలకు అండగా కాంగ్రెస్

కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ ఝాన్సీరెడ్డి

నవతెలంగాణ-కొడకండ్ల



కార్యకర్తల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఏడు నూతలకు చెందిన కీసర సుభాష్‌రెడ్డి, రంగాపురంకు చెందిన కుందూర్ పురు షోత్తంరెడ్డి, రామవరంకు చెందిన దుంబాల లక్ష్మణ్‌జి, కొడకండ్లకు చెందిన అందే వెంకటయ్యల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆ కుటుంబాలను పార్టీ ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండ ల ఇన్చార్జి ప్రసాద్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ తో పాటు ఆయా గ్రామాలకు చెందిన గ్రామ పార్టీ అధ్యక్షులు యూత్ నాయకులు సీని యర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బీఎస్ఎన్ఎల్ ఆధ్వర్యంలో వినియోగదారుల అవగాహన

నవతెలంగాణ-జనగామ



జిల్లా కేంద్రంలోని బీఎస్ఎన్ఎల్ టెలిఫోన్ ఎక్స్ చేంజ్ ఆవరణలో సోమవారం వినియోగదారుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయి) సిఎజి మెంబర్ శోభా రాణి, ఏజీఎం దయాకర్ లు ముఖ్యఅతిథిగా పాల్గొని వినియోగదారులకు అవగాహన కల్పించారు. సబ్ డివిజనల్ ఇంజనీర్ చంద్రగిరి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సు లో వినియోగదారులకు మొబైల్ రేడియేషన్, సైబర్‌నేరాలు, నకిలీ మోసపూరిత కాల్స్, సందేశాలపై అవగాహనతో పాటు బీఎస్ఎన్ఎల్ 4 జి ఆధునీకరణ ప్రాజెక్టు, కొత్త ఓ ఎల్ టీ లు, మరియు బీఎస్ఎన్ఎల్ మొబైల్, బ్రాడ్ బ్యాండ్ సేవాలపై పలు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమం లో ఎస్ డి ఈ లు రాంప్రసాద్, శ్రీహరి, జేఈ ప్రవీణ్, ఎలెందర్, రామచందర్, నరేష్ లతో పాటు పలు గ్రామాలనుండి విచ్చేసిన సుమారు 100 మంది వినియోగదారులు పాల్గొని తమ అభిప్రాయాలను, సలహాలు, సూచనలను తెలిపారు.

ప్రజావాణి అర్జీల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనివ్వాలి

- **జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్**



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రజావాణిలో వివిధ సమస్యలతో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ రిజ్వాన్‌బాషాషేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవో వెంకన్నతో కలిసి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి (130) అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందించి, ప్రజల సమస్యలను వెంటనే పరిష్క రించేందుకు చర్యలు తీసుకోవాలని అధికా రులకు సూచించారు. శివునిపల్లి గ్రామం, ఘనపూర్ (స్టేషన్) మండలానికి చెందిన బొమ్మగల్ల రవి రెవెన్యూ శాఖకు సంబంధించి భూమి పొజిషన్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు ఇచ్చారు. తొర్రూరు గ్రామం, పాలకుర్తి మండలానికి చెందిన రేగుల సోమయ్య రెవెన్యూ శాఖకు సంబంధించి మస్కూరి వాటాబంది యిస్సాల గురించి, రామచంద్రపురం గ్రామం, దేవరుప్పుల మండలానికి చెందిన తోకల అశోక్ కోలుకొండ రెవెన్యూ పరిధిలోని సర్వే నం. 241, 221 కోర్టులో ఉన్నందున ఆ భూమి సర్వే చేయుట తిరస్కరించుట గురించి అర్జీ ద్వారా కోరారు. జనగామ మండలం, సాయినగర్ కు చెందిన ఈర్లకవిత, ఒంటరి మహిళా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్యశ్రీ ఇప్పించుట కొరకు వినతి పత్రంఅందజేశారు.

జనగామ పట్టణంలోని రెండవ వార్డులోని నివాసితులు ఆదర్శ్, హరికష్ణ, తదితరులు తమ వార్డు నందు మురుగు కాలువ నిర్మాణం, అసంపూర్ణ రోడ్డు గురించి దరఖాస్తు ఇచ్చారు. అదే విధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసిల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా సమీక్షించి, అప్పటికప్పుడు దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అన్ని మండల తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించాలని, ఎల్ఆర్ఎస్ కు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను పూర్తి చేయాలని, ఎస్ఎస్ఆర్‌లోని ఫార్మ్6,7,8 త్వరితగతిన పరిష్కరించాలని, సీఎం ప్రజావాణి, జిల్లా ప్రజావాణి అర్జీలను పరిష్కారంలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ఈ ప్రజావాణిలో జెడ్పీ సిఈఓ సరిత, డిఆర్‌డిఓ వసంత, సిపిఓ ఎల్. శ్రీనివాస్, డిఈఓ రాము, డిఎఓ రామారావునాయక్, డిపిఓ స్వరూప, ఇంఛార్జి కలెక్టరేట్ ఏఓ మన్సూరి, అధికారులు పాల్గొన్నారు.

వంతెన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

- **స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

నవతెలంగాణ-లింగాలఘణపురం

జనగామ నుండి పాలకుర్తి నాంచారి మడూరు తిరుమలగిరి మీదుగా ఖమ్మం వెళ్లే దగ్గరి ప్రధాన రహదారిపై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశించారు. సోమవారం బ్రిడ్జి నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి సందర్శించి పరిశీలించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. కుందారం గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న బ్రిడ్జి రొడ్డును , నెల్లుట్ల గ్రామంలోని స్మశాన వాటికకు వెళ్లే దారిలో గల బ్రిడ్జిని పరిశీలించారు. వెంటనే వర్షాలకు దెబ్బతిన్న బ్రిడ్జ్ లకు మరమ్మత్తులు చేపట్టి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రధానంగా జనగామ మున్సిపాలిటీ మురికినీరుతో నెల్లుట్ల పెద్ద చెరువు పూర్తి కలుషితమైందని దీంతో సాగు, తాగునీరు గోదావరి జలాలు కలుషితమవుతున్నాయని సమస్య పరిష్కారం కోసం జనగామ మున్సిపాలిటీ పరిధిలో రూ.2కోట్లతో మురికి నీటి సంపును ఏర్పాటు చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. నెల్లుట్ల చెరువును శుద్ధీకరణ కూడా చేయడం జరుగుతుందన్నారు. అశ్వరావుపెల్లి రిజర్వాయర్ నుండి వస్తున్న గోదావరి జలాలను నిలుపుదలదీసి రోడ్డు పనులను తొందరగా పూర్తి చేయాలన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ...



మండలం చీటూరు గ్రామానికి చెందిన గడ్డం ఎల్లమ్మ, ఎండి.హస్నొద్, గడ్డం రాములు ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరామర్శించారు. నెల్లుట్ల గ్రామానికి చెందిన బండి రాములమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి జిల్లా నాయకులు మల్లారెడ్డి, సంజీవరెడ్డి, బిట్ల బాబు ,నాగరాజు, అశోక్, రమేష్ మధు ,మల్లేశం, సంపత్ అనిల్, దీలిప్ రెడ్డి, గణపతి, రమేష్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

- **ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన ధర్నా**



నవతెలంగాణ-జనగామ

విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మ బిక్షం డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట ఎస్ఎఫ్ఐ నర్మెట్ట, బచ్చన్నపేట మండల కమిటీల ఆధ్వర్యంలో నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ధర్మబిక్షం మాట్లాడు తూ నర్మెట్ట ప్రభు త్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు టాయిలెట్స్, కళాశా లకు ప్రహరీ గోడ లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. బచన్న పేట మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ హాస్టల్ కేర్‌టేకర్ ప్రవర్తన సరిగ్గా లేదని, మెనూ ప్రకారం భోజనం అందించడం లేదన్నారు. వెంటనే ఆమెను మార్చాలని డిమాండ్ చేశారు. అలాగే తెలంగా ణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు రూ.8 వేల కోట్ల దాకా స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉందన్నారు. పేద మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు స్కాలర్షిప్స్, ఫీజు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేసేందుకు జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే ఎంపీలు తమ ప్రత్యేక నిధుల నుండి మంజూరు చేసి సమస్య పరిష్కారం చూపాలి అని కోరారు. అంతేకాకుండా జనగామ జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ఎస్ఎంహెచ్ కాలేజ్ హాస్టల్స్ కి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు లేకపోవడంతో విద్యార్థులు అద్దె భవనాల్లో ఉంటూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడుస్తున్నా ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రానికి విద్య శాఖ మంత్రి లేకపోవడం చాలా విడ్డూరంగా ఉంది అన్నారు. వెంటనే తెలంగాణ రాష్ట్రంలో విద్యశాఖ మంత్రిని నియమించాలి అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలన్నారు. లేదంటే రాబోయే రోజులలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థులు రోడ్ల మీదికి వచ్చి ఉద్యమాలు చేస్తారని ఈ సందర్భంగా వారు తెలిపారు.

అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వానాబాషా షేక్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పొదల లవకుమార్, సుమా, యకాన్న, ఆర్య, జనగామ మండల కార్యదర్శి రమేష్, నర్మెట్ట అధ్యక్షురాలు అఖిల బచ్చనపేట మండల కార్యదర్శి మురళి మండల నాయకులు ముకేష్ శ్రిజా హారిక ప్రవీణ్ వేణు రిషి దీప్తి అక్షయ , దీన, నివేదిక, సిరి, కృష్ణ, బాలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

రఘునాథపల్లి మండలంలో బస్సు సౌకర్యంలేని ప్రతీ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పొదల లవకుమార్ డిమాండ్ చేశారు. సోమవారం జనగామ ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ ను విద్యార్థి నాయకులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లవకుమార్మాట్లాడుతూ ఆర్టీసి బస్సుల కొరత ఉండటంతో విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మండలంలో బండ తండా, మచ్చుపహాడ్ బస్సు సర్వీసు గతంలో ఉండేదని ప్రస్తుతం రద్దు కావడంతో ప్రజలు, ముఖ్యంగా జిల్లా కేంద్రానికి వెళ్లి చదువుకునే విద్యార్థులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని అన్నారు. తక్షణమే బస్సుసౌకర్యం కల్పించి ఇబ్బందులు తొలగించాలని డిమాండ్ చేశారు. సానుకూలంగా స్పందించిన జనగామ డిపో అసిస్టెంట్ మేనేజర్ రూట్ మ్యాప్ పరిశీలించి, సత్వరమే సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చినట్లు విద్యార్థి నాయకులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు కందుకూరి వంశీతేజ, మండల నాయకులు ఆర్య, రమేష్, రవి, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి క్రీడల ఎంపిక పోటీలు



నవతెలంగాణ-తరిగొప్పుల

మండల స్థాయి అండర్ 14, అండర్ 17 బాల బాలికల క్రీడా కారుల ఎంపిక సోమవారం స్థాని క జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రారంభిం చారు. క్రీడా పోటీలను ముఖ్య అతి థులుగా హాజరైన ఎంపీడీవో ఆలేటి దేవేందర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయి లో విద్యార్థులు ఉత్తమ ప్ర దర్శన కనబరిచి రాష్ట్ర స్థాయిలో,జాతీయ స్థాయిలో రా ణించి మండలానికి మంచి పేరు తీసు కురావాలని ఆకాంక్షించారు. మండల నోడల్ అధికారి నెల్లుట్ల జానకి మాట్లాడు తూ బాల్యంలో విద్యార్థులకు క్రీడా పోటీలు అనేవి మానసిక ఉల్లాసంతో పాటు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని సూచించారు. ప్రతి ఒక్కరు క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించి శా రీరక దధత్వాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో హెచ్ఎం బానోత్ రవీందర్, గ్రామ పంచా యతీ సెక్రెటరీ బండి భాగ్యల క్ష్మి, మండల ఎస్ జి ఎఫ్ కన్వీనర్ పుప్పాల సుమ లత, చీటూరు స్వరూప, ప్రజ్ఞా పురం భాస్కర్, పాలెపు విజయ,గాదె జోసెఫ్ బేబి, మచ్చ చీరంజీవులు, మహ్మ ద్ యూసుఫ్ పాషా, తాటిపల్లి పద్మ, ఆవుల అమర్నాథ్,గూడ నాగరాణి,తెజావత్ శ్రీ నివాస్, నాగవెల్లి అనిత, అజహార్ సుల్తానా,మారోజు కవితశ్రీ, యం రవి, వసంత్ కుమార్, నాగార్జున, యాదగిరి, సారంగపాణి, జంగ బాబు, సురేందర్ గ్రామస్తు లు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజన్నను హౌజ్ అరెస్టు చేయడం సిగ్గుచేటు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

భారత రాష్ట్ర సమితి సారథ్యంలో మాజీ మంత్రి కేటీఆర్ సూచనలతో రాష్ట్రంలో దిగజారుతున్న వైద్య ఆరోగ్య పరిస్థితులపై అధ్యయనం చేసేందుకు త్రిసభ్య కమిటీని నియమించగా, గాంధీ ఆసుపత్రిలో జరుగుతున్న మరణాల విషయంలో అధ్యయనం చేయడానికి వెళ్ళే క్రమంలో అడ్డుకుని మాజీ ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్యను హౌజ్ అరెస్టు చేయడం సిగ్గుచేటని మాజీ ఎంపీపీ, సీనియర్ నాయకులు ఎర్రోళ్ల కుమార్ గౌడ్, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు తాటికొండ సురేష్ కుమార్ విమర్శించారు. నియోజకవర్గ కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వపు పరిపాలన వైఫల్యాలు బయటపడతాయనే భయంతోనే ఈలాంటి చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు మునుపు ఆరు గ్యారంటీల హామీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆచరణలో అమలు చేయడంలేదని మండిపడ్డారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. ప్రజాపాలన పేరుతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి మారపాక రవి, నియోజకవర్గ కన్వీనర్ ఆకుల కుమార్, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్లు చల్లా చందర్ రెడ్డి, ముసిపట్ల విజయ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కనకం గణేష్, ముక్క పరుషరాములు, గాదె రాజు, రంజిత్, నియోజకవర్గ బీసీ సెల్ నాయకులు లొక్కుంట్ల సృజన్‌కుమార్, నాయకులు ఎడ్ల బాలరాజు, గుండె మల్లేష్, నూనెముంతల యాక స్వామి, దుబ్బాక హరీష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ప్రాంతీయ విద్యా సంచాలకుల ఆదేశాలు అమలు చేయకుంటే ఆందోళన చేపడుతాం

నవతెలంగాణ-జనగామ

డిటీఎఫ్ ప్రాతినిధ్యం మేరకు అదనపు డైరెక్టర్, పాఠశాల విద్య హైదరాబాద్, ప్రాంతీయ విద్యా సంచాలకులు హైదరాబాద్ అధి కారులు ఇచ్చిన ఆదేశాలను జిల్లా విద్యా శాఖాధికారి అమలు చేయ కుంటే డీటీఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని ఆ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇప్పరాంరెడ్డి, వి.దివాకర్ రెడ్డిలు హెచ్చరించారు. ఎలాంటి డిప్యుటేషన్ పొడిగింపు ఉత్తర్వులు లేకుండా 5ఏళ్లకు పైగా జిల్లావిద్యా కార్యాలయంలో కొనసాగుతున్న ఉద్యోగిపై విచారించి చర్యలు తీసుకొని నివేదిక పంపించాలని పాఠశాల విద్య హైదరాబాద్ అదనపు సంచాలకులు ఉత్తర్వులు ఇచ్చారన్నారు. ఈ ఉత్తర్వులను జిల్లా విద్యాధికారి బేఖాతరు చేయడం సరైనది కా దన్నారు. అలాగే ధర్మకంచ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయునికి, వ్యాయామోపాధ్యాయుడికి మధ్య తలెత్తిన వివాదం, సిసి కెమరాల చోరి విషయంలో ఇదే పరిస్థితి నెలకొంది అన్నారు. ఉన్నతాధికారుల ఉత్తర్వులను జిల్లా విద్యాధికారి పట్టించుకోకపోవడం పట్ల అంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. విచారించి చర్యలు తీసుకొని నివేదిక పంపాలని ప్రాంతీయ విద్యా సంచాలకులు ఇచ్చిన ఆదేశాలను కూడ డిఇఓ ఖాతరు చేయడం లేదన్నారు. సమస్యల పరిష్కా రంలో పై అధికారులిచ్చిన ఆదేశాలను సెప్టెంబర్ 25 లోపు అమలు చేయకపోతే డి ఇఓ కార్యాలయం ముందు డిటీఎఫ్ జనగామ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

పొట్టి శ్రీరాములు పేరునే యథాతథంగా కొనసాగించాలి





నవతెలంగాణ-స్టేషన్ ఘన్‌పూర్

అమరజీవి పొట్టి శ్రీరాములు జ్ఞాపకార్థం తెలుగు విశ్వవిద్యాలయానికి పేరు పెట్టారని,ఆ పేరునే యథాతథంగా ఉంచాలని కోరుతూ సోమవారం డివిజన్ కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయంలో జిల్లా ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు పార్శి కమల్ కుమార్ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఏ ప్రాంతానికో రాష్ట్రానికో చెందిన వ్యక్తి కాదని, దేశం గర్వించదగ్గ నాయకుడు, హరిజనోద్ధరణ లక్ష్యంగా దేవాలయాల ప్రవేశానికి నిరాహార దీక్ష చేపట్టి, సమాజంలో వివక్షతను రూపుమాపుటకు పాటుపడిన మహనీయుడని కొనియాడారు. స్వాతంత్రోద్యమంలో చురుగ్గా పాల్గొని మహాత్మ గాంధీతో ప్రశంసలందుకున్నారని గుర్తు చేశారు. తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరుకు బదులు సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టడం భావ్యం కాదని అన్నారు. ప్రతాప్ రెడ్డి జ్ఞాపకార్థం ఏదేని కొత్త ప్రాజెక్టుకు పేరు పెట్టి సముచిత రీతిలో గౌరవించాలని అన్నారు. అనంతరం రెవెన్యూ అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జొన్నల రాజేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులు పాలకుర్తి సోమశేఖర్, కోశాధికారి ఐత బుచ్చిరాములు, నాగబండి వెంకట్రాంనర్సయ్య, పార్శి క్రిష్టారావు, రంగారావు, గన్ను నర్సింహులు, అంచూరి క్రిష్ణారావు, మాదారపు హరినాథ్, తెల్లాకుల రామక్రిష్ణ, జిల్లా రాములు, కౌడ లక్ష్మీ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

చిల్పూర్ మండలంలో ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు మంతెన లవకు మార్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలనే సంకల్పంతో 58రోజులు ఆమరణ దీక్ష చేపట్టి ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమరయోధుడని కొనియాడారు. తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరునే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు మారం లింగమూర్తి, మోదె రాజేందర్ బాబు, గుజ్జ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘణపురం : శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నాంపల్లి పేరు మార్చడం వెంటనే ఉపసంహరించుకోవాలని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు దారం అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్యవైశ్య సంఘం, వాసవిక్లబ్ లింగాల ఘణపురం ఆధ్వర్యంలో సోమవారంతహశీల్దా ర్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం,ప్రధాన కా ర్యదర్శి గోడిశాల శివరామకృష్ణ, కోశాధికారి మెతకు అనంత రాములు, కొడితాల సంపత్, శేఖర్, దేవునూరి రమణ, బెలిదే శ్రీధర్, గాదె రమేష్, రేపూరి రామచంద్రం, రమేష్ నార్ల కంటి హరిగోపాల్ వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. ఆర్యవైశ్య సంఘం వాసవిక్లబ్ లింగాల గణపురం ఆధ్వర్యంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నాంపల్లి పేరుమార్చాలన్న కాంగ్రెస్ నిర్ణయానికి వ్యతిరేకంగా జీవోని ఉపసంహరించుకోవాలని కోరుతూ సోమవారం ఎమ్మెల్యే తహశీల్దార్‌లకు వినతిపత్రం అందజేయడం జరిగినది.

తరిగొప్పుల : మండల కేంద్రానికి చెందిన ఆర్యవైశ్యులు రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేర్లు మార్పు చేస్తూ తీసుకున్న నిర్ణయం వెంటనే ఉపసంహరించుకోవాలని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జీడిగం బిక్షపతి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసిల్దార్ నాగేశ్వరచారికు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తరిగొప్పుల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బేజుగం లక్ష్మీనారాయణ ఉపాధ్యక్షులు మాశెట్టి వేణుగోపాల్ కోశాధికారి జీడిగం సుధాకర్ తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, కౌడా మల్లికార్జున్, నాగబండి రామరాజేశం, బబ్బుల సంపత్, శ్రీమన్నారాయణ, గోలి సతీష్, బెజగం సత్తయ్య, రాజు నాగ బండి శివశంకర్, దిడిగం శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమస్యల వలయంలో ఈదుల పూసపెల్లి ప్రజలు పట్టించుకోని మున్సిపల్ అధికారులు.

సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వినతి



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదుల పూసపెల్లి ఒకటవ వార్డులో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మున్సిపల్ అధి కారులు పట్టించుకోవడంలేదని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ(ఎం) పార్టీ శాఖ సభ్యుల ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా. కమిషనర్ వెంటనే స్పందించి మంగళవారంవరకు మీ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఈదుల పూస పెల్లి సిపిఎం పార్టీ శాఖ నిర్మాణ బాధ్యులు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి. మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిఎడలపెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో శాఖ కార్యదర్శి దుగ్గి లక్ష్మీనారాయణ. సభ్యులు బోయిని లక్ష్మణ్. పుట్ట సర్వేశ్వర్. తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు పేరును తొలగించాలని తహసీల్దార్‌కు వినతి



నవతెలంగాణ-మరిపెడ

హైదరాబాద్‌లో తెలుగు విశ్వ విద్యాలయానికి ఉన్న పొట్టి శ్రీరాములు పేరు తొలగించి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావించడం సరైందికాదని దీనిని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు తల్లాడ వెంకట రామారావు అన్నారు. సోమవారం మరిపెడ మండల కేంద్రంలోని తహసీల్దార్ సైదులుకు ఆర్యవైశ్యులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో ఆర్య వైశ్య మండల అధ్యక్షులు తిపిరిశెట్టి గోవర్ధన్, కిరాణం సంఘం అధ్యక్షులు కర్లపాటి మధు, కిరాణం సంఘం కోశాధికారి గర్రెపల్లి కాంతారావు, బుద్ధా శ్రీనివాస్, పువ్వాడ హరిప్రసాద్, కర్లపాటి అనిల్, ఉల్లి రాము, ఉల్లి సుధాకర్, కందిబండా ప్రసాద్, ఉప్పల వెంకన్న, ధారం దేవేందర్, తల్లాడ మురళి, తల్లాడ సురేష్, తల్లాడ శ్రీనివాస్, గర్రెపల్లి వెంకన్న, ఉప్పల నాగరాజు, శ్రీరంగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలి

సంస్మరణ సభలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

తుది శ్వాస వరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడిన వారే నిజమైన కమ్యూ నిస్టులని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం తొర్రూరు మండలం కంఠాయపాలెం గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ నాయకులు ఫీల్డ్ అసిస్టెంట్ వీరబోయిన రమేష్ సంస్మరణ సభ సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి మర్క సాంబయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈసంస్మరణ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన సాదుల శ్రీనివాస్, సీపీఐ(ఎం)నాయకులు వీరబోయిన రమేష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి... మౌనం పాటించారు. ఈ సందర్భంగా సాధుల శ్రీనివాస్ మాట్లాడుతూ. వీరబోయిన రమేష్ మరణానికి కారణమైన మున్సిపాలిటీ శాఖ తక్షణమే వారి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిఎడల సీపీఐ(ఎం) పార్టీ అన్ని పార్టీలను కలుపుకొని తొర్రూరు మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే ఈ విషయంపై స్పందించి బాధిత కుటుంబానికి మున్సిపల్ శాఖ నుండి నష్టపరిహారం చెల్లించే విధంగా కృషి చేయడమే కాకుండా రమేష్ సతీమణికి ఉద్యోగం ఇప్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు గునిగంటి రాజన్న, సూర్ణం సోమయ్య, ఆకుల రాజు, బొల్లం అశోక్, సీపీఐ(ఎం) తొర్రూరు మండల కార్యదర్శి ఎండీ యాకూబ్, మండల కమిటీ సభ్యులు జమ్మల శ్రీనివాస్, తొర్రూరు పట్టణ కార్యదర్శి కోమనబోయిన యాకయ్య, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయిలు, బీఆర్ఎస్ నాయకులు కంఠాయపాలెం మాజీ ఉపసర్పంచ్ లక్కిడి శ్రీధర్, సీపీఐ(ఎం)నాయకులు తాజా మాజీ ఉపసర్పంచ్ గజ్జి రామ్మూర్తి, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు సోమిరెడ్డి, వెంకటేశ్వర్లు, జంజిరాల శంకర్, బోర స్వామి, జితేందర్ రెడ్డి, సీపీఐ(ఎం) నాయకులు, తాజా మాజీ వార్డ్ మెంబర్ మట్టపల్లి కుమార్, సాయిమల్లు, యాకన్న, వెంకట్ రెడ్డి, శివ ప్రసాద్, కొండ రాము, నరేష్, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం రాష్ట్ర నాయకులు బాల్నె సతీష్, నజీర్, బొల్లం మమత, పొడగంటి ఎల్లమ్మ, కంఠాయపాలెం గ్రామస్తులు, రమేష్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ములుగుకు తరలించాలనే కుట్రను విరమించుకోవాలి

ట్రైబల్ వెల్ఫేర్ ఆర్‌సీవో కార్యాలయం ముట్టడి



నవతెలంగాణ-మహబూబాబాద్

మంత్రి సీతక్క ప్రమేయంతో మహబూబాబాద్‌లో ఉన్న ఆర్‌సీవో కార్యాలయాన్ని ములుగుకు తరలించాలనే కుట్రను విరమిం చుకోవాలని ఎస్ఎఫ్ఐ, టీజీఎస్ ఆధ్వర్యంలో సోమవారం మానుకోటలో ఆర్‌సీవో కార్యాలయం ముట్టడించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ కో కన్వీనర్ పట్ల మధు, సూర్యప్రకాష్, గ్రీన్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి హరినాయక్‌లు మాట్లాడారు. అత్యధికంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోనే 16 గురుకులాలు వున్నాయని, ములుగు జిల్లాలో కేవలం 10 మాత్రమే ఉన్నాయని పైగా ఇది మహబూబాబాద్ పార్లమెంటు కేంద్రమన్నారు. మహబూబాబాద్ జిల్లా నుండి తరలిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే, ఎంపీలు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. మహబూబాబాద్ పార్లమెంట్ కేంద్రంలో ఖచ్చితంగా ఉండాల్సిందేనని డిమాండ్ చేశారు. లేనిఎడల ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ గిరిజన సంఘం నేతలు తరుణ్, అన్వేష్, వినయ్, నితిన్, అరుణ్, ప్రసాద్, కళ్యాణ్, సునీల్, సాగర్, సిద్ధార్థ, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌కు తరలిన భవన కార్మికులు



నవతెలంగాణ -మరిపెడ

కార్మిక సంక్షేమ నిధులు కార్మికులకే ఖర్చు చేయాలని, కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టొద్దంటూ చలో హైదరాబాద్ కు భవన నిర్మాణ కార్మికులు భారీ స్థాయిలో తరలి వచ్చినట్లు భవన నిర్మాణ కార్మిక సంఘం సీఐటీయూ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కమిషనర్ కార్యాలయం ముట్టడికి తరలివచ్చిన కార్మికులందరికీ ఆయన కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ (బీసీడబ్ల్యుఎఫ్-సీఐటీయూ) మరిపెడ మండల కార్యదర్శి పసుపులేటి యాదగిరి, మగ్గులు ముత్తయ్య, గుడిసె శ్రీను, సైదులు, జామ్మూర్తి, భిక్షం, రామన్నలు పాల్గొన్నారు. ఇంకా మండలంలోని చిల్లంచర్ల, రాంపురం, ఎల్లంపేట, అనేపురం, బాబోజీ గూడెం అబ్బాయిపాలెం, (బంగ్లా) మరిపెడ, ఎల్లంపేట, వీరారం తదితర గ్రామాల నుంచి తరలి వచ్చారని తెలిపారు.

నాలుగు లేబర్‌కోడ్‌లు విరమించుకోవాలి

సీఐటీయూ మండల కార్యదర్శి, జల్లే జయరాజు



నవతెలంగాణ-కేసముద్రం రూరల్:

సోమవారం కేసముద్రం స్టేషన్‌లో ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ సెంటర్‌లో కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడుల ప్రతులను సీఐటీయూ కార్మికులు దగ్ధం చేశారు. ఈసందర్భంగా సిఐటీయూ మండల కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడులు విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు సుంచు శ్రావణ్, లింగాడపు యాకయ్య, దుర్గం ఏసు తాళ్ల వెంకన్న, దైద తిరుపతయ్య, దుర్గం వెంకన్న, మైదం పవన్, తేళ్ల సంజీవ, వంతాడుపుల లలిత, కొంగర కవిత, పోలేపాక యాకమ్మ , ఆకుల సందీప్, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు జల్లంపల్లి శ్రీను, నరేష్, స్కావెంజర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి: అదనపు కలెక్టర్



నవతెలంగాణ-మహబూబాబాద్

గ్రీవెన్స్ లో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి అధికారులు త్వరగా వాటి సమస్యను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లెనిల్‌వత్సల్‌టొప్పో అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ ప్రజావాణిలో రెవెన్యూ-32, వ్యవసాయ శాఖ- 09, మహబూబాబాద్ మునిసిపాలిటీ-11, గ్రామీణాభివృద్ధి- 04 లతో పాటు వివిధ శాఖలకు సంబంధించి వచ్చిన మొత్తం (133) దరఖాస్తులను ఆయా శాఖ అధికారులు పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి సుబ్బారావు, అడిషనల్ డీఆర్‌డీఏ జయశ్రీ, సూపరిండెంట్ మదన్ మోహన్, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి..



అధికారుల సమీక్ష సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-బయ్యారం:

బయ్యారం, గార్ల మండలాలకు సంబంధించిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలంలోని ఎస్ఎస్‌గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాంనాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి.పాటిల్, భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్, భద్రాద్రి కొత్తగూడెం ఎస్‌పిబి.రాహుల్‌రాజ్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి జిల్లాలోని వివిధ శాఖలలో మంజూరై వివిధ దశలలో ఉన్న అభివృద్ధి పనులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని రెండు మండలాలలో ఈ మధ్య కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్ల, సీసీ రోడ్లు మరమ్మత్తు పనులు ఎంతవరకు పూర్తి అయ్యాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. సాంక్షన్ అయి ఉంటే పనులను త్వరగా పూర్తి చేయాలని ఏమైనా సాంక్షన్ కాని పనుల కోసం వెంటనే ప్రతిపాదనలు పంపించి పనులు చేపట్టాలన్నారు. ఫారెస్ట్ రోడ్లకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించి పనులు త్వరగా చేపట్టాలన్నారు. బయ్యారం, గార్ల మండలాలకు సంబంధించిన పనుల యొక్క ఎస్టిమేషన్ త్వరగా పంపించి పనుల ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని మంత్రి కలెక్టర్‌కు సూచించారు. పట్టణాల్లో గ్రామాలలో విద్యుత్ సరఫరా ఆటంకం కలుగకుండా సరఫరా చేయాలని, గ్రామాలలో వదులుగా ఉన్న కరెంటు తీగలను సరిచేయాలని, అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తి చేయాలని ప్రతి ఇంటికి మిషన్ భగీరథ మంచి నీరు అందజేయాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు అనుగుణంగా ఉపాధ్యాయుల కేటాయింపుకు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఖచ్చితంగా ప్రతి డాక్టర్ హెడ్ క్వార్టర్స్ మేయింటెన్ చేయాలని, గ్రామాలలో విలేజ్ సెక్రటరీ అందుబాటులో ఉండాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రత్యేక మెడికల్ అవసరాల కోసం అవసరమైన నిధులు మంజూరు కోసం నివేదికలు సమర్పించాలని కలెక్టర్ కు సూచించారు. జిల్లాలో అవసరానికి సరిపడ డయాలసిస్ యూనిట్లను అందుబాటులో ఉండే విధంగా విధంగా చర్యలు తీసుకోవాలని అందుకు సంబంధించిన వివరాలు సమర్పించాలని తెలిపారు. ఈ రెండు మండలాలకు సంబంధించి ఒక డయాలసిస్ యూనిట్ సాంక్షన్ చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ప్రభుత్వం వైద్యం, విద్యా వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి సారించిందని అందుకనుగుణంగా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా పనిచేయాలన్నారు. అన్ని మున్సిపాలిటీలలో సిబ్బంది హాజరుకు ప్రత్యేక దృష్టి పెట్టి ఫేస్ రికగ్నిషన్ అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో ఆక్రమణకు గురి అయిన ప్రభుత్వ స్థలాల విషయంలో ఎంత పెద్ద వారినైనా ఉపేక్షించకుండా పోలీసు వారి సహకారంతో ఒక్క గజం కూడా వదలకుండా రాబట్టేలా చర్యలు చేపట్టాలన్నారు. అ. మహిళల ఆర్థిక చేయుతకు మహిళా శక్తి ద్వారా యూనిట్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తిచేసి వారి ఆర్థిక అభ్యున్నతికి తోడ్పాటునందించాలన్నారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ఈప్రభుత్వం చిత్తశుద్ధితో పేద ప్రజలకు అండగా ఉండడంతో పాటు బడుగు బలహీన దళిత, గిరిజన, మైనారిటీలతో పాటు, ప్రత్యేకించి ఇది గిరిజన ప్రాంతం గిరిజనులకు పూర్తిగా అండగా నిలవాలని, ఈ ప్రభుత్వ ఆలోచనలకు తగినట్లుగా అధికారులు ప్రజల సంక్షేమం గురించి అధికారులు దృష్టి పెట్టాలని, ఎటువంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా కష్టపడి పనిచేయాలని, సామాన్యులను ఏఅంశంలోనైనా ఇబ్బందులు పెడితే ఉపేక్షించకుండా అధికారులపై చర్యలు తీసుకోబడుతాయని ఈసందర్భంగా హెచ్చరించారు. అక్టోబర్ 2 నుండి అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు, హెల్త్ కార్డులు ప్రభుత్వం జారీ చేయనుందని, అదే విధంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ది దారులను ఫైనల్ చేయబోతుందని కావున ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరే విధంగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. ఈసందర్భంగా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ గార్ల, బయ్యారం మండలాలలో రోడ్ల పనుల పరిస్థితులపై, అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పూర్తి, వైద్య, విద్యుత్, పంచాయతీ పలు శాఖలలో జరిగే పలు అభివృద్ధి పనులు, పెండింగ్ పనులపై మంత్రికి వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అధికారులు, సొసైటీ చైర్మెన్ లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి..

మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేసిన పడమటిగడ్డతండా, కొత్త తండా వాసులు



నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని మేచరాజుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పడమటిగడ్డ తండా, కొత్తతండాను కలిపి నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని తెలంగాణా పంచాయతీరాజ్ శాఖా మంత్రి సీతక్కకి వినతి పత్రాన్ని అందించినట్లు ఆతండావాసులు గుగులోతు భాస్కర్, చంద్రశేఖర్, దేవిలాల్ గణేష్, సుధాకర్, తండా పెద్దమనుషులు, యాకూబ్, వెంకన్న, శ్రీను పూల్యా రవి, నాను నరసింహలు తెలిపారు సోమవారం తండావాసులతో కలిసి నూతన గ్రామ పంచాయతీని ఏర్పాటు చేయాలని మంత్రి సీతక్కకు హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి చాంబర్‌లో వినతిపత్రం అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పడమటి గడ్డ తండ కొత్త తండా కలిపి నూతన గ్రామా పంచాయతీగా ఏర్పాటు చేసి మాకు న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు. గతంలో కూడా చాలా సార్లు నూతన గ్రామ పంచాయతి కోసం ధరఖాస్తు చేసుకోవడం జరిగిందని తెలిపారు. తండాలు అభివృద్ధి చెందాలంటే గ్రామపంచాయతీ చేయాల్సిందేనని కోరినట్లు తెలిపారు. మా రెండు తండాలను కలిపి పడమటి గడ్డ తండా పేరు మీద నూతన గ్రామ పంచాయితీ కార్యాలయం ఏర్పాటు చేసి న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు.

పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



ఎమ్మెల్యే మామిడాల యశస్విని‌రెడ్డి లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ..

నవతెలంగాణ- తొర్రూర్‌రూరల్

తెలంగాణ రాష్ట్రంలో పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివిధాలుగా అండగా ఉంటుందని, పేదింటికి పెద్ద కొడుకుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నాడని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝాన్సీరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో తొర్రూరు మండలానికి సంబంధించిన 85 మంది లబ్దిదారులకు రూ.85,09,860 విలువగల కళ్యాణాలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్దిదారులను ఎమ్మెల్యే యశస్విని‌ఝాన్సీరెడ్డి అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతి పేదవాడికి పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి అర్హులైన పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. . ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన వారందరికీ అందే విధంగా అధికారులు, నాయకులు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో నర్సింగారావు, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, రూరల్ డెవలప్‌మెంట్ కమిటీ డైరెక్టర్ వెంకటనారాయణగౌడ్, వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, మాజీ మండల అధ్యక్షుడు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, ఆర్ఐ బషీర్, నాయకులు విజయపాల్‌రెడ్డి, అనుమాండ్ల నరేందర్‌రెడ్డి, తూనం శ్రావణ్‌కుమార్, ధీకొండ శ్రీనివాస్‌గౌడ్, భూసాని రాము, దొంగరి శంకర్, బిజ్జాల అనిల్, మొగుళ్ళ లింగన్నగౌడ్, దేవేందర్ రాజ్, వెన్నం సోమిరెడ్డి, జగన్, సాయి మల్లు, నాయకులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరునే కొనసాగించాలి

ఎమ్మెల్యే యశస్వినీరెడ్డికి ఆర్యవైశ్య నాయకుల వినతి



నవతెలంగాణ-తొర్రూరు

తెలుగు విశ్వవిద్యాలయానికి అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలని కోరుతూ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రొద్దుటూరు గౌరీ శంకర్ మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం ముఖ్యంగా తెలుగు మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆమరణ నిరాహార దీక్ష చేసి, ఆత్మబలిదానం గావించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించి, తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని ఆయన పేరునే తెలుగు విశ్వవిద్యాలయానికి యధా విధిగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇందుకు ప్రభుత్వం ఆవిధంగా చర్యలు తీసుకునేలా ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు సామరామ్మూర్తి, రామ ఉపేందర్, బిజ్జాల వెంకటరమణ, బిజ్జాల అనిల్ కుమార్, ఉమ్మడి రాంబాబు, రేగురి శ్రీనివాస్, దారం మధు, చిదురాల రవి, ఇమ్మడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల సమస్యల పరిష్కారానికి కృషి

ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు అన్నారు. సోమవారం ఆయన శిథిలావస్థలో ఉన్న మానుకోట లోన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాన్ని తరగతి గదులను, కళాశాలలో సమస్యలను పరిశీలించారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించుటకు కృషి చేస్తానన్నారు పూర్వ విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు, ప్రజాప్రతినిధులతో సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, మైస శ్రీనివాస్ , 18వ వార్డు కౌన్సిలర్ ఎడ్ల వేణుమాధవ్ , జెర్రిపోతుల వెంకన్న మంగళంపెల్లి కన్నా , బోనగిరి గంగాధర్, మార్నేని రఘు డౌలాగర్ శంకర్, కర్పూరపు గోపి అంబాల శివకుమార్, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు తదితరులు ఉన్నారు.



ఉత్తమ సహకార సంఘం తొరూర్ సొసైటీ

రైతుల అవసరాల కోసం పెట్రోల్ బంకు ఏర్పాటు

పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి



నవతెలంగాణ- తొర్రూర్‌రూరల్

తెలంగాణ రాష్ట్రంలో ఉత్తమ వ్యవసాయ సహకార సంఘం తొర్రూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పడడం చాలా సంతోషకరమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గుర్తూరు గ్రామ శివారు ప్రాంతంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తొర్రూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో పెట్రోల్ బంకును ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని ఈ బంకును రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈసందర్భంగా పీఏసీఎస్ చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ కకిరాల హరిప్రసాదరావు మాట్లాడుతూ సొసైటీ ఆధ్వర్యంలో పెద్దవంగర, తొర్రూర్ మండలాలు ఉండడంతో 6 ఫర్టిలైజర్స్ రూ.96 లక్షలతో సొంత ఆఫీస్ గోదాం పెట్రోల్ బంకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సీ రెడ్డి, డీసీవో వెంకటేశ్వర్లు, రాయపర్తి పీఏసీఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, నాయకులు సొసైటీ సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన విద్యనందించాలి

ఎంపీ పోరిక బలరాం నాయక్

ఏకలవ్య మోడల్ పాఠశాల ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-బయ్యారం:

మండలంలోని నామాలపాడు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను సోమవారం మహబూ బాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ఆకస్మికంగా సంద ర్శించారు. అనంతరం నేరుగా విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో సొసైటి డైరెక్టర్ జూలకంటి సీతారాంరెడ్డి, మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోలెబోయిన వెంకటేశ్వర్లు, బొగ్గరపు నాగేశ్వరరావు, చాట్ల వెంకన్న, సంపత్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మెనూ పాటించాలని విద్యార్థుల ఆందోళన



నవతెలంగాణ-మరిపెడ

మాకు పెడుతున్న భోజనంలో నాణ్యతగా లేదని మెనూ ప్రకారం పెట్టడం లేదని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం మరిపెడ శివారులో ఉన్న గిరిజన డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఒక్కసారిగా నిరసన వ్యక్తం చేశారు. ర్యాలీగా బయటకు వచ్చి జాతీయ రహదారిపై బైటాయించాలని ప్రయత్నించగా అధ్యాపక బృందం వారిని అడ్డగించిందని తెలిపారు. నీళ్ల చారు, నాణ్యతలేని కూరగాయలు రుచికరంగా కూరలు ఉండటం లేదని, దీంతో అన్నం తినక పిల్లలకు చాలామందికి జ్వరాలు వస్తున్నాయని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేగాక ఎలక్ట్రిషన్, మిస్ , పిటి లు విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారిని తొలగించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. ఈసంఘటన స్థలానికి తక్షణమే జిల్లా అధికారులు రావాలని వారు వచ్చేదాకా మేము భోజనం చేయమని ఖరాకండిగా చెప్పారు. విద్యార్థులను అధ్యాపక బృందం ఎంత బతిమిలాడిన విద్యార్థులు వినకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. విద్యార్థులకు పోలీసులు సర్దిచెప్పి ఆందోళన విరవింపజేశారు. ఈకార్యక్రమంలో 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

రుణాలు మాఫి చేయాలని ఏఐకేఎంఎస్ వినతి



నవతెలంగాణ-గార్ల:

గత తెలంగాణ ప్రభుత్వం 2018లో రైతులకు రుణాలు మాఫీ చేస్తానని కొంతమంది రైతుల పేర్లు ప్రకటించి సంవత్సరాలు గడుస్తున్నా మాఫీ చేయ కపోవడం విచారకరమని తక్షణమే రుణాలు మాఫీ చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి జి.సక్రు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం రుణాలు మాఫి చేస్తామని ప్రకటించిన రైతులకు రుణాలు మాఫి చేసి, కొత్త రుణాలు ఇవ్వాలని ఏఐకేఎంఎస్ అధ్వర్యంలో సోమవారం వ్యవసాయ అధికారులకు రైతులతో కలిసి వినతి పత్రం అందించారు. ఈకార్యక్రమం లో రైతులు జి.సుక్య, వి.సక్రు, ఫుల్ సింగ్, రాజు, క్షత్రియ, భావ్ సింగ్, బాబూలాల్ తదితరులు ఉన్నారు.

హాస్టల్‌లో పంచాయతీ అధికారి తనిఖీ



నవతెలంగాణ-దంతాలపల్లి

మండలంలోని పెద్ద ముప్పారం గ్రామంలో ఎస్టీ హాస్టల్‌ను సోమవారం ఎంపీడీవో వివేక్రం తనిఖీ చేసి పరిశీలించారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ వహిం చాలని, వంటరూంలు, బాత్‌రూంలు, హాస్టల్ పరిసర ప్రాంతాలుశుభ్రంగా ఉం డేలా చూడాలన్నారు. విద్యార్థులకు స్వచ్ఛమైన ఆహారం, మంచినీళ్ల అందివ్వాలని ఆదేశించారు. ఈతనిఖీలో ఎంపీఓ అప్సర్ పాషా ఉన్నారు.

పంటల్లో జాగ్రత్తలు పాటించాలి

వ్యవసాయ శాఖాధికారి అబ్దుల్ మాలిక్

నవతెలంగాణ-గూడూరు

ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో పంటల్లో రైతులు పలు జాగ్రత్తలు పాటించాలని గూడూరు వ్యవసాయ శాఖాధికారి అబ్దుల్ మాలిక్ అన్నారు మండల కేంద్రంలోని పలు పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. అనంతరం వ్యవసాయ శాఖాధికారి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి సమస్యలున్నా నేరుగా వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని రైతులకు సూచించారు.



బ్రహ్మయ్యకు నివాళులర్పించిన దొంతి

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలం సాయిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీ బండారుపల్లి వినాయకుమారి శ్రీనివాసరావు, చెంచారావు తండ్రి బ్రహ్మయ్య ఇటీవల అనారోగ్యంతో చని పోవడంతో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సాయి రెడ్డిపల్లిలో మృతుడి చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను



ఎమ్మెల్యే పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, పెండెం రామానంద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, నర్సంపేట కోర్టు అడ్వకేట్ బండి శివకుమార్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, కూసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయి కృష్ణ, అన్వర్, మార్కెట్ డైరెక్టర్ మైపాల్‌రెడ్డి, శ్రీకాంత్ నాయక్, మండల సోషల్ మీడియా కన్వీనర్ తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

తండా సమస్యలు పరిష్కరించాలి కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి మండలంలోని బూర్గుమల్ల శివారు చింతకుంట తండాలో రోడ్ల సమస్యలు, ఆరోగ్య సమస్యలు, స్కూల్‌కు వెళ్లే విద్యార్థుల సమస్యలను తీర్చాలని హతీరాం సేవా యూత్? సభ్యులు సోమవారం గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్ సత్యశారదను కలిసి వినతి పత్రం అందించారు. నెక్కొండ మండ లంలోని అజ్మీరా మంగ్య తండా నుండి బూరుగుమల్ల వరకు, బూరుగుమల్ల నుండి చింతకుంట తండా వరకు మంజూరు అయిన రోడ్డు పనుల గురించి ఆమెకు



వివరించారు. కల్లెడ-బూర్గమల్ల కట్ట వర్షాలు పడిన సమయంలో ప్రమాదభరితంగా ఉంటుందని తెలిపారు. కాగా తండా సమస్యలను పరిష్కరించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని చెప్పినట్లు యూత్ సభ్యులు వివరించారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు భూక్యా మోహన్, గుగులోత్ గణేష్, సపావత్ సజ్జన్, గుగులోత్ బాలు, గుగులోత్ రమేష్, గోపి, శ్రీను, రమేష్, విజయ్ పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ నూతన కమిటీల ఎన్నిక

నవతెలంగాణ కాశిబుగ్గ

తెలంగాణ ప్రోగ్రాసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) ఖిలా వరంగల్ మండల నూతన కమిటీలను ఎన్నుకున్నారు. సోమవారం రంగశాయిపేటలోని ప్రభుత్వ పాఠశాలలో జరిగిన టీపీటీఎఫ్ సర్వసభ్య సమావేశానంతరం రెండు మండలాలకు నూతన కమిటీలను ఎన్నుకున్నారు. ఖిలా వరంగల్ మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా బెల్లంకొండ పూర్ణచందర్, గూడూరు రాజేష్ ఉపాధ్యక్షులుగా శోభారాణి, రవి కార్యదర్శులుగా కాజా జహీరుద్దీన్ సభ్యులుగా అశోక్, స్వామి, వెంకటేశ్వర్లను ఎన్నుకున్నారు. వరంగల్ మండల అధ్యక్ష కార్యదర్శులుగా ముజాయిద్ అలీ, బానోతు రామ్‌దన్ ఉపాధ్యక్షులుగా నాగేశ్వరరావు కార్యదర్శిగా హరిప్రసాద్ సభ్యులుగా అజయ్ బాబు, ఉమేష్ లు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి స్వామి ప్రకటించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు. గత రెండేండ్లుగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను, డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాగా ఈ మండల కమిటీల ఎన్నికలకు ఎన్నికల అధికారిగా స్వామి, బుచ్చచారి పరిశీలకులుగా వెంకటేశ్వర్లు పూజారి మనోజ్ లు వ్యవహరించారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వేడుకలు

నవతెలంగాణ కాశిబుగ్గ

వరంగల్ డిస్ట్రిక్ట్ అన్ ఎయిడెడ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం హంటర్ రోడ్డులోని నాని గార్డెన్‌లో ప్రైవేట్ పాఠశాలల టీచర్ల జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వేడుకలను జిల్లా అధ్యక్షుడు చల్ల నాగార్జున రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలల్లో దాదాపు 62శాతం మంది విద్యా ర్థులు చదువుతున్నట్లు తెలిపారు.



బడ్జెట్ పాఠశాలను కాపాడుకునేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నతమైన వ్యక్తిగా ఎదగాలంటే క్రమశిక్షణ ఎంతో అవసరమని ఇలాంటి క్రమశిక్షణ పాఠశాల స్థాయినుండి కలవర్చుకోవాలన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు తీసుకుంటున్న మీరు రాబోయే రోజుల్లో మరింత శ్రమకోర్చి కఠిన దీక్షతో సాధన చేసి విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేయాలని సూచించారు. కార్యక్రమంలో ట్రాస్మా రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్ ప్రధాన కార్యదర్శి రమేష్ రావు కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి సలహాదారు భూపాల్ రావు రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాల్ రెడ్డి, సమ్మిరెడ్డి, వెంకటేశ్వర్లు, రామ్మూర్తి, జిల్లా ప్రతినిధులు సూర్యనారాయణ, చంద్రారెడ్డి, రవి, రాధాకష్ణ, అశోక్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

స్విస్ బ్యాంకులోని నల్ల ధనాన్ని బయటకు తీయాలి

నవ తెలంగాణ-పర్వతగిరి

స్విస్ బ్యాంకుల్లో మూలుగుతున్న నల్లధనాన్ని వెలికితీసి జన్‌ధన్ ఖాతాల్లో వేయాలని దళిత నిరుద్యోగ సంక్షేమ సంఘం (డీఎస్ఎస్ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల కుమారస్వామి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్ధన్నపేట మండల కేంద్రంలో సోమవారం కంజర్ల సమ్మయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లా డుతూ జమిలీ ఎన్నికలలో భాగంగా ఒక దేశం ఒకే ఎన్నికలు అమెరికా లాగా అధ్యక్షున్ని



ఎన్నుకుని తద్వారా రాజ్యాంగాన్ని తొలగించవచ్చనే ప్రయత్నంలో బీజేపీ ప్రభుత్వం ఉందన్నారు. స్విస్ బ్యాంకుల్లో ఉన్న నల్లధనాన్ని బయటకు తీసి జన్ధన్ ఖాతాలో వేయాలని వారు డిమాండ్ చేశారు. నల్లధనాన్ని బయటకు తీస్తే కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు వ్యతిరేకమని, నల్లధనాన్ని బయటకు తీయకుంటే కార్పొరేట్ సంస్థలకు అనుకూలమేన్నారు. ప్రజల అభివద్ధి కోసం కేటాయించిన నిధులను అక్రమంగా దోచుకున్న, వారిపై కలెక్టర్ విజిట్ చేసి అధికారులపై విచారణ చేపట్టి సస్పెండ్ చేయాలని కోరారు. మున్సిపాలిటీలో అర్హులు ఉన్నప్పటికీ అధికారులు లంచాలు తీసుకుని, ఉద్యోగాలు ఇచ్చారని, వాటిపై సైతం విచారణ చేపట్టి అనర్హులను విధుల నుంచి తొలగించాలని కోరారు. ఇందులో ప్రస్తుత ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజుకి ఎలాంటి సంబంధం లేదని, శుక్రవారం డీఎస్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో గబ్బెట బాబు, శిరీష, మునిగాల అరుణ్,చిన్న పెళ్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-పర్వతగిరి

ఎయిడ్స్‌పై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సోమవారం మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో ప్రజలకు ఎయిడ్స్‌పై సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి సహకారంతో దిశ వరంగల్ సమ న్వయంతో ప్రాజెక్టు మేనేజర్ శాంతరాజ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సంద



ర్భంగా వారు మాట్లాడుతూ పల్లెపల్లె గడపగడప ప్రచారం చేపడుతూ, ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తే మేలు జరుగుతుందన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకూడదని, ఎవరైనా వివక్ష చూపితే చట్టం 2017 ప్రకారం వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది అవుట్ రిచ్‌వర్కర్ ప్రవళిక, రాజ్‌కుమార్, సరోజన, యాకయ్య, ప్రసాద్, వెంకన్న, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలి

ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు డీ శ్రీనివాస్

నవతెలంగాణ-వరంగల్



తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంగా పేరును కొనసాగించాలని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు డి శ్రీనివాస్ అన్నారు. వరంగల్ ప్రజావాణిలో సోమవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదకు ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో వినతిపత్రం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగించి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఆర్య వైశ్య మహాసభ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి వంగేటి అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి గార్లపాటి నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి వినతులను పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

ప్రజావాణిలో స్వీకరించిన విన తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా అధికారులను ఆదేశించారు. సోమ వారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఆర్డీవో కష్ణ వేణి, డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్‌రెడ్డి పాల్గొని ప్రజల నుంచి వివిధ సమస్యల పైన వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజా వాణిలో మొత్తం దరఖాస్తులు 149 రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించాలని



అధికారులను ఆదేశించారు.

ధరణిలో నమోదు చేయండి : నాగవెల్లి రాజయ్య (బుచ్చిరెడ్డిపల్లి రైతు)

ధరణిలో రెండున్నర ఎకరాలు నమోదు చేయాలని నాగవల్లి సప్న భర్త రాజయ్య కలెక్టర్ డాక్టర్ సత్య శారదకు ప్రజావాణిలో సోమవారం వినతిపత్రం అందజేశారు.నాగవల్లి రాజయ్య వివరాలు వెల్లడిస్తూ వరంగల్ జిల్లా నర్సంపేట నల్లబెల్లి మండలం బుచ్చిరెడ్డిపల్లి గ్రామం, కన్నారావుపేట శివారులో తన భార్య నాగవల్లి స్వప్న పేరిట 3.5 ఎకరాలు పట్టభూమీ ఉంది, ప్రభుత్వం నుండి బ్యాంకు రుణం తీసుకున్నామని, కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధరణినీ ఏర్పాటు చేయడంతో ఎకరం భూమి మాత్రమే ధరణిలో నమోదయింది. మిగతా రెండున్నర ఎకరాలు ధరణిలో నమోదు కాలేదు పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చిన ఇప్పటివరకు ధరణిలో నమోదవడం లేదు. ఇప్పటికైనా ధరణిలో మిగతా భూమిని నమోదు చేయాలని కోరారు.

భవన నిర్మాణ కార్మికుల హక్కులను హరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

భవన నిర్మాణ కార్మికుల హక్కులకై ఛలో కలెక్టరేట్ ధర్నా, ర్యాలీ కార్యక్రమం విజయవంతం

నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల సమాఖ్య (టాక్స్) ఆధ్వర్యంలో ఏకశిలా పార్కు వద్ద ధర్నా, వరంగల్ కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వరంగల్ జిల్లా కలెక్టర్ శారదదేవిని కలసి కార్మికులకు జరుగుతున్న ఇబ్బందుల పట్ల వినతిపత్రం అందజేశారు. తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల సమాఖ్య (టాక్స్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొని కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల హక్కులను హరించి వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రైవేట్



ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించడం సరైనది కాదని అన్నారు. వరంగల్ మహానగరంలో దాదాపుగా 20లేబర్ అడ్డలు ఉన్నాయని, అక్కడికి వివిధ గ్రామాల నుండి వివిధ డివిజన్లో నుండి వేలాదిమంది కార్మికులు రోజువారి పని కోసం వచ్చి పోతుంటారు. ఆ లేబర్ అడ్డాల దగ్గర కనీస సౌక ర్యాలు లేక కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మహిళ కార్మికులకు టాయిలెట్స్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇదేగాక భవన నిర్మాణ అడ్డాల వద్ద షెల్టర్స్ లేక కార్మికులందరూ ఇబ్బందులకు గురవుతున్నారు. లేబర్ అడ్డాల వద్ద శాశ్వతంగా ఉండేటట్లు మరుగు దొడ్ల సౌకర్యం కల్పించాలని కోరారు. కాంట్రాక్టర్లు స్థానిక కార్మికులకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రెండో ప్రాధాన్యత వలస కార్మికులకు ఇవ్వాలన్నారు. భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు ద్వారా అమలు చేస్తున్న పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వాలనే ప్రతిపాదనను ప్రభుత్వం విరమించుకొని పాత లేబర్ ఆఫీస్ వారికే ప్రభుత్వం వారు ఇచ్చేటట్టు చేయాలని కోరారు. ప్రమాద బీమా కింద కార్మికుడు చనిపోతే ఆరు లక్షల ముప్పై వేలు ఉన్న దానిని ప్రభుత్వం కుదించి రూ. 5లక్షలకే ఇస్తున్నారు.ప్రమాద బీమా పాత పద్ధతులనే రూ 6.30 లక్షల ఇవ్వాలన్నారు. సహజ మరణానికి 1.30లక్షలు, శాశ్వత అంగవైకాల్యానికి రూ.5లక్షల ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేకల మొగిలి, గజ్జ చందు, ఎండీ యాకుబ్ పాషా, జక్కుల మల్లేష్, అశోక్, వంగరి రాజు, నాయిని లక్ష్మీసదురం గట్టమ్మా, పేర్ల సరిత, పూలమ్మ, ఆడుపా వీరా స్వామి, కలకోట్ల లత పాల్గొన్నారు.

ఉత్తమ సైంటిఫిక్ ఆస్ట్రాలజర్‌గా శ్రవణ్‌శాస్త్రి

నవతెలంగాణ- నెక్కొండ

నెక్కొండకు చెందిన ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత బూర్గుపల్లి శ్రవణ్‌శాస్త్రికి హిందూ దేవాలయాలు, అధ్యాత్మిక జ్యోతిష్యుల సమ్మేళనంలో బెస్ట్ సైంటిఫిక్ ఆస్ట్రాలజర్ అవార్డు ప్రదానం చేశారు. తమిళనాడులోని తిరువన్నామలైలో ఆదివారం ఇంటర్నేషనల్ హిందూ టెంపుల్స్, స్పిరిచువల్ ఆస్ట్రాలజర్స్ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన సమ్మేళనానికి వరంగల్ జిల్లా నెక్కొండకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు, జ్యోతిష వాస్తు బ్రహ్మ శ్రావణ్ శాస్త్రికి ఆహ్వానం అంద గా సమ్మేళనానికి ఆయన హాజరయ్యారు. స్పిరిచువల్ ఆస్ట్రాలజర్స్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ విశ్వనాథన్ ఆధ్వర్యంలో జరిగిన సమ్మేళనంలో అరుణాచలక్షేత్ర ఆధ్యాత్మిక గురువు ఆనందలింగేశ్వరస్వామి,



తెలంగాణ పురోహిత అర్చక సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ కష్ణమూర్తితో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు గౌరవ అతి థులుగా హాజరయ్యారు. ఆధ్యాత్మిక ,వేద జ్యోతిష, వాస్తు రంగాలలో నిష్ణాతులై లబ్ద ప్రతిష్టు లుగా పేరొందిన పలువురు ప్రముఖులను సత్కరించగా అదే వేదికపై వేద జ్యోతిషంలో రెండు దశాబ్దాలుగా సేవలందిస్తున్న శ్రవణ్ శాస్త్రికి అరుదైన గౌరవం అవకాశం దక్కింది. 'గ్రహ దోషాలు-,అధ్యాత్మిక పరిష్కారాలు' అనే అంశంపై పరిశీలనాత్మక పత్రం సమర్పించి ప్రసంగించేందుకు అవకాశం ఇవ్వడంతో పాటు బెస్ట్ సైంటిఫిక్ ఆస్ట్రాలజర్ అవార్డుతో సత్కరించారు. నెక్కొండ మండలం అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న శ్రవణ్ సోమవారం స్థానిక పాత్రికేయులతో మాట్లాడుతూ తమిళనాడులో జరిగిన ఆధ్యాత్మిక జ్యోతిష్యుల సమ్మేళనంలో తనకు లభించిన గుర్తింపు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు.బెస్ట్ సైంటిఫిక్ ఆస్ట్రాలజర్‌గా తనకు లభించిన అవార్డు తనపై బాధ్యత మరింత పెంచిందని అన్నారు. జ్యోతిష వాస్తు రంగంలో తనను ప్రోత్సహిస్తున్న గురువులకు కృతజ్ఞతలు తెలిపారు.

పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

వర్ధన్నపేట ఎంపీడీవో వెంకటరమణ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ చూపి స్వచ్ఛతా హి సేవ-24 కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని వర్ధన్నపేట ఎంపీడీవో వెంకటరమణ తెలిపారు. మండల కేంద్రంలో సోమవారం మండలంలోని అన్ని గ్రామైక్య సంఘాల ప్రతినిధులకు వివోఏలకు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా ఏడో రోజు సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు పాటల పోటీలను ఏర్పాటుచేసి అత్యంత ప్రతిభ కనబరిచిన ఎస్విఈపి



సీఆర్పీ మహబూబా, అరుణ స్వరూప శోభ మొదలగు మహిళలను శాలువలతో ఘనంగా సన్మా నించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి మహిళ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వారం రోజుల పాటు నిర్వహించే పక్షోత్సవాలలో ప్రతి ఒక్కరూ విధిగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో వర్ధన్నపేట సెర్ప్ ఏపీఎం వేణు, మండల సమైక్య అధ్యక్షురాలు అరుణ, సీసీలు గోలి కొమురయ్య, రమేష్, అనిల్, స్వామి, ఇల్లంద పంచాయతీ కార్యదర్శి రామారావు, ఎస్విఈపి సీఆర్పీలు కవిత, మహబూబా, ఎమ్మెస్ అకౌంటెంట్ రేవతి, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది. వివిధ గ్రామాల వివో అధ్యక్షులు వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలి

నవతెలంగాణ-గోవిందరావుపేట

ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసిన ప్రారంభ రోజులలో చెప్పిన విధంగా ప్రభుత్వ పాఠశాలలను పటిష్ట పరిచే దిశలో చర్యలు చేప డుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించి, విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని ఎస్‌టియు ములుగు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శిరుప సతీష్ కుమార్, ఏళ్ల మధుసూదన్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండలంలో



రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు ప్రక్రియను మండల అధ్యక్షుడు బానోతు విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథులుగా అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఉంటేనే తల్లిదండ్రులు పిల్లల్ని పంపించే ఆలోచన చేస్తారు. కనుక ఇటీవల రాష్ట్ర అధికారులు విడుదల చేసిన హేతువద్దీకరణ ఉత్తర్వులను ఉపసంహరించుకొని ముఖ్యమంత్రి మాటలను ఆచరణలో పెట్టే విధంగా విద్యాశాఖ అధికారులు కార్యాచరణ రూపొందించాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి, తాడ్వాయి మండల అధ్యక్షుడు కందికరాజు తదితరులు పాల్గొన్నారు.

బెస్ట్ ప్రొఫెషనల్ ట్రైనర్‌గా 'సిరికొండ'

నవతెలంగాణ-ఖానాపురం

సమాజంలో ఉన్న అన్ని రుగ్మతలను రూపు మాపటానికి పాఠశాల దశలోనే విద్యార్థులకు కావలసిన అన్ని నైపుణ్యాలను అందించటంతో పాటు పోటీ ప్రపంచంలో ఒత్తిడిని జయించటం కోసం భూపాలపల్లిలో ఆఫ్‌లైన్‌లో జరిగిన ట్రెనింగ్‌కి హాజరయ్యి విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకొని బెస్ట్ ప్రొఫెషనల్ ట్రైనర్‌గా ధర్మరావుపేట గ్రామానికి చెందిన గురుకుల ఉపాధ్యాయుడు సిరికొండ అనిల్‌కుమార్‌ని గుర్తించి సర్టిఫికెట్ సర్టిఫికెట్ అందించినట్లు వారు తెలిపారు. ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన పబ్లిక్ స్పీకింగ్ కోచ్ గంప నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 25 రోజుల ఆన్లైన్ ద్వారా, ఆఫ్లైన్ ద్వారా ట్రెనింగ్ నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు. పాఠశాలలో చదువుకునే విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో చదువుకునేలా చూసుకోవాలని అన్నారు. ఒత్తిడిని జయించి



విద్యార్థుల ఆరోగ్యం పట్ల పూర్తి అవగాహన కల్పించి దోహదపడతామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల విద్యార్థులు లక్ష్యంగా ఇంపాక్ట్ మోటివేషనల్ ట్రైనర్‌గా, పబ్లిక్ స్పీకర్‌గా తనవంతు పాత్రను పోషిస్తానని ఆయన తెలిపారు.

దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

నవతెలంగాణ-ములుగు

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమా వేశ మందిరంలో ప్రజా వాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ఆర్డీఓ కే.



సత్యపాల్‌రెడ్డితో కలసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి, ప్రజాదర్బార్‌కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయొద్దనిసూచించారు. ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దష్టి సారిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు. వారం వారం వస్తున్న దరఖాస్తులపై ప్రత్యేక దష్టి సారించాలని సూచించారు.పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దష్టి సారించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డీఎంఅండ్ హెచ్ఓ అప్పయ్య, డీసీఓ సర్దార్‌సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, డీఈఓ పాణిని, సీపీఓ ప్రకాష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు పోషన్నకు ప్రతిభా పురస్కారం

నవతెలంగాణ-ములుగు

శాలివాహన చారిటబుల్ ట్రస్ట్ -తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుండి 62 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి సుందరయ్య విజ్ఞాన కేంద్రం- హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి విశిష్ట ప్రతిభా పురస్కార్ అవార్డు-2024 లతో ఘనంగా సత్కరించారు. ఇందులో తెలంగాణ రాష్ట్రం నుంచి ములుగు జిల్లా కొత్తపల్లిలోని కొత్తపల్లి పోషన్న స్కూల్ అసిస్టెంట్ ఆంగ్లం,



రాజుపేట హైస్కూల్, మంగపేట మండలం ఉపాధ్యాయుడిని కూడా సత్కరించారు. ట్రస్ట్ చైర్మన్ ఇటీకాల వీరయ్య, లక్ష్మిరాజం, మాజీ తెలంగాణ డీజీపీ పూర్ణ చందర్‌రావు, రిటైర్డ్ ప్రొఫెసర్ చంద్రమౌళి, కళారత్న రాజకుమార్ ఒడయర్, సిరిసిల్ల డిఈఓ ఎలిమినేటి రమేష్, చాతరాసి రాజు పాల్గొని ఉత్తమ గురువులను ఘనంగా సత్కరించారు. సన్మానం అనంతరం ఉపాధ్యాయులు పోషన్న మాట్లాడుతూ నేను ప్రాథమిక పాఠశాలలో గడిచిన 22ఏండ్ల నుండి విద్యార్థులలో విద్యా సంబంధించిన విషయాలు మాత్రమే కాకుండా అనేక నైపుణ్యాభివద్ధి కార్యక్రమాలైన ఆటలు, పాటలు, డ్యాన్సులు, నాటికలు, ఏకపాత్రాభినయాలు నిర్వహించడం వంటి సమగ్ర వికాసం చెందే కార్యక్రమాలు చేసేవాడినన్నారు. తనను ఘనంగా సన్మానించిన శాలివాహన ట్రస్టుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

తక్షణమే సర్వీస్ ప్రొడక్షన్ కల్పించాలి

మ్యూచువల్ ఫోరం శాఖ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్

నవతెలంగాణ-ములుగు

తెలంగాణ రాష్ట్రంలో గత 2022 మార్చి నుండి జూలై మాసంలో జరిపిన మ్యూచువల్(పరస్పర) ఉమ్మడి జిల్లాలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యా యులకు తక్షణమే సర్వీస్ ప్రొడక్షన్ కల్పించాలని మ్యూచువల్ ములుగు జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలో వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2022 మార్చి నుండి జూలై వరకు చేసిన ఉమ్మడి జిల్లాలో పరస్పర, మ్యూచువల్ బదిలీల్లో ఉపాధ్యాయులకు ఆశలు చూపించి అడియాసలు చేసిన పాపం తగిలిందన్నారు.



ప్రస్తుత ప్రభుత్వం పేరు ప్రజాపాలన ప్రభుత్వం దయచేసి ఉమ్మడి జిల్లాలో పరస్పర బదిలీల్లో వెళ్లిన ఉపాధ్యాయులకు సర్వీస్ ప్రొటెక్షన్ కల్పించాలని, పాఠశాలలో కనీసం ప్రోటోకాల్స్ పాటించాలని గడ్డం శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి జన్ను అనిల్‌కుమార్, ఉపాధ్యక్షులు మాచర్ల బిక్షపతి, కోశాధికారి కొమరం నాగభూషణం, జిల్లా కార్యదర్శులు రాజశేఖర్, లక్ష్మణ్, రాజబాబు, అంబేద్కర్,మల్లం నరేష్, జమీల్, నాగరాజ్ పాల్గొన్నారు.

ఎస్జిఎఫ్ఐ సెక్రెటరీగా 'బలుగూరి' ఎన్నిక

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సోమవారం పాఠశాల విద్య బాల బాలికలకు జిల్లా ఆటల నిర్వాహక కార్యదర్శిగా 2024-26 కాలానికి గాను వెంకటాపూర్ జెడ్పీహెచ్ఎస్ పీడీ బలుగూరి వేణు ఎన్నిక య్యారు. ములుగు జిల్లా బాల బాలికలకు 2024-26కి నూతన జిల్లా ఆటల నిర్వాహక కార్య దర్శిగా జిల్లాలోని వ్యా యామ ఉపాధ్యాయులు వంద మంది ఏకగ్రీవంగా తీర్మానం చేసి బలుగూరి వేణు ఎన్నుకున్నారు. ఆయన ఎన్నికను జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు ఏకగ్రీవంగా



తీర్మానించారు. కార్యదర్శిగా ఎన్నికైన వేణు మాట్లాడుతూ నాపై విశ్వాసంతో ఎన్నికకు సహకరించిన జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులకు, జిల్లా విద్యాధికారి పాణినిలకు కతజ్ఞతలు తెలిపారు.

ధ్వంసమైన గొల్లాల గుడిని సందర్శించిన బీజేపీ నాయకులు

నవతెలంగాణ-ములుగు

రామప్ప దేవాలయ పరిసరాలలోని దుండగులు ధ్వంసం చేసిన గొల్లాల గుడిని బీజేపీ జిల్లా ఎండోమెంట్ ఇంచార్జి కన్వీనర్ గంగ శెట్టి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో సోమ వారం బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం, గ్రామ స్తులతో కలిసి సంద ర్శించారు. ఈ సంద ర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరి కొండ



బలరాం మాట్లా డుతూ గొల్లాల గుడి మండపంలోని పై కప్పును తీసి దుండగులు లోపలికి ప్రవేశించి లోపలి శివలింగాన్ని పెకిలించడం దారుణమన్నారు.పోలీసులు వెంటనే దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు. ఆలయానికి వాచ్‌మెన్‌లను నియమించి ఆలయాన్ని రక్షించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ ఉపాధ్యక్షులు జినుకల. కష్ణాకర్‌రావు, దొంతిరెడ్డి రవిరెడ్డి, భూక్యా జవహర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నాగరాజు, ఆలయ పరిరక్షణ సమితి కన్వీనర్ వెంకటమోహన్‌రావు, నర్సింగరావు, కొత్త వీరాస్వామి, రెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్-ములుగు
మంగళవారం సెప్టెంబర్ 24, 2024 | www.navatelangana.com

ప్రమాదాల నివారణ కోసం డ్రైవర్లకు అవగాహన

నవతెలంగాణ-గోవిందరావుపేట

రహదారి ప్రమాదాల నివారణకై వాహనాల డ్రైవర్లకు యాజమాన్యానికి సోమవారం అవగాహన కల్పించినట్లు పసర ఎస్ ఐ కమలాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ కమలాకర్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో గల ఆటోల యజమానులతో మరియు డ్రైవర్లతో సమావేశం ఏర్పాటు చేసి ప్రతి ఆటోకి ఒక నంబర్ ఇచ్చినట్టు తెలిపారు. మొత్తం మండలంలో ఉన్న 140ఆటోలకు, 22టాటా మేజిక్లకు ముందు భాగంలో, వెనుక భాగంలో ఏర్పాటు చేసుకునేలా స్టిక్కర్స్ పస్రా పోలీస్ స్టేషన్ తరఫున ఇచ్చినట్టు చెప్పారు. ట్రాఫిక్ నియమాలను పాటించాలి అన్నారు. నిబంధనలో అతిక్రమిస్తే చట్టరీత్యా చర్య తప్పదని హెచ్చరించారు.



బదిలీలు పారదర్శకంగా చేపట్టాలి

నవతెలంగాణ-ఏటూరు నాగారం (ఐటీడీఏ)

ఐటీడీఏ పరిధిలోని ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు పారదర్శకంగా చేపట్టాలని, బదిలీలో జరిగిన అవకతవకలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ(ట్రైబల్ వెల్ఫేర్)పాడియా గంగ, మడే నాగేశ్వర్‌రావు, పొదెం కష్ణప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో ఏపీఓ బీమ్‌రావుకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఉపాధ్యాయుల సమస్యలు, పదోన్నతులు, కౌన్సిలింగ్‌లో జరిగిన ఆటుపోటులను సరిచేయాలన్నారు. ఈ నెల 28వ తేదీన ఐటీడీఏ ఎదుట మహాధర్నా చేపడుతామని ధర్నా నోటీసును అందజేశారు. కార్యక్రమంలో గొప్ప సమ్మారావు, పొడెం సమ్మయ్య, అజ్మీర రాజు, మహిపతి సంతోష్, ఈసం రమేష్, సతీష్, రమేష్, రవి, శ్రీనివాస్, సమ్మయ్య, రామయ్య, రాము పాల్గొన్నారు.



కాలేజీ విద్యార్థులకు హెచ్ఐవీపై అవగాహన

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోనీ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం వైఆర్‌జీ కేర్ లింక్ వర్కర్ సంస్థ లింక్ వర్కర్ తప్పెట్ల కిషన్ ములుగు ఏరియా ఆసుపత్రి ఐసిటిసి కౌన్సిలర్ కుమార్ సింగ్ ఫస్ట్ ఇయర్ సెకండ్ ఇయర్ పిల్లలకి హెచ్ఐవి ఎయిడ్స్ మీద అవగాహన కల్పించడం జరిగింది. హెచ్ఐవి ఎయిడ్స్ నాలుగు మార్గాల ద్వారానే వస్తుందని,సురక్షితం కానీ లైంగిక సంబంధాల వల్ల, కలుషితమైన సూదులు ఇంజక్షన్ల ద్వారా, పరీక్షించని రక్త మార్పిడి వల్ల, హెచ్ఐవి తల్లి నుండి పుట్టబోయే బిడ్డకి ఈ నాలుగు మార్గాల ద్వారానే వస్తుందని తెలిపారు.

ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కారించాలి

బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్

ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్క రించాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రదాన కార్యాలయం సమావేశ మందిరంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్ 23,హెల్త్, సానిటేషన్ 06, ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ) 05,టౌన్ ప్లానింగ్ 43, ఎలక్ట్రికల్ 02 లను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు ప్రవీణ్, చంద్రరాజయ్య, సిఎంహెచ్ఓ డాక్టర్ రాజేశ్, బయలజిస్ట్ మాధవరెడ్డి, హెచ్ఓ రమేష్, డిఎఫ్ఓ శంకర్ లింగం, టీసీఆర్ఓ కోలా రాజేష్ కుమార్‌గౌడ్, డీసీపీ రవీంద్ర, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, టిఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

అన్నదానం కోసం 100 స్టీల్ ప్లేట్ల వితరణ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలోని ప్రధాన దేవాలయంలో ప్రతి శనివారం నిర్వహించే అన్నదాన కార్యక్రమానికిగాను సోమవారం కీర్తిశేషులు పెదర్ల హనుమంతరావు జ్ఞాపకార్థం ఆయన చిన్న కుమారుడు కర్ణ 100 స్టీల్ భోజనం ప్లేట్లను బహుకరణ చేశారు. కీర్తిశేషులు పెదర్ల హనుమంతరావు జ్ఞాపకార్థం, ఆయన కుటుంబ సభ్యులు, ప్రధాన ఆలయాలు, గోవిందరాజుల స్వామి ఆలయంలో, అర్చకులు సాయి తేజ , అయ్యప్ప స్వామి దేవాలయంలో అర్చకులు మితిలేష్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కీర్తిశేషులు పెదర్ల హనుమంతరావు సతీమణి చిలుకమ్మ చేతుల మీదుగా అయ్యప్ప దేవాలయ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ గాంధీ, గోవిందరాజు స్వామి ఆలయ అధ్యక్షులు మాచినేని



రాజారావుకు ప్లేట్లను బహుకరణ చేశారు. కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, పెదర్ల అంకినీడు, అపర్ణ , రత్నకుమారి, మరియు ఆలయాల కమిటీ సభ్యులు, గూడవల్లి ప్రకాష్, జంపాల సత్యనారాయణ, నర్రా శివాజీ, ఏనుగుల రమేష్, పెందుర్తి శివాజీ గార్లు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఫొటో గ్రాఫర్లకు వినియోగదారులు సహకరించాలి



నేటి నుంచి పెరుగనున్న ఫొటోల ధరలు

విజయవంతమైన ఫొటోగ్రాఫర్ల బంద్

నవతెలంగాణ-పర్వతగిరి

ఫోటో గ్రాఫర్లకు సంబంధించిన ముడి సరుకులు పెరిగిన సందర్భంగా మండల కేంద్రంలో ఫోటో గ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం బంద్ పాటించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు దొనికెన రవి, కార్యదర్శి రాజు, కోశాధికారి నవీన్ మాట్లాడుతూ ఫోటోలకు సంబంధించిన ముడి సరుకులు క్యాట్రిజ్, ప్రింటింగ్, ఇతర వస్తువులకు రేట్లు పెరిగాయని తెలిపారు. ఈ నేపథ్యంలో నేటి (మంగళవారం) నుండి పెరిగిన రేట్లు అమలు కానున్నాయని, వినియోగదారులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఫోటో గ్రాఫర్స్ కమిటీ సభ్యులు గౌస్, ఆనంద్, వీరన్న, రవీందర్, కరుణాకర్ పాల్గొన్నారు.

నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలం అజ్మీర్ మంగ్యతండా శివారులోని నాలుగు ఆవాసలను కలిపి నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం తహసిల్దార్, మండల పరిషత్ కార్యాలయాల్లో గిరిజన తండవాసులు వినతిపత్రాలు అందించారు. మాలోను బీక్యతండా, మూడ్ నర్సింహతండా, బోరింగ్ తండా, గొల్లగూడెం అవాసలోని గిరిజన తండాలనుండి మా గ్రామం అజ్మీరా మంగ్య తండా వెళ్లటకు సుమారు రెండు కిలోమీటర్లు దూరంలో ఉండటంతో పనుల కోసం అక్కడకు వెళ్ళలేక పోతున్నారు. అతపెద్ద ఆవాసలు ఉన్న బిక్య తండా, మూడ్స్ ధర్సింహా తండా, బోరింగుతండా, గొల్లగూడెం కలిపి సుమారుగా 650 మంది జనాభా ఉన్నట్లు చెప్పారు. గిరిజన తండాల ప్రజల సౌకర్యార్థంగా నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటు చేయాలని కోరారు.



కోనాపురంలో వైద్య శిబిరం

నవతెలంగాణ-పర్వతగిరి

జన వికాస ఆధ్వర్యంలో వర్ధన్నపేట 7వ డివిజన్ పరిధిలోని కోనాపురంలో సోమవారం హెల్త్ క్యాంపు నిర్వహించారు. లక్ష్మి నరసింహ హాస్పిటల్ బందం మరియు డాక్టర్ నిక్కత్ (ఎంబీబీఎస్ గైనకాలజిస్ట్) పర్యవేక్షించారు. ఈ వైద్య శిబిరం లో జనవికాస బందం సిపిఎం రాణి, ఎంసి ఫాతిమా, స్వాతి అంగన్వాడి టీచర్ మంజుల, యూత్ సభ్యులు సతీష్,నిఖిల్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



యూత్ ఆధ్వర్యంలో ప్లెక్సీ ఏర్పాటు

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో సోమవారం అంబేద్కర్ యువజన సంఘం యువకులు రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో రాజకీయ లబ్ది కోసం గ్రామంలోని యువతను మద్యానికి,బీర్లు, బిర్యానీలకు అల వాటు చేసి వారి జీవితాలను నాశనం చేయొద్దని యువకులు గ్రామమలోని చౌరస్తా వద్ద ఫ్లెక్స్ లను ఏర్పాటు చేశారు.

బీజేపీ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని అనంతరం, కొంకపాక, ఏనుగల్లు గ్రామాలలో సోమవారం బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే,ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో దేశంలోనే బీజేపీ సభ్యత్వంలో ముందుందని చెప్పారు. గతంలో భారత దేశంలో బీజేపీ సభ్యత్వం 11కోట్లు ఉంటే ఇప్పుడు దేశవ్యాప్తంగా 29 కోట్లకు ఎదగాలని ఏకైక లక్ష్యంతో పార్టీ ముందుకు పోతుందన్నారు. కార్యక్రమంలో మల్లాడి తిరుపతిరెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతంగౌడ్, కొండేటి సత్యం,మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, మండల నాయకులు అర్మావత్ వినోద్ బొట్ల మధు, చీమల బిక్షపతి, చీమల చంద్రయ్య, దొమ్మటి వీరస్వామి పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కార్యదర్శిగా చెన్నయ్య

నవతెలంగాణ-పర్వతగిరి

జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్ధన్నపేట నియోజకవర్గం కార్యదర్శిగా వర్ధన్నపేట మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన మామిండ్ల చెన్నయ్య యాదవ్‌ను వర్ధన్నపేట నియోజకవర్గ కార్యదర్శిగా సోమవారం నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కష్ణయ్య నియమాపకపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 25న రావణ వధ ఉత్సవ కమిటీ సమావేశం

నవతెలంగాణ-ములుగు

అక్టోబర్ 12 న విజయదశమి పర్వదినమును పురస్కరించుకొని రావణ వధ కార్యక్రమం ప్రణాళిక సిద్ధం చేయడం కోసం ఈనెల 25న రావణ వధ ఉత్సవ కమిటీ సమావేశం నిర్వహిస్తున్నట్లు కార్యక్రమాల కన్వీనర్ శివాజీ సోమవారం తెలిపారు. గత23ఏండ్లుగా ఘనంగా నిర్వహింస్తున్నట్టు తెలిపారు. ఈ ఏడాది కూడా ములుగు జిల్లా కేంద్రంలో రావణాసుర వధ కార్యక్రమాన్ని చేపట్టేందుకు బొడ్రాయి ప్రాంగణంలో ఉదయం 11గంటలకు ఉత్సవ కమిటీ ఎన్నుకోవడం జరుగుతుందని శివాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో యువకులు ఔత్సాహికులు ఈ కమిటీలో పాల్గొనాలని కోరారు.

కళా ఉత్సవం సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్

నవతెలంగాణ-భూపలపల్లి టౌన్

కళాత్మక ప్రతిభను వెలికి తీయడం కోసం కళా ఉత్సవ పోటీలను నిర్వహిస్తున్నట్టు జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులలో కళాత్మక ప్రతిభను అన్వేషించడానికి అర్థం చేసుకొని ప్రదర్శించడానికి, విద్యార్థులలో పాఠశాల, జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో సాంస్కృతిక వైవిధ్యాన్ని అర్థం చేసుకోవడానికి, విద్యార్థులలో అవగాహన వ్యాప్తి చేసి భారతదేశం యొక్క గొప్ప సంస్కృతిని సాంప్రదాయాలను అభ్యసనాల పై అవగాహన కల్పించడం కోసం కళా ఉత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ పోటీలలో అన్ని రకాల యాజమాన్యానికి చెందిన పాఠశాలల ప్రభుత్వ , ప్రైవేటు కేజీబీవీ రెసిడెన్షియల్ యాజమాన్యాలు ఇంటర్మీడియట్ స్థాయి వరకు పాల్గొనటానికి అర్హులు అని అన్నారు. ఆరు విభాగాలలో లోకల్ సంగీతం, సంగీత వాయిద్యాల నైపుణ్యం నత్యం, థియేటర్, విజువల్ ఆర్ట్స్, సాంప్రదాయ కథలలో పోటీలు నిర్వహించబడతాయని అన్నారు. ఒక పాఠశాల నుండి ఒక భావన లో ఒక టీం లేదా వ్యక్తిగతంగా మాత్రమే పాల్గొనాలని అన్నారు. మండల స్థాయిలో ఈనెల 27 వరకు నిర్వహించి, ఎంపికైన వారిని జిల్లా స్థాయిలో ఈనెల 28,30 తేదీలలో పోటీలు నిర్వహించబడతాయని అన్నారు. అనంతరం మెదటి, రెండు మూడు స్థానాల్లో ప్రతిభ కనబర్చిన వారిని రాష్ట్ర స్థాయి, ఆ తరువాత జాతీయస్థాయికి పంపించి బహుమతులు అందజేస్తారని అన్నారు.దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ

నవతెలంగాణ-రేగొండ

మండలంలోని పోచంపల్లి గ్రామంలోఇటీవల మరణించిన పాడి మల్లారెడ్డి కుటుంబాన్ని సోమవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి పరామర్శించి మతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకొని ఓదార్చారు. అనంతరం దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్ని,వారి చిత్రపటం వద్ద నివాళులర్పించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట రేగొండ మండల పార్టీ అధ్యక్షులు అంకం రాజేందర్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి,భూపాలపల్లి పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి,పోచంపల్లి మాజీ సర్పంచ్ నల్ల భాస్కర్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు మహేందర్ పాల్గొన్నారు.

25న మండల యాదవ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఈనెల 25న బుధవారం మండలంలో కొయ్యూర్ గ్రామంలోని కమ్యూనిటీ హాల్లో అఖిల భారత యాదవ మహాసభ మండల నూతన కమిటీని భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు మేకల సంపత్ యాదవ్ అధ్యక్షతన నియామకం చేయనున్నట్లుగా మండల యాదవ సంఘం నాయకులు యాధండ్ల రామన్న యాదవ్, బోయిని రాజయ్య యాదవ్ తెలిపారు. సోమవారం కొయ్యూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమానికి అన్ని గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులతోపాటు అధిక సంఖ్యలో యాదవులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాపు యాదవ్,గట్టయ్య యాదవ్, చిన మల్లయ్య యాదవ్,రాజయ్య యాదవ్,శరత్ యాదవ్,శ్రీకాంత్ యాదవ్,శంకర్ పాల్గొన్నారు.

జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆర్థికసాయం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రానికి చెందిన మంథని రాజేందర్ ఇటీవల గుండెపోటుతో చనిపోవడంతో తనపై ఆధారపడిన అతని భార్య ఇద్దరు చిన్న పిల్లలు మరియు వృద్ధులైన అమ్మానాన్నలు ఉన్నారు. రాజేందర్ కులవృత్తి అయిన కటింగ్ షాప్ నడుపుకుంటూ ఇంటిని పోషించుకునే వాడు. అకస్మాత్తుగా గుండెపోటుతో చనిపోగా వారి నిరుపేద కుటుంబ పరిస్థితి దయనీయంగా మారింది. బాధిత కుటుంబాన్ని దీంతో ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి సోమవారం పరామ ర్శించి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రెబల్ రాజేందర్, బంధువులు సంతోష్, బల్ల శ్రావణ్, రామకష్ణ, దడిగెల పవన్, అడ్డూరి కష్ణయ్య, సందీప్, సభ్యులు పాల్గొన్నారు

కోట గుళ్ళ గోశాలకు దాన బస్తాల వితరణ

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళ గోశాల గోమాతలకు వరంగల్ కు చెందిన జన్ను పవన్ కళ్యాణ్, ఎన్నమల్ల తరుణ్లు సోమవారం దాన బస్తాలను అందజేశారు. మొదట స్వామివారికి వారు రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

తెలుగు యూనివర్సిటీ పేరు మార్పు సరికాదు

నవతెలంగాణ-గణపురం

ఇటీవల పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరును మారు స్తూ ప్రభుత్వం తీసుకున్ననిర్ణయం సరైనది కాదని భూపాలపల్లి జిల్లా ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘాల మాజీ అధ్యక్షుడు సూర్యదేవర కార్తీక్ అన్నారు. ముఖ్యమంత్రి, ప్రభుత్వం తమ నిర్ణయం వెనక్కి తీసుకొని పొట్టి శ్రీరాములు పేరునే కొనసాగించాలని, లేదంటే రాష్ట్రం అంతా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

మరోసారి మానవత్వం చాటుకున్న పవన్ కుమార్

నవతెలంగాణ-రేగొండ

మండల కేంద్రానికి చెందిన నామాల పవన్ కుమార్ 11వ సారి రక్త దానం చేసి మరోసారి మానవత్వం చాటుకున్నాడు. హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో మాస్టర్ ఆఫ్ ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తున్న పవన్ కుమార్ తనవంతు సామాజిక సాయంలో ముందుంటాడు. సోమవారం కొండాపూర్ కిమ్స్ హాస్పిటల్లో అత్యవసర పరిస్థితుల్లో చికిత్స పొందుతున్న మహిళకు తన మిత్రుడు ఆకాష్ తో కలిసి రక్తదానం చేశారు. పవన్ కుమార్ స్ఫూర్తితో రక్త దాన కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. పవన్ చేసే సామాజిక కార్యక్రమాలకు బంధుమిత్రుల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ల కొరత ?

మండల వ్యాప్తంగా 38 పోస్టులు ఖాళీలు

ప్రస్తుత బదిలీలతో మోడల్ స్కూల్లో భారీగా ఖాళీలు.

బోధకులు లేక నష్టపోతున్న విద్యార్థులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఖాళీలతో విద్యార్థులకు నష్టం జరు గుతోంది. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా టీచర్ల భర్తీ జరగడం లేదు.బదిలీలు, పదోన్నతులతో మండలం నుంచి దాదాపు 50 మంది వెళ్లిపోగా, మారుమూల ప్రాంతంలో పని చేసేందుకు కొత్తవారు ఆసక్తి చూపడంతో వెనకడుతున్నట్లుగా సమాచారం. గతంలో విద్యార్థులు నష్టపోకుండా విద్యావలంటీర్లను నియమించే వారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో అకాడమిక్ ఇన్ స్ట్రక్టర్లను నియామకం ఇప్పటి వరకు పూర్తికాలేదు. మరోవైపు డీఎస్సీ నియామక ప్రక్రియ సైతం పూర్తికాక పోవడంతో కొత్త టీచర్లు ఎప్పుడు ఉద్యోగాల్లో చేరుతారనే దానిపై స్పష్టత కరువైంది.

మండల వ్యాప్తంగా మొత్తం 35 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. ఇందులో ప్రాథమిక పాఠశాలలు 27,ప్రాథమికోన్నత పాఠశాలలు రెండు,ఉన్నత పాఠశాలలు 5, ఒం మోడల్ స్కూల్, ఒక కస్తూర్బిబా ఆశ్రమ పాఠశాలున్నాయి. 2024- 25 విద్యా సంవత్సరంలో 1856 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. మండలంలో ప్రా థమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులు 126 ఉండగా, ప్రస్తుతం 26 పోస్టులు ఖాళీగా,మోడల్ స్కూల్లో 17 మంది ఉపాధ్యాయ పోస్టులకు 8 ఖాళీగా, కస్తూర్బిబా ఆశ్రమ పాఠశాలలో 13 మందికి 4 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.ఇటీవల బదిలీలు, పదోన్నతులతో చాలామంది స్కూల్ గ్రేడ్ టీచర్లు (ఎస్జీటీ) స్కూల్ అసిస్టెంట్లు(ఎస్ఏ)గా పదోన్నతి పొందారు. ఫలితంగా భారీగా ఖాళీలు ఏర్పడ్డాయి.

మోడల్ స్కూళ్లలో భారీగా ఖాళీలు..

రాష్ట్ర ప్రభుత్వం 2013లో మోడల్ స్కూళ్లను ప్రారంభించగా అప్పటి నుంచి ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులకు బదిలీలు జరగలేదు..11 ఏళ్ల తర్వాత జరిగిన బదిలీలతో ఉపాధ్యాయులు, అధ్యాపకులు దాదాపు మొత్తం మంది ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారు. 14 మంది రెగ్యులర్ ఉపాధ్యాయులు, అధ్యాకులు బదిలీలపై ఇతర ప్రాంతాలకు వెళ్లారు. మొత్తం 17 పోస్టులకు ప్రస్తుతం 8 మంది మాత్రమే ఉన్నారు.



విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఇలా...

పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగు ణంగా టీచర్లను నియమించాలని నిబంధన లు చెబుతున్నాయి. విద్యార్థులు 19లోపు ఒక టీచర్, 20 నుంచి 60 వరకు ఉంటే ఇద్దరు టీచర్లు, 61 నుంచి 30 వరకు ఉంటే ముగ్గు రు. 91 నుంచి 120 వరకు నలుగురు, 121 నుంచి 150 వరకు ఐదుగురు ఎస్జీటీలు, ఒక హెచ్ఎం, 201 నుంచి 240 వ రకు విద్యార్థులు ఉంటే హెచ్ఎం, ఆరుగురు ఎస్జీటీలు, 241 నుంచి 280 వరకు ఉంటే హెచ్ఎం, ఏడుగురు ఎస్జీటీలు, 281 నుంచి 320 వరకు ఎని మిదిమంది ఎస్జీటీలు, ఒకరు హెచ్ఎం, 321 నుంచి 360 వరకు ఉంటే తొమ్మిది మం ది ఎస్జీటీలు, ఒక హెచ్ఎం, 361 నుంచి 400 వరకు విద్యార్థులు ఉంటే పది మంది ఎస్జీటీలు, ఒక హెచ్ఎం ఉండాలి.ఎకనామిక్స్, టీజీటీ తెలుగు, ఇంగ్లిష్, గణితం, సైన్స్ పోస్టులు ఖాళీగా మారాయి. విద్యా సంవత్సరం మధ్యలో బోధకులు వెళ్లిపోవడంతో చదువులపై ప్రభావం చూపుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

బదిలీలతోనే ఖాళీలు...

ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులతో మండలంలో ఖాళీల సంఖ్య పెరిగింది. విద్యార్థులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.విద్యార్థులు ఎక్కువ మంది ఉన్న చోటుకు ఉపాధ్యాయులను సర్దు బాటు చేస్తూ,తాత్కాలిక పద్ధతిలో మోడల్ స్కూల్లో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

టోల్ ఫ్రీ నెంబర్ 1097ను వినియోగించుకోవాలి

కాటారం వైద్యాధికారి డాక్టర్ మౌనిక

నవతెలంగాణ-మహాదేవపూర్



ఆరోగ్య సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్ 1097 ను సద్వినియోగం చేసుకోవాలని అంబటి పెళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇన్చార్జి డాక్టర్, కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మంతెన మౌనిక, మహాదేవపూర్ ఐసిటిసి కౌన్సిలర్ గాదె రమేష్ పిలుపునిచ్చారు. సోమవారం కాటారం మండలం ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం పరిధి మద్దులపల్లి, కాటారం, గంట గూడెం గ్రామాల్లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలతో పాటు హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల అవగాహన కార్యక్రమాలను నిర్వ హించారు. ప్రజలకు రోగాల పట్ల అవగాహన పెంచడం తోపాటు వారికి కావలసిన వైద్య సదుపాయాలను చికిత్సలను అందిస్తున్నామని డాక్టర్ మౌనిక తెలిపారు. ఆరోగ్య శిబిరాలలో సుమారు 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశామన్నారు. అనంతరం డ్రై డే కార్యక్రమాలను నిర్వహించారు. ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చిన్న పిల్లలకు, సీజనల్ వ్యాధులకు సంబం ధించిన విషయాలను సోదాహరణంగా వివరించారు. గర్భిణీలకు, బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు వ్యాప్తి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను ఐసిటిసి కౌన్సిలర్ గాద రమేష్ వివరించారు. ఈ శిబిరాలలో ఎంఎల్హెచ్పి డాక్టర్లు ప్రియాంక, గీత, సిహెచ్ఓ నిర్మల, పీహెచ్ఎన్ అన్నపూర్ణ, ఏఎన్ఎంలు నాగరాణి, సునీత, శ్యామల, హెల్త్ అసిస్టెంట్ లు కాపర్తి రాజు, సమ్మయ్య, ఆశా కార్యకర్తలు పార్వతి, సుజాత, అరుణ, కవిత, సునీత, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని పంగిడిపల్లి గ్రామానికి చెందిన మాచర్ల ఓదెలు గత నెలలో తన సెల్ ఫోను పోగొట్టుకోవడం జరిగింది. కాగా బాధి తుడు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. సిఈఐఆర్ పోర్టల్ ద్వారా పోలీస్ స్టేషన్ లోని టెక్నికల్ టీం సెల్ ఫోన్ లోకేషన్ ద్వారా కనుగొని సుమారు 15 వేల విలువచేసే ఫోన్‌ను సోమవారం బాధితునికి అప్పగించి నట్లు ఎస్సై ప్రసాద్ తెలి పారు. ఈ కార్యక్రమ లో హెడ్ కానిస్టేబుల్ రమేష్, మల్లయ్య, కానిస్టేబుల్ లత, స్వప్న పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి

ఈ నెల 28న జిల్లా కేంద్రంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిం చే మెగా లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని పార లీగల్ వాలంటీర్ మంగళపల్లి శ్రీనివాస్ కోరారు. సోమవారం మండల కేంద్రంలో ప్రజలనుద్దేశించి మాట్లాడారు.రణం కంటే రాజీ మార్గమే మంచిదని రాజీ పడదగిన కేసులు, సివిల్, క్రిమినల్ కేసులు, ఎక్సైజ్,భార్య భర్తల కేసులు యాక్సిడెంట్ కేసుల్లో లోక్ అదా లత్ ద్వారా కాలయాపన కాకుండా సత్వర న్యా యం అందించడం జరుగుతుందన్నారు. ప్రజ లందరు ద్వేష భావాలను వదలి రాజీ మార్గం ద్వారా వెళితే విలువైన సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకొని పెద్ద సంఖ్యలో కేసులు రాజీ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొన్నారు.

రాజీమార్గమే రాజా మార్గం

సిఐ నరేష్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోవాలని భూపాలపల్లి నరేష్ కుమార్ తెలిపారు. గొడవలు పెంచుకోవాలనుకుంటే జీవిత కాలం కొనసాగుతాయని లేదా ఇంతటితో కలిసి ఉంటామనే నిర్ణయానికి వస్తే తక్షణమే సమసిపోతాయి అన్నారు సోమవారం నుండి నుండి ఈ నెల 28 వరకు భూపాలపల్లి కోర్టులో లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని మీ పై కానీ, మీకు తెలిసిన వాళ్ల పై గాని ఏవేని కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులు పూర్తిగా ముగుస్తుందని యాక్సిడెంట్, కొట్టుకున్న, చీటింగ్, కేసులు వివాహ బంధానికి సంబంధించిన కేసులు చిన్నచిన్న దొంగ తనం కేసులు,కరోనా సమయంలో నమోదు అయిన నో మాస్క్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడి ముగించుకోవచ్చని అన్నారు. ఈ అవకాశాన్ని కేసులు ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పెద్దంపేట గ్రామంలో వైద్య శిబిరం



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంబటిపల్లి, పెద్దంపేట గ్రామంలో సోమవారం వైద్యుడు రఘు రామన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. గ్రామం లో వివిధ రకాల సమస్యలతో బాధపడుతున్న వారిని పరీక్షించి, రక్తపోటు, డయాబెటిస్, జ్వరం ఇలాంటి లక్షణాలు ఉన్న వారికి తదితర పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. రెండు రోజులకు మించి జ్వరం వారం రోజులకు మించి దగ్గు ఉంటే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వచ్చి పరీక్షలు చేపించుకొని వైద్యుల సూచనలు పాటించాలని చెప్పారు. ఇంటి పరిసరాలలో నీరు నిలవ కుండా చూసుకోవాలన్నారు. అత్యవసర ఆ రోగ్య సేవలకు 108 వాహన సేవలను వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈ సోనాజీ, హెల్త్ సూపర్వైజర్ ఎండీ మాశూక్ అలీ హెల్త్ అసిస్టెంట్ కె సత్యనారాయణ, శ్రీలత, ఏఎన్ఎంలు సమ్మక్క, నిర్మల ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు



నవతెలంగాణ-మహదేవపూర్

జిల్లా వైద్య ఆరోగ్యశాఖధికారి డాక్టర్ మధుసూదన్ ఆదేశాలతో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి ఆధ్వర్యంలో మహాదేవపూర్ మండలంలోని ఎడపల్లి గ్రామంలో, అలాగే ఎస్సీ, ఎస్టీ బాలుర, బాలికల హాస్టల్ లలో దోమల నివారణ చర్యలు సోమవారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుస్మిత, సబ్ యూనిట్ ఆఫీసర్ రమేష్, ఎపిడమిక్ టీం మెంబెర్స్ పరమేశ్వర్, సతీష్, గోపి, హెల్త్ అసిస్టెంట్ అడప రాజరమణయ్య, ఆశ వర్కర్ మల్లేశ్వరి, రుద్ర, కాంటిజెంట్ వర్కర్ మక్బుల్ తదితరులు పాల్గొన్నారు.

ఆకుకూరలతో మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలంలోని జూకల్ ఉన్నత పాఠశాలలో కిషన్ కార్డెన్ లో ఆకు కూరలతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని పాఠశాల ప్రధానో పాధ్యాయులు గిరగాని కష్ణ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలో పదవ తరగతి విద్యాభ్యాసం అభ్యసిస్తున్న అంబీర శశివర్ధన్ కిచెన్ గార్డెన్‌కు విత్తనాలు దానం చేశారని తెలిపారు.డ అవి క్రమక్రమంగా పెరిగి మధ్యాహ్న భోజనానికి నేడు ఉపయోగపడుతున్నాయని చెప్పారు. కిచెన్ గార్డెన్లను విద్యార్థుల, ఉపాధ్యాయుల, మధ్యాహ్న భోజన కార్మికుల, సహకారంతో విస్తరిస్తా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికురాళ్ళు ఓదెల స్వరూప, మోలుగురి సరోజన, ఆఫీస్ అపార్ట్మెంట్ తూముల ప్రసాద్ పాల్గొన్నారు.



ఉరి వేసుకున వ్యక్తి ఆత్మహత్య: ఎస్సై ఉపేందర్

నవతెలంగాణ-తొర్రూరు

ఇంటి ముందు ఉన్న చెట్టుకు ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన తొర్రూరు పట్టణ కేంద్రంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం తొర్రూరు మండల కేంద్రానికి చెందిన మంగళపల్లి యాకయ్య(45) పాతర్లపాడుకు చెందిన మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఈ విషయం తెలిసి సదరు మంగళపల్లి యాకయ్యను 23.09.2024న పెద్ద మనుషులతో పిలిపించి మాట్లాడదామని అనడంతో భయంతో ఆదివారం రాత్రి 22.09.2024 ఆయన ఇంటి ముందు ఉన్న చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ ఉపేందర్ తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో... కొనసాగుతున్న

పోషణ్ అభియాన్ కార్యక్రమం







నవతెలంగాణ-మల్హర్‌రావు

పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా మండలంలో పోషన్ అభియాన్ కార్యక్రమం కొనసా గుతోంది. సోమవారం కొండంపేట, కేశారంపల్లి గ్రామాల్లో అంగన్‌వాడీ టీచర్లు ఇప్ప సరితా,అక్కల స్వర్ణలత, ఎన్ కల్యాణి ఆధ్వర్యంలో అంగన్ వాడి కేంద్రాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా టీచర్లు మాట్లాడారు. తల్లులకు, పిల్లల పోషణ, గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రతి గర్భిణీ స్త్రీ అంగన్‌వాడీ కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్న ప్రాసన, మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. అనంతరం పోషణ మాసంపై ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. వైద్య సిబ్బంది, ఆయాలు పాల్గొన్నారు.

గణపురం : అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ లోపంతో ఉన్న పిల్లలకు బాలామతం అందించాలని ఐసీ డీఎస్ సూపర్వైజర్ లక్ష్మీ అన్నారు. సోమవారం మం డలంలోని ధర్మరావుపేట గ్రామంలో మాసోత్స వాలలో భాగంగా ధర్మరావుపేట అంగన్‌వాడీ కేంద్రంలో కా ర్య క్రమాన్ని ఏర్పాటు చేసి ఆమె మాట్లా డారు. పోషణ లోపంతో ఉన్న పిల్లలకు అవసర మైన సలహాలు సూ చనలు ఇచ్చారు. అనంతరం చె ల్పూరు ప్రాథమిక ఆ రోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ స్వాతి, డాక్టర్ గౌతమ్ ఆధ్వర్యంలో పిల్లలకు స్క్రీనింగ్ చేసి పోషకాషర లోపం లేకుండా ఎలాంటి ఆహారం తనుకోవాలో వివరించారు. పంచాయతీ కార్యదర్శి షఫీ, ఏఎన్ఎం కళావతి, ప్రసన్న, ఆశాలు అమల, కల్పన, మమత, సరిత పాల్గొన్నారు.

ఆరోగ్యవంతంగా తయారు చేయాలి

భూపాలపల్లి టౌన్ : అంగన్‌వాడీ పిల్లలను ఆరోగ్యవంతంగా తయారు చేయాలని ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్మెంట్ సర్వీస్ సూపర్వైజర్ అరుణ అన్నారు. సోమవారం భూపాలపల్లి మండలం లోని లచ్చిరాం తండా అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాస ఉత్స వాలు నిర్వహించారు. అరుణ పాల్గొని మాట్లాడుతూ పుట్టిన బిడ్డ నుండి ఐదు సం వత్సరాల పిల్లలందరూ ప్రతి నెల పిల్లల బరువులు ఎత్తులు తీసుకొని పోషణను నమోదు చేయాలని అన్నారు. సమస్యలున్న పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేయించాలన్నారు. తక్కువ బరువు ఉంటే ఎన్ ఆర్‌సికి రెఫర్ చేయాలని అన్నారు. ఏవైనా ఆరోగ్య సమస్య ఉంటే గుర్తించి ఆరోగ్యవం తంగా తయారు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో లచ్చిరాం తండా అంగన్‌వాడీ టీచర్ గుగులోత్ విజయలక్ష్మి, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్రీయ దక్పథాన్ని అలవర్చుకోవాలి : సీఐ రవికుఆర్

నవతెలంగాణ-గార్ల

విద్యార్థులు పాఠశాల దశ నుండే మూడు నమ్మకాల కు దూరం గా ఉంటూ శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచుకోవాలని గార్ల-బయ్యారం సీఐ రవికుమార్ అన్నారు. మండల కేంద్రం లోని గిరిజన ఆశ్రమ పాఠశాల లో పోలీసు శాఖ అధ్వర్యంలో సోమవారం మూఢనమ్మకాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడారు. కొంత మంది విద్యార్థుల తల్లిదండ్రులు చదువు లేకపోవడంతో ఇంక మూఢ నమ్మకాల అజ్ఞానం ఉంటుందని విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి తల్లిదండ్రులు, సమాజం, ప్రజలలో చైతన్యం కలిగించాలని చెప్పారు.యువత గుట్కా, గంజాయి లాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనారోగ్య సమస్యల పట్ల బాలికలు సమగ్ర అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం జాగృతి పోలీస్ కళా బృందం చే మూఢ నమ్మకాల పై సంస్కృత కళారూపాలు ప్రదర్శించారు. ఎస్సై జీనత్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో షీ టిం,యాంటి ఉమెన్ ట్రాప్ కింగ్ టీం,భరోసా టీం,కళా బందం సభ్యులు,హస్టల్ వార్డెన్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
10
మహబూబాబాద్
మంగళవారం సెప్టెంబర్ 24, 2024 www.navatelangana.com

ఎస్‌జీఎఫ్‌ఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు
26న క్రీడాకారుల ఎంపిక



నవతెలంగాణ-పెద్దవంగర:
ఎస్‌జీఎఫ్ మండల స్థాయి పాఠశాలల క్రీడా ఎంపికలు ఈ నెల 26 నిర్వహించినట్లు ఎంఎస్‌ఓ బుధారపు శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ కంచర్ల ప్రభాకర్‌లు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఈ ఎంపిక పోటీలు జరుగనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈసందర్భంగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ అండర్-14, 17 బాల బాలికలకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈపోటీల్లో ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు పాల్గొనవచ్చునని చెప్పారు. ఈకార్యక్రమంలో అవుతాపురం ఫిజికల్ డైరెక్టర్ సురేందర్, ఉపాధ్యాయులు రాజలింగం, కరుణాకర్, శ్రీధర్, కవి రాజు తదితరులు పాల్గొన్నారు.

వంట నూనెలపై దిగుమతి సుంకాన్ని రద్దు చేయాలి
శంతన్ రామరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు



నవతెలంగాణ-మహబూబాబాద్
వంట నూనెల దిగుమతిపై 32 శాతం సుంకం నిత్యవసర పేదల సరుకు అయిన వంట నూనెల పై దిగుమతి సుంకాన్ని రద్దు చేయాలని అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శంతన్ రామరాజు ఒక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ కొద్దిరోజుల కింద వంట నూనెల దిగుమతి సుంకాన్ని 12శాతం నుండి గరిష్టంగా 32శాతం పెంచడం దారుణమన్నారు. దీంతో కేజీ నూనె ధర రూ.30-40 రూపాయలకు పైగా పెరిగిందన్నారు. ఇదే అదనుగా వ్యాపారులు నిల్వ ఉన్న సరుకును సైతం కొత్తరేటు వేసి అమ్మడంతో సామాన్యులపై ఆర్థిక భారం పడుతోందని వాపోయారు. నిత్యవసర సరకులపై దిగుమతి సుంకాన్ని సవరించాలని డిమాండ్ చేశారు.

కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



నవతెలంగాణ-మహబూబాబాద్
సీఐటీయూ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ సెంటర్‌లో సోమవారం బ్లాక్ డే నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగన్న మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అవలంభించడం జరుగుతుందన్నారు. 44 కార్మిక చట్టాలను, నాలుగు కోడ్‌లను రద్దు చేయాలని, కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. లేనిఎడల రాబోయే రోజుల్లోపెద్ద ఎత్తున కార్మికులను సమీకరించి ఆందోళన పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో భక్తుల వెంకన్న, జనార్ధన్, యాకన్న, వెంకట్, నారాయణ, శ్రీను, హేమ, లాలు, పుల్లయ్య, రాజు, వీరన్న, వెంకన్న, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కార్మికులందరికీ రూ.26 వేల కనీస వేతనం అమలు చేయాలి



నవతెలంగాణ-నెల్లికుదురు
కార్మికుల సమస్యను పరిష్కరించి కార్మికులందరికీ రూ.26 వేల కనీస వేతనాన్ని వెంటనే అమలు చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో కార్మికుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బ్లాక్ డే సోమవారం కార్మికులతో కలిసి నిర్వహించారు. ఈకార్యక్రమంలో పెరుమాండ్ల తిలక్, బొల్లం ఎల్లయ్య, రవి ఐలేష్, శ్రీను, యాకన్న, చాంద్‌పాషా, విజయ, టి.వెంకన్న, మల్లయ్య, బికన్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు మాస్కులు బ్లౌజులు అందజేయాలి
వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-నెల్లికుదురు
పారిశుధ్య కార్మికులకు ప్రతి గ్రామపంచాయతీ నుంచి సంవత్సరానికి ఒకసారి రెండు జతల బట్టలు, మాస్కులు, బ్లౌజులు కొబ్బరి నూనె, బూట్లు సబ్బులు ఇవ్వాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్ అండ్ యూనియన్ మండల కార్యదర్శి బొల్లం ఎల్లయ్య తెలిపారు. మండల కేంద్రంలోని ఎంపీడీవోకు కార్మికులతో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ యూనియన్ కార్మికులు ఎల్తూరి నరసయ్య ఎల్తూరి కృష్ణ హెచ్.వెంకన్న, రామకోటి, రఘు భుక్య బికన్‌లు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో సీఐటీయూ నిరసన



నవతెలంగాణ-బయ్యారం:
బ్లాక్ డే సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో కార్మికుల వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని నల్ల బ్యాడ్జీలతో కేంద్ర ప్రభుత్వం పై నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ వల్లాల వెంకన్న, డిపెంటయ్య, పురుషోత్తం, రవి, రమేష్, రామ్మూర్తి, సిలార్ తదితరులు పాల్గొన్నారు.

జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-మహబూబాబాద్
జ్వరాలలపట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్యశాఖ సబ్ యూనిట్ అధికారి వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. సోమవారం మహబూబాబాద్ లో అంబేద్కర్ నగర్ సబ్ సెంటర్ ఆకుల లక్ష్మయ్య నగర్ కాలనీ యందు నిర్వహించిన మెడికల్ క్యాంపును డ్రైడే ను పరిశీలించి మాట్లాడారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత అవసరమని డ్రైనేజీ లను పరిశీలించి మురుగు నీటిని నిల్వ ఉంచకుండా చూడాలన్నారు

అసంబద్ధమైన ఉత్తర్వులు విరమించుకోవాలి

నవతెలంగాణ-బయ్యారం:
వర్క్ అడ్జస్టెమెంట్ మీద తీసినటువంటి జీవో వెంటనే రద్దు చేయాలని టీఎస్ టీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం.భద్రునాయక్ ప్రభు త్వానికి డిమాండ్ చేశారు. సోమ వారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్జీటీ ఉపాధ్యాయులను మానసిక ఆందోళనలకు గురిచేయడానికి, రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాలను నిర్వీర్యం చేయడానికి అనాలోచిత నిర్ణయం వల్ల తీసిన జీవోగా ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తిలను ఖచ్చితంగా సరి చేసిన తరువాతనే వర్క్ అడ్జస్ట్‌మెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈసమావేశంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదివి లక్ష్యం చేరుకోవాలి



డీఎస్పీ తిరుపతిరావు

నవతెలంగాణ-మహబూబాబాద్
విద్యార్థి దశలో ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ చాలా ముఖ్యమని ఇష్టపడి చదివి లక్ష్యాన్ని చేరుకోవాలని, తల్లిదండ్రుల కలలు నెరవేర్చి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు అన్నారు. సోమవారం మహబూబాబాద్ రూరల్ రెడ్యాల ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్‌లో సామాజిక అంశాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో డీఎస్పీ తిరుపతిరావు మాట్లాడుతూ విద్యార్థులకు నూతన చట్టాల గురించి, సైబర్ క్రైమ్, గంజాయి, తదితర అంశాల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులకు ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి, అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంతా మంచిగా ఉంటుందన్నారు. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావద్దన్నారు. ప్రతిఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని, సామాజిక రుగ్మతల గురించి సెల్‌ఫోన్‌కు ఎంత దూరం ఉంటే అంత మంచిదన్నారు. సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దని, విద్యార్థి దశ చాలా కీలకమైందని, కష్టపడే తత్వం, కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమన్నారు. అనంతరం స్కూల్ విద్యార్థులకు డీఎస్పీ చేతుల మీదుగా వాలీబాల్, క్రికెట్ కిట్స్, క్యారం బోర్డు పంపిణి చేసారు. ఈకార్యక్రమంలో సరవయ్య, ఎస్సై దీపిక, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి విజయలక్ష్మి
ఐసీడీఎస్ వైద్య సిబ్బందికి అవగాహన సదస్సు



నవతెలంగాణ-గూడూరు
ఐదు సంవత్సరాల లోపు పిల్లలపై వైద్య ఆరోగ్యశాఖ. ఐసీడీఎస్ సిబ్బంది ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి పిల్లల్లో పోషకాలను గుర్తించి పోషకాహారం అందించే విధంగా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని గూడూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి విజయలక్ష్మి అన్నారు. సోమవారం మండలంలోని భూపతిపేట రైతు వేదికలో సోమవారం గూడూరు మండలంలోని తీగలవేణి, అయోధ్యపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బందికి, గూడూరు మండలంలోని ఐసీడీఎస్ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా హాజరైన సీడీపీవో విజయలక్ష్మి మాట్లాడుతూ పోషక లోపాల పిల్లలను గుర్తించి ఎప్పటికప్పుడు అవగాహన కల్పించడంలో అంగన్‌వాడీ టీచర్లు, ఐసీడీఎస్ సిబ్బంది సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. ముఖ్యంగా విహెచ్ఎస్ ఎన్‌డి ప్రతి అంగన్‌వాడీ సెంటర్‌లో నిర్వహించాలని ఆదేశిచారు. ఈకార్యక్రమాల్లో తప్పనిసరిగా ఆశా, ఎఎన్ఎం, గ్రామ పంచాయతీ కార్యదర్శి, అంగన్‌వాడీ టీచర్ పాల్గొనాలని, ప్రతి అంగన్‌వాడీ సెంటర్‌లో తప్పనిసరిగా కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. వైద్య ఆరోగ్య సిబ్బంది కూడా ఎప్పటికప్పుడు అంగన్‌వాడీ కేంద్రాలలో వైద్య శిబిరాలు నిర్వహించాలని కోరారు. అనంతరం ఎంపీడీవో వీరస్వామి మాట్లాడుతూ గ్రామాలలో పరిసరాల పరిశుభ్రతపై దృష్టి కేంద్రీకరించి, దోమల నివారణ, పలు వ్యాధుల నివారణ నియంత్రించాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి నీటి నిలువలను, చెత్త చెదారాన్ని తొలగించాలని, దీంతో వ్యాధుల నివారణ దోహద పడుతుందన్నారు. ఈఅవగాహన సదస్సులో ఎంపీఓ సత్యనారాయణ, పోషక అభియాన్ మండల కోఆర్డినేటర్ చైతన్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, పల్లె దావఖాన వైద్యులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న సామాజిక తనిఖీ ప్రజా వేదిక



నవతెలంగాణ- పెద్దవంగర:
మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టిన పనులపై సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో 3వ సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు. 1 ఏప్రిల్ 2023 నుంచి 31 మార్చి 2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వివిధ రకాల పనుల వివరాలను అధికారులు వెల్లడించారు. పది బృందాలతో కూడిన డీఆర్‌పీలు, ఎస్ఆర్‌పీలు, వీఎస్ఏలు గ్రామాల్లో జరిగిన ఉపాధి హామీ పనులను తనిఖీ చేశారు. పనుల్లో జరిగిన అవకతవకల వివరాలను అడిషనల్ పీడీ శాంత కుమారి, ఆదాం, ఎంపీడీవో వేణుమాధవ్‌లు వెల్లడించారు. ఈసందర్భంగా అడిషనల్ పీడీ శాంత కుమారి మాట్లాడుతూ మండలంలోని 20 గ్రామ పంచాయతీల్లో సామాజిక తనిఖీ కొనసాగుతుందని తెలిపారు. బొమ్మకల్, చిన్నవంగర, గంట్లకుంట, ఎల్‌బీ తండా, పోచారం, ఉప్పరగూడెం, వడ్డెకొత్తపల్లి, పెద్దవంగర గ్రామాల్లో తనిఖీ పూర్తి అయ్యిందని, మిగిలిన గ్రామాల్లో నేడు(మంగళవారం) కొనసాగుతుందన్నారు. పలు గ్రామ పంచాయతీల్లో చేపట్టిన పనుల్లో అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. పనుల్లో నిర్లక్ష్యం వహించిన వారికి జరిమానా విధిస్తామని, పూర్తి వివరాలను వెల్లడిస్తామని అధికారులు తెలిపారు. పని కొలతల్లో తేడాలు, మాస్టర్ నిర్వహణ సరిగా లేకపోవడం, రిజిష్టర్ నిర్వహణ సరిగా లేకపోవడం, నాటిన మొక్కలు తక్కువగా ఉండడం వంటి లోపాలను గుర్తించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్టీపీ సాయి జ్ఞానేందర్, ఎస్ఆర్‌పీకుమార్, రమేష్ ఇన్‌ఛార్జ్ ఏపీఓ బిందు, ఏఈ లు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్‌అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

హరిపిరాల విద్యార్థికి జేఎన్‌టీయూ ఫైన్ ఆర్ట్స్ లో సీటు
యూనివర్సిటీ 3వ ర్యాంక్ సాధించిన బోగ సాయికుమార్



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్
మండలంలోని హరిపిరాల గ్రామానికి చెందిన బోగ సాయికుమార్ హైదరాబాద్ జేఎన్‌టీయూ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో యానిమేషన్ విభాగంలో యూనివర్సిటీ మూడవ ర్యాంకు సాధించాడు. సాయికుమార్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ లో 2022లో పదవ తరగతి పూర్తి చేయగా కరుణాపురం గురుకులంలో ఇంటర్మీడియట్ చదివాడు, ఈ సందర్భంగా సోమవారం పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు విద్యార్థి బోగసాయి కుమార్ ను, పాఠశాల డ్రాయింగ్ మాస్టర్ నిమ్మల రవిలను ఘనంగా సన్మానించారు. అనంతరం హెచ్ఎం బి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సాయికుమార్ పాఠశాల స్థాయి నుండే చిత్రలేఖనంలో మంచి ప్రతిభ చూపేవాడని, జాతీయస్థాయి అవార్డు కూడా వచ్చిందన్నారు. డ్రాయింగ్ మాస్టర్ నిమ్మల రవి ప్రోత్సాహంతో ఫైన్ ఆర్ట్స్ లో సీటు పొందినట్లు విద్యార్థి సాయికుమార్ తెలిపారు. అనంతరం నిమ్మల రవి మాట్లాడుతూ గతంలో పాఠశాలలో చదివిన విద్యార్థులు చిన్న వెంకటేష్, తలారి శ్రీకాంత్, సంజయ్‌లు మాస్టర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ చదువుతూ ఉన్నత స్థాయికి ఎదిగినట్లు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు పేయింటింగ్ లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి, సుధాకరా చారి, మధుకర్, రాజేశ్వర్, కుమార్, సంపత్, శంకర్, సంపత్ కుమార్, రవీందర్, తస్లీమా సుల్తానా, మహేందర్, చంద్రప్రకాష్, ఆంజనేయులు, రాజు , విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మానవజాతి మనుగడకు ప్లాస్టిక్ పెను ప్రమాదం
ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి



నవతెలంగాణ-తొర్రూరు
మానవజాతి మనుగడకు పెను ప్రమాదంగా పరిణమించిన ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలో ప్లాస్టిక్ వినియోగం తో కలిగే అనర్థాలపై అవగాహనా ర్యాలీని నిర్వహించారు. కళాశాల నుండి స్థానిక బస్టాండ్ సెంటర్ వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్‌ను సేకరించారు. ప్లాస్టిక్ వినియోగంతో తలెత్తే అనర్థాలపై అవగాహన కల్పించారు. అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలకు జలాభిషేకం చేసి, పూలమాలలు వేసి పరిసరాల పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బరిగెల నారాయణ, అధ్యాపకులు సువర్ణ, అన్నపూర్ణ , ఉప్పలయ్య, నరసయ్య, శివరామకృష్ణ, మల్లయ్య , అనిత, రాంబ్రహ్మచారి, విద్యార్థులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా పై నియంత్రణ అవసరం
సీఐ రవికుమార్

నవతెలంగాణ-బయ్యారం:
వాట్సాప్ సోషల్ మీడియాపై నియంత్రణ అవసరమని సీఐ రవి కుమార్ అన్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై తిరుపతి ఆధ్వర్యంలో వాట్సాప్ అడ్మిన్ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాట్సాప్, టెలిగ్రామ్, ట్విట్టర్, ఇన్‌స్టా, ఫేస్ బుక్‌లలో ఎలాంటి రాజకీయ పార్టీలపై, వ్యక్తుల పై రెచ్చగొట్టే విధంగా పోస్టులు చేయకూడదన్నారు. మతపరమైన, దురుద్దేశంతో కూడిన పోస్టులు పెడితే అడ్మిన్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈసమావేశంలో మండలంలోని వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





భీముని పాదంలో.. సినిమా షూటింగ్..

నవతెలంగాణ-గూడూరు
మండలంలోని సీతానాగారం గ్రామపంచాయతీ పరిధిలోని భీముని పాదం వద్ద గ్యాణిధర్ సినిమా షూటింగ్ సోమవారం మాజీ ఎంపీపీ, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. వెంకన్న క్లాప్ కొట్టి ప్రారంభించారు. తదుపరి భీముని పాదం సమీపంలో షూటింగ్ కొనసాగింది.

మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ..
75 కేజీల బియ్యం అందజేత



నవతెలంగాణ-గూడూరు
గూడూరు మండల కేంద్రంలోని తోటకురి లచ్చమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. తోటకూరి లచ్చమ్మ కుటుంబాన్ని సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు, స్థానిక నాయకులు పరామర్శించి 75 కేజీల బియ్యాన్ని అందజేశారు. లచ్చమ్మ మృతిపట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలోమండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ చంటిస్వామి, మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ.రసూల్, మండల కార్యదర్శి సుర గంగయ్య, మండల సీనియర్ నాయకులు రూప్ రెడ్డి వెంకట్ రెడ్డి, ఏదుల ఆదినారాయణ, టౌన్ కార్యదర్శి సూర శ్రీను, రాచర్ల నాగయ్య, నాగేల్లి వీరస్వామి, ఎండి షాజహాన్, కుటుంబ సభ్యులు , తోటకూరి యాకయ్య, తోటకూరి సోమయ్య తోటకూరి శ్రీను, తోటకూరి అశోక్, తోటకూరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి క్రీడలకు విద్యార్థుల ఎంపిక



నవతెలంగాణ-కొత్తగూడ
తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో రాష్ట్రస్థాయి జరిగిన క్రీడలలో గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాల విద్యార్థులు అత్యంత క్రీడా స్ఫూర్తిని కనబరిచారు. ఈ క్రీడలలో అథ్లెటిక్ విభాగం నుంచి శివ గణేష్ అనే విద్యార్థి, హ్యాండ్ బాల్ విభాగం నుంచి బి.రాహుల్‌బాబు జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరులో అక్టోబర్ 8న హ్యాండ్ బాల్ 17-19న అథ్లెటిక్స్ జరగబోయే సబ్ జూనియర్ జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొననున్నారు. ఈ క్రీడలలో విద్యార్థులకు మంచి శిక్షణ ఇచ్చిన కోచ్‌లు ధనాజీ, సుధీర్‌లను పీజీహెచ్ఎం ధరావత్ సారయ్య, జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ సిహెచ్ కొమ్మాలు, వార్డెన్ జంపయ్య ఉపాధ్యాయులు దనసరి పాపయ్య, రేగ పాపయ్య, రాజమ్మ, స్వరూపలు అభినందించారు.

వ్యాసరచన, చిత్రలేఖన పోటీల్లో శ్రీ వివేకవర్ధిని విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-కేసముద్రంరూరల్:
త్రిదండి చిన్న జీయర్ స్వామి ప్రజ్ఞా వికాస్ మహబూబాబాద్ లో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో మండలంలోని శ్రీ వివేకవర్ధిని విద్యార్థులు నలమాస లాస్రశ్రీ, ఉట్కూరు సాక్షర, బీరెల్లి ఓం సాయి, గోవింద, శ్రీవిద్య లు ప్రథమ, ద్వితీయ స్థానాలు, చిత్రలేఖనంలో దేవరాజు ఆనంద్, నిహారికలు ప్రథమ ద్వితీయ స్థానాలు పొందినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యకాంతం గౌడ్ తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని ముచింతల్ లో త్రిదండి చిన్న జీయర్ స్వామీజీ చేతుల మీదుగా విద్యార్థులు ప్రశంసా పత్రాలను, నగదు బహుమతిని స్వీకరించినట్లు యాకాంతం గౌడ్ తెలిపారు. ఈసందర్భంగా సోమవారం పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చిర్ర నరేష్, గడ్డమీది నవీన్ కుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం
టీఆర్ఎస్ నాయకులు జైసింగ్

నవతెలంగాణ-తొర్రూరు
బాధిత కుటుంబానికి అండగా ఉంటామని టిఆర్ఎస్ నాయకులు జయసింగ్ అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు రిక్షా కాలనీలో నివాసముంటున్న మంగళపల్లి యాకయ్య ఉదయం మృతి చెందడంతో జైసింగ్ అతని కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. తక్షణ సహాయంగా కుటుంబానికి రూ.1500 వందల ఆర్థికసాయం అందజేశారు. ఈకార్యక్రమంలో బాలు, శేషీ, ధర్మయ్య, వెంకన్న, యాకయ్య నాగరాజు,రెడ్డి, గణేష్, సురేష్, లక్ష్మా తదితరులు పాల్గొన్నారు.

విష జ్వరంతో రైతు మృతి

నవతెలంగాణ-కొత్తగూడ
మండలంలోని మైలారం తండాలో జ్వరంతో బాదావత్ స్వామి హన్మకొండ అజారా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడు. అతనికి భార్య జ్యోతి ఇద్దరు అమ్మాయిలు హర్షిత, వైష్ణవి ఒక కుమారుడు హర్షవర్ధన్‌లు ఉన్నారు. వ్యవసాయం, కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించే ఆకుటుంబం పెద్ద దిక్కు అయిన స్వామి మరణించడంతో కుటుంబ సభ్యులు దిక్కు తోచలేని స్థితిలో ఉన్నారు. పలువురు వారిని చూసి కంటతడి పెట్టారు.

బతుకమ్మ చీరల సేకరణ

నవతెలంగాణ-శాయంపేట

ఇటీవల తెలుగు రాష్ట్రాలలో తుఫాన్ బీభత్సంతో నిరాశ్రయులైన వరద బాధితుల కోసం డిఆర్డిఏ అధికారుల ఆదేశాల మేరకు బతుకమ్మ చీరల సేకరణ చేపట్టారు. గత ప్రభుత్వం సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేసింది. పంచాయతీ కార్యదర్శులు మహిళలకు చీరలను పంపిణీ చేయగా మిగిలి ఉన్న చీరలు గ్రామపంచాయతీ కార్యాలయాలలో నిలువ చేశారు. వరద బాధితులకు పంపిణీ చేయడానికి డిఆర్డిఏ అధికారుల ఆదేశాల మేరకు ఎంపీడీవో ఫణి చంద్ర గ్రామపంచాయతీలో నిల్వ ఉన్న బతుకమ్మ చీరలను ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేయడంతో సోమవారం పంచాయతీ కార్యదర్శులు బతుకమ్మ చీరలను వాహనాలలో తీసుకొని వచ్చి ఎంపిడిఓ కార్యాలయానికి చేర్చారు. వీటన్నిటిని డిఆర్డిఓ అధికారులకు అందజేస్తామని ఎంపీడీవో తెలిపారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హసన్ పర్తి మెడికల్ ఆఫీసర్ మానస అన్నారు. సోమవారం హసన్ పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ భీమారంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఇందులో 206 మందికి వైద్య పరీక్షలు చేయడం జరిగింది. 21 మందికి డెంగ్యూ, మలేరియా పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇందులో అందరికి ఎలాంటి వ్యాధి నిర్ధారణ కాలేదని వైద్యాధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో 55వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత,మాజీ కార్పొరేటర్ వెంకటేశ్వర్లు,మెడికల్ ఆఫీసర్ మానస, హెల్త్ సూపర్వైజర్స్ లచ్చులు రుతమ్మ, హెల్త్ అసిస్టెంట్స్ సంతోష్, మోసిన్, నాగయ్య, ఆశాలు రమ, గ్రేస్ మనీ, ఏఎన్ఎం లు స్వరూపారాణి, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇళ్లు మంజూరు చేయాలి

నవతెలంగాణ-సుబేదారి

నిరుపేదలకు ఇందిరమ్మ నివాస గృహాలు మంజూరు చేయాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు,డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, సింగారపు రవి ప్రసాద్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అంకేశ్వరపు రాంచందర్ రావు అన్నారు. సోమవారం మాట్లాడుతూ హసన్‌పర్తి మండలం వంగపహాడ్ గ్రామంలో నివాస స్థలాలు లేని కడు నిరు పేద దళిత కుటుంబాలు గత మూడు సంవత్సరాలనుండి గ్రామంలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 516 లో సూమారుగా 70 కుటుంబాలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారు.వీరికి రాష్ట్ర ప్రభుత్వం నివాస స్థలాలు ఇప్పించి ఇందిరమ్మ గృహాలు మంజూరి చేయాలని అన్నారు. సోమవారం నాడు కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టరు ప్రావీణ్య కి, ఆర్డివో కు బాధిత దళిత కుటుంబాలతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసు, రాకేష్,మొగిలి,మధున, జ్యోతి,సంధ్య,లక్ష్మిమమత, శ్యామల, శిరోమణి, సరోజన, ప్రభ, భారతమ్మ, రాజయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ బుక్స్, డిక్షనరీల పంపిణీ

నవతెలంగాణ-నడికూడ

మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో వాసవి క్లబ్ హనుమకొండ వారు విద్యార్థులకు డిక్షనరీలు, నోట్ బుక్ లు ఉచితంగా పంపిణీ చేసినట్లు హెచ్ఎం హనుమంతరావు తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులకు వాసవి క్లబ్ హనుమకొండ వారు రూ.5వేల విలువగల డిక్షనరీలు, నోట్ బుక్స్ అందజేశారని వారికి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్, హన్మకొండ ప్రసిడెంట్ యిరుకుళ్ల శ్రీనివాస్, జిల్లా కేబినెట్ ట్రెజరర్ పబ్బతి నాగభూషణం, రీజనల్ చైర్మన్ మాధంశెట్టి సంపత్, మాజీ ప్రసిడెంట్ ఐత వెంకటేశ్వర్లు, సెక్రటరీ గౌరిశెట్టి శ్రీనివాస్, పాఠశాల విద్యా కమిటి అమ్మ ఆదర్శపాఠశాల చైర్మన్ స్రవంతి, పాఠశాల ఉపాధ్యాయ బందం దొంతుల శ్రీనివాస్, సుమలత, శ్రవణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మండలస్థాయి ఎస్‌జీఎఫ్ఐ క్రీడా పోటీలు

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో సోమవారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలతో పాటు, గురుకుల పాఠశాలల విద్యార్థు లకు మండల స్థాయి ఎస్‌జిఎఫ్ఐ క్రీడా పోటీలను నిర్వహించినట్లు మం డల కార్యదర్శి గీత తెలిపారు. అండర్-14, 17 విభాగాల్లో క్రీడలు నిర్వహించగా 30 0 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీలత, మండల నోడల్ ఆఫీసర్ టి. రమేష్, వివిధ పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు రజినీ కాంత్, కమలాకర్, తరంగిణి, ధనుపాల్, స్రవంతి, కావ్య, జ్యోతి పాల్గొన్నారు.

చేతి పంపు మరమ్మత్తు

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామంలోని ముస్లిం వీధిలో చెడిపోయిన చేతిపంపును సోమవారం పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ బోర్ మెకానిక్ బాసాని శ్రీనివాస్ తో మరమ్మతు చేయించారు. విద్యుత్ అంతరాయాలతో, బోర్ మోటార్ల మరమ్మతులతో ఇటీవల త్రాగునీరు సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ప్రజల ఇబ్బందులు తొలగించడానికి పంచాయతీ కార్యదర్శి రత్నాకర్ చేతిపంపు ను మరమ్మతు చేయించారు. దీంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

చౌడారం అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ మండలం చౌడారం అంగన్వాడి కేంద్రంలో సోమవారం అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ రేణుక (రవళి) మాట్లాడుతూ పౌష్టికాహారం పట్ల అవగాహన కల్పించారు. చేతులను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కన్న రాజు, రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, అంగన్వాడీ టీచర్ జగదాంబ, ఏఎన్ఎం వసంత, ఆశా వర్కర్ స్వరూప, తల్లులు, గర్భిణీలు, బాలికలు, కిశోర బాలికలు గ్రామస్తులు పాల్గొన్నారు.

స్వార్థం కోసమే కొమ్మూరిపై ఆరోపణలు

నవతెలంగాణ-బచ్చన్నపేట

గత కొన్ని రోజులుగా కొంతమంది సీనియర్ నాయకులు వారి రాజకీయ స్వార్థం కోసం నియోజకవర్గంలో వారి పెత్తనం కోసం పని కట్టుకొని ప్రతాప్ రెడ్డి మీద బురద చల్లుతున్నారు. ఇది ముమ్మాటికి అవాస్తవం ప్రతాప్ రెడ్డి గారి జీవిత చరిత్ర నిలువెత్తు నిజాయితీకి నిదర్శనం, అట్లాంటి వ్యక్తి పైన గత అసెంబ్లీ ఎన్నికల్లో తటిలో ఓడిపోయినప్పటికీ ప్రజల్లో ప్రతాప్ రెడ్డికి ఉన్న ఆదరణ చూసి ఓర్వలేక కొంతమంది స్వార్థ ప్రయోజనాలకు ఆరోపణలు చేస్తున్నారు, ఆయన యొక్క హుందాతనాన్ని దిగజార్చే ప్రయత్నం చేస్తున్నారు, వీరి యొక్క స్వార్థ రాజకీయాలు ఎక్కువ రోజులు నిలువని నియోజకవర్గ కిసాన్ కోఆర్డినేటర్ జంగిటి నరేష్ పేర్కొన్నారు.మరియు మన నియోజకవర్గంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని ఏ ఒక్కరోజు ప్రశ్నించని సీనియర్ నాయకులు, కోట్లాది రూపాయల నిధులు తెచ్చి చేర్యాల జనగామ ప్రాంతాన్ని అభివద్ధి చేస్తున్న ప్రతాప్ రెడ్డిని విమర్శించడం పనికిమాలిన చర్యగా పేర్కొన్నారు, కావున ఇప్పటికైనా నియోజకవర్గ అభివద్ధికి పాటుపడాలని తెలిపారు.

జీపి కార్యదర్శుల మండల అధ్యక్షులుగా రాయికంటి రాజు

నవతెలంగాణ-ఆత్మకూరు



మండలంలోని 16 గ్రామ పంచాయతీలో గాను కార్యదర్శులు ఉన్నారు. సోమవారం పంచాయతీ కార్యదర్శుల ఆత్మకూరు నూతన మండల కమిటీ ఎన్నిక ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీఓ విమల ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. మండల కమిటీ అధ్యక్షులుగా రాయి కంటి రాజును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులు కంచర్ల సుజన, కోశాధికారి పెద్దిరెడ్డి జితేందర్ రెడ్డి, కార్యదర్శి అన్న అనూష, సహకార కార్యదర్శి చల్ల సంధ్య, కార్యనిర్వహక కార్యదర్శి కొత్తపల్లి లావణ్య, లను నూతన కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ తనను నమ్మి అధ్యక్షులు గా ఎన్నుకున్నారు దుకు ధన్యవాదాలు తెలిపారు. తోటి కార్యదర్శుల సమస్యలు పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ రాజిరెడ్డి, పి. జితేందర్ సీహెచ్ సంధ్యా ఏ. అనూష,స్వేతా, సుజన అరుణ, సంపూర్ణ, క్రాంతి, సతీష్ పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్ష మేరకే అభివృద్ధికి కృషి : మంత్రి పొన్నం



నవతెలంగాణ-ఎల్కతుర్తి

పలు జిల్లాలను కలుపుతూ ముఖ ద్వారం గా ఉన్న ఎల్కతుర్తిని ఇక్కడి ప్రాంత ప్రజల ఆకాంక్షల మేరకే జంక్షన్ నిర్మాణంతో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు, సుందరీ కరణ, అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సిద్దిపేట, కరీంనగర్, వరంగల్ జిల్లాలను కలిపే ప్రధాన రహదారి పక్కనే ఉన్న ప్రాంతాన్ని జంక్షన్ నిర్మాణంతో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు తదితర ప్రతిపాదిత ప్రాంతాలను కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జీడబ్ల్యుఎంసీ అశ్విని తానాజీ వాకడే, ఇతర అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. ప్రతిపాదిత జంక్షన్ నిర్మాణ స్థలంతో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసే ప్రాంతం, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాన్ని మంత్రి, ఉన్నతాధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ హనుమకొండ జిల్లా ముఖద్వారంగా ఎల్కతుర్తి మండల కేంద్రం ఉందన్నారు. ఇక్కడి ప్రజల ఆకాంక్షల మేరకు అభివద్ధికి చర్యలు చేపట్టే విధంగా జిల్లా కలెక్టర్ తో పాటు ఇతర శాఖల అధికారులతో కలిసి ప్రతిపాదిత స్థలాలను పరిశీలించినట్లు తెలిపారు. స్థానిక బస్టాండ్ సెంటర్ తో పాటు అంబేద్కర్ చౌరస్తా, హనుమకొండ, కరీంనగర్, హుస్నాబాద్, సిద్దిపేట రోడ్లను కలుపుతూ ఉన్న ఈ ప్రాంతంలో ఎవరికి ఇబ్బందులు లేకుండాఉపాధి అవకాశాలు మెరు గుపడే విధంగా సౌలభ్యాలను, ఈ ప్రాంతంగా ఉండే వెళ్లే ప్రయాణికుల కోసం తన సూచనల మేరకు ఆహ్లాదకరమైన కూడలిగా తీర్చిదిద్దేందుకు కుడా బాధ్యతలు చేపడుతుందన్నారు.

విద్యార్థులు పోటీతత్వం అలవర్చుకోవాలి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని విద్వాన్ కాలేజ్ డైరెక్టర్ బందు వెంకట్ అన్నారు. సోమవారం హన్మకొండ భీమారంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు యాట మహిపాల్ రెడ్డి, యం. జగదీశ్వర్‌తో కలిసి బందు వెంకట్ మాట్లాడుతూ విద్వాన్ కాలేజీ రెండు శతాబ్దాలు పూర్తి చేసుకున్నందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు మొదటి సంవత్సరం విద్యార్థులకు రెండవ సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలికారు, విద్వాన్ కాలేజీ 20 ఏళ్లుగా గ్రామీణ విద్యార్థి విద్యార్థులను మట్టిలోని మాణిక్యాలుగా తీర్చిదిద్దడం జరిగింది, సాధారణ ఫీజులతో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి ఉన్నతమైన స్థాయికి చేర్చుమన్నారు. తమ కాలేజీలో చదివిన విద్యార్థులు ఇంజనీర్లు, డాక్టర్లు గా పోలీసులుగా సాఫ్ట్వేర్లు గా వివిధ రంగాలలో స్థిరపడడం తమకు ఎంతో గర్వంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆట పాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్వాన్ కళాశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

27 అంబర్ ప్యాకెట్లు పట్టివేత, ఇద్దరిపై కేసు నమోదు

నవతెలంగాణ-శాయంపేట

ప్రభుత్వ నిషేధిత అంబర్, ఆర్.ఆర్ టుబాకో ప్యాకెట్లు తీసుకు వెళ్తున్న వారిని పట్టుకుని, వాటిని సీజ్ చేసి, ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. మండలంలోని మాందారిపేట గ్రామంలో పోలీసులు సోమవారం పెట్రోలింగ్ చేస్తుండగా ఇద్దరు అనుమానితులు పోలీసులను గమనించి పారిపోతుండగా, వారిని పట్టుకుని తనిఖీ చేయగా వారి వద్ద 27 అంబర్ ప్యాకెట్లు, 13 ఆర్ ఆర్ టుబాకో ప్యాకెట్లు లభించగా, వాటిని స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. వాటి విలువ రూ.7,892 ఉన్నట్లు తెలిపారు. అంబర్ ప్యాకెట్లను తీసుకెళ్తున్న మాందారిపేట గ్రామానికి చెందిన ముక్క కష్ణమూర్తి, మల్యాల వెంకటేశ్వర్లుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ముగిసిన జిల్లాస్థాయి చదరంగం పోటీలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ జిల్లా చదరంగ సమైక్య ఆధ్వర్యంలో హనుమకొండ లోని టీటీడీలో అండర్ 15 చదరంగం క్రీడా పోటీలు ఘనంగా ముగిసాయి అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు మరియు మెడల్స్ ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. ఇందులో ప్రతిభ కనబరిచిన బాలుర నుండి నలుగురు బాలికల నుండి నలుగురు అక్టోబర్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొంటారు. విజేతలుగా నిలిచిన బాలికలు జాన్వి తోట, పి.లక్ష్మీ శార్వాణి, కె.ఆరాధ్య, ఎం.హాస్య, బాలుర విభాగము నుండి జీ.విద్యదన్, ఎం.అభిన వ్ రెడ్డి, అల్లాడి శ్రీవాట్సన్, డీ.జితేష్, ఈ కార్యక్రమంలో ఆర్బిటర్స్ శ్రీనివాస్ ప్రేమ్సాగర్ పాల్గొన్నారు.

పాఠశాలకు బీరువాల బహుకరణ

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు సోమవారం పూర్వ విద్యార్థులు రెండు బీరువాలను బహుకరించారు. పాఠశాలలో 1979-80 లో పదవ తరగతి చదివిన విద్యార్థులు అడ్మిషన్ రిజిస్టర్‌లు, డాక్యుమెంట్స్ భద్రపరచడం కోసం రూ.25వేల విలువగల రెండు బీరువాలను సోమవారం హెచ్ఎంలకు అందజేశారు. పాఠశాల అభివద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కే. రవికుమార్, అంకేశ్వరపు సాంబయ్య,వేముల అశోక్ రెడ్డి, పున్నం వీరారెడ్డి, కుసుమ రాజేంద్రప్రసాద్, కందగట్ల రాజేందర్, కుసుమ అశోక్, పసునూటి రమేష్, పైడిమల్ల కోటి, భాస్కర్ పాల్గొన్నారు.

గుడిసెవాసులకు ఇంటి పట్టాలు ఇవ్వాలి : సీపీఐ

నవతెలంగాణ-శాయంపేట

ఇల్లు లేని నిరుపేదలు ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారని, గుడిసె వాసులకు ఇంటి పట్టాలు అందజేసి, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని పెద్దకొడపాక రెవెన్యూ శివారులోని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వేసుకున్న గుడిసె ప్రాంతంలో సోమవారం మండల కార్యదర్శి బత్తిని సదానందం అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా బిక్షపతి పాల్గొని మాట్లాడారు. ఇళ్ల స్థలాల కోసం పక్క ఇండ్ల నిర్మాణం కోసం దేశ స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్న పేదలు పోరాడుతూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బడుగు బలహీన వర్గాలు నివసించేందుకు స్థలం లేక, ఇండ్లు లేక దుర్భర జీవితం గడుపుతున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని దుస్థితి నెలకొందన్నారు. గత ప్రభుత్వం పేదలకు ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇస్తామని హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేసినందు వల్లే అధికారం కోల్పోయిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇండ్ల స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని హామీలు ఇచ్చారని, హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి అనుకారి అశోక్, నాయకులు ఓర్లాల రమేష్, ఎండి అంకుషావలి, పుట్ట కళావతి, భోగి రమాదేవి, ముంద్రాతి రమేష్, ఎండి మైనోద్దీన్, గుడిసె వాసులు పాల్గొన్నారు.

మండలస్థాయి ఎస్‌జీఎఫ్ఐ క్రీడాపోటీలు ప్రారంభం

నవతెలంగాణ-వేలేరు

మండల కేంద్రం వేలేరులోని జెడ్‌పిహెచ్ఎస్‌లో ఎస్‌జిఎఫ్ఐ క్రీడలను కాంప్లెక్స్ హెచ్ఎం జి.రాజన్న మండల విద్యాశాక నోడల్ అధికారి ఎం చంద్ర మౌళి, ఎస్‌జిఎఫ్ఐ సెక్రెటరీ,ఫిజికల్ డైరెక్టర్ రాజేశ్వరి, మండలంలోని ఫిజికల్ డైరెక్టర్లతో కలసి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్‌జిఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగే క్రీడలలో కబడ్డి, కోకో, వాలిబాల్ క్రీడలలో 14, 17 ఏళ్లలోపు విద్యార్థులకు బాలికలకు సోమవారం, మంగళవారం బాలురకు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు పి.సునీల్‌కుమార్, స్వప్న, రాజ్‌కుమార్, పీఈటీలు కిరణ్మయి, సంజీవ్, స్వామితోపాటు ఉపాధ్యాయులు సమ్మయ్య, బాస్కర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కోతులను పట్టేసిన మున్సిపల్ సిబ్బంది

నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 65 డివిజన్ ఎల్లాపూర్ గ్రామంలో శానిటరీ ఇన్స్పెక్టర్ భాషా నాయక్ ఆధ్వర్యంలో జిడబ్ల్యూఎంసి సిబ్బంది అధిక సంఖ్యలో కోతులను పట్టుకున్నారు. గత కొన్ని రోజుల క్రితం గ్రామంలో గజ్జి కుక్కలు,కోతులు, పందులు మనుషులపై దాడి చేస్తున్నాయని గ్రామస్తులు అధికారులకు పిర్యాదు చేశారు.ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులకు పిర్యాదు చేసినా పట్టించుకోకుండా ఉండడం వల్ల గత కొన్ని రోజుల క్రితం జన్ను సహర్ష్ ఇందిరా కాలనీలో తన తండ్రి నాగరాజుతో కలిసి కాలనీలో గల వినాయకుని మండపానికి దర్శనం కోసం వెళ్ళాడు.పిల్లలతో సంతోషంగా ఆడుకుందామని వెళ్తున్న సమయంలో కొన్ని కోతులు సహర్ష్‌పై దాడి చేసి, కరవడంతో పిల్లాడు అరవగా,అది చూసి దగ్గరగా ఉన్నటువంటి రేనుకుంట్ల కవిత గట్టిగా అరవడంతో కోతుల గుంపు అక్కడి నుండి వెళ్లిపోయాయి. పిల్లవాణ్ణి పరిశీలించగా వీపువెనుక భాగమున కోతులు దాడి చేయగా గాయాలయ్యాయి.గ్రామస్తుల పిర్యాదు మేరకు స్పందించిన అధికారులు సోమవారం గ్రామానికి వచ్చి కోతులను పట్టుకొని బోనులో వేసుకొని తీసుకెళ్లారు.

ప్రైవేట్ హాస్టల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కాసు శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హన్మకొండ హంటర్ రోడ్ సత్యం కన్వెన్షన్ హాల్ జరిగిన గ్రేటర్ వరంగల్ ప్రైవేట్ హాస్టల్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షులు గా కాసు శ్రీనివాస్ రెడ్డి 237 ఓట్లు పోలు కాగా ఏరుకొండ పవన్ కుమార్ గౌడ్ 166 ఓట్లు పోలైనవి,కాసు శ్రీనివాస్ రెడ్డి 71 ఓట్లతో అధ్యక్షులుగా విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శి పంచాగిరి రత్నాకర్ పైన 54 ఓట్లతో జీనుకల లక్ష్మణరావు, ఉపాధ్యక్షులుగా మానుపటి రమేష్ పైన 67 ఓట్లతో రాసురి రాజేష్, కోశాధికారి గొర్రె కష్ణ 65 ఓట్లతో చింతల నాగరాజు, సహాయ కార్యదర్శి గా బొక్క సుజిత్ పైన 77 ఓట్లతో శీలం శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు-1 ఉప్పుల దివ్య పైన 64 ఓట్లతో దోలా రాజు, కార్యవర్గ సభ్యులు-2 బొంగు లక్ష్మి పైన 52 ఓట్లతో బూర్గుల ప్రమోద విజయం సాధించినట్లు వరంగల్ గ్రేటర్ ప్రవేట్ హాస్టల్ అసోసియేషన్ ఎలక్షన్ స్టీరింగ్ కమిటీ కన్వీనర్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ప్రకటించారు.

ఈ ఎన్నికలు సజావుగా జరేగటట్లు ఎన్నికల స్టీరింగ్ కమిటీ సభ్యులు రామ్ ప్రసాద్, బోయిన చంద్ర మౌళి, పచ్చిక సురేందర్ రెడ్డి, యాస బట్టు మధుసూదన్ రాజు, కూడికల భాస్కర్, కీర్తి చంద్రమౌళి, గజేవెల్లి మనోహర్, మానుపాటి పరుశరామ్ నిర్వహించారు.

పిఎసిఎస్ సొసైటీ మాజీ చైర్మెన్ తండ్రి మృతి

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని ఎల్లారాయిని తొర్రూర్ పిఎసిఎస్ సొసైటీ మాజీ చైర్మెన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కూస భాస్కర్ రెడ్డి తండ్రి కూసా కొమురయ్య(60) నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందగా సోమవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకండ్ల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, పాలకుర్తి మాజీ సర్పంచ్ గంగు కష్ణమూర్తి, వి ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మొలుగూరి యాకయ్య ఆదివారం మండలంలోని ఈరవెన్ను గ్రామంలో గల మతుడు కొమురయ్య ఇంటికి వెళ్లి మతుడి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మతుడి కుమారుడు భాస్కర్ ను కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారి వెంట, ఓబీసీ సెల్ రాష్ట్ర కన్వీనర్ పులి గణేష్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిర్రు సోమేశ్వర్, దేవస్థానం మాజీ చైర్మన్ చిలువేరు కష్ణమూర్తి, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి, మండల ఎస్సీ బీసీ సెల్ అధ్యక్షులు గాదెపాక భాస్కర్, బైకాని ఐలేష్ గౌడ్, మొగుళ్ళ కుమార్ గౌడ్, శాతపురం గ్రామ మాజీ సర్పంచ్ పసులాది వెంకటేష్, సీనియర్ నాయకులు లోనే శ్రీనివాస్, పసులాది ప్రశాంత్,చిలువేరు సంపత్, కడుదుల ప్రభాకర్, పసులాది యాకస్వామి, పసులాది ఎల్లయ్య, తదితరులున్నారు.

గ్రీవెన్స్‌సెల్ హెల్ప్ డెస్క్‌ను సందర్శించిన కలెక్టర్

నవతెలంగాణ-సుబేదారి

జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సోమవారం వయోవృద్ధుల సంరక్షణ చట్టం జిల్లా కమిటీ సమావేశంలో గ్రీవెన్స్ సెల్‌లో వయోవృద్ధులు, వికలాంగులు, మహిళలు, నిరక్షరాస్యులు వినతి పత్రాలు సమర్పించుటలో ఇబ్బంది పడుతున్న దృష్ట్యా మా సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు గ్రీవెన్స్‌సెల్‌కు వచ్చు వయోవృద్ధులు, వికలాంగులు, మహిళలు వినతి పత్రాలు రాయటంలో మీ సంస్థ బాధ్యత వహించాలని కోరగా సోమవారం మా సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ విద్యా రణ్యపురి, గోపాలపురం జిల్లా పక్షాన తేరాల యుగంధర్ కార్యదర్శి ఆధ్వర్యంలో మార్క రవీందర్ గౌడ్, సీతారామరావు, శివాజీ హెల్ప్ డెస్క్ లో వచ్చిన వారికి వినతి పత్రములు రాసిస్తూ వాళ్లకు తగు సూచనలు చేశారు. తెలంగాణలో మొట్టమొదటిసారిగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేశాము. మహిళలు నిరక్షరాస్యులు వినతి పత్రములు స్వచ్ఛందంగా రాసి ఇచ్చుటకు గాను సోమవారం ఏవో సత్యనారాయణ చేత ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో కజంపురం దామోదర్, కొండ బత్తుల రాజేందర్, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, జిల్లా రెవెన్యూ అధికారి కార్యాలయ సిబ్బంది హాజరై మొదటి కార్యక్రమము విజయవంతంగా నిర్వహించుటకు సహకరించినందుకు ధన్యవాదములు తెలిపారు. గ్రీవెన్స్ సెల్ హెల్ప్ డెస్క్ ను మా సంస్థ సామాజిక బాధ్యతగా ప్రతి సోమవారం సేవాలందిస్తామని కార్యదర్శి ,జిల్లా కమిటీ తేరాల యుగేందర్, కమిటీ సభ్యులు తెలిపారు.

ప్రొఫెసర్ కోదండరాం కలిసిన విద్యార్థి నాయకులు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాత మొట్టమొదటగా సోమవారం కాకతీయ యూనివర్సిటీ కి వచ్చిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసిన కేయు యూనివర్సిటీ విద్యార్థి నాయకులు అంతర్జాతీయ క్రీడాకారుడు ఆలోజీ నాయక్ పలు సమస్యలపై వినీతి పత్రం ఇవ్వడం జరిగింది. కాకతీయ యూనివర్సిటీ లో సివిల్స్ కోచింగ్ సెంటర్, ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, రాష్ట్రంలో ఉన్న అన్ని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలి ప్రతి నియోజకవర్గంలో ఒక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలనికోరడం జరిగింది. ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీగా సానుకూలంగా స్పందిస్తూ సమస్యలను పరిష్కరిస్తామని కోరారు.

విర్ ఫౌండేషన్ సేవలు మరువలేనివి

నవతెలంగాణ-జఫర్ గడ్

విర్ ఫౌండేషన్ అధ్వర్యంలో ఫౌండేషన్ కన్వీనర్ మొలుగూరి యాకయ్య గౌడ్ గారి చిన్ననాటి మిత్రులు స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య వారి సతీమణి మంచాల భారతమ్మ ఘనంగా సన్మానించి ప్రజలకు గొడుగులు పంపిణీ చేశారు. మండల కేంద్రంలో వి ర్ ఫౌండేషన్ సేవలు మంచాల ఎల్లయ్య, భారతమ్మ చేతుల మీదిగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ నాయకులు మొగుళ్ళ కుమార్ గౌడ్, లకావత్ సురేష్, తాటికాయల రాజేందర్, మామిడాల మధుబాబు, పనికిర మోహన్ రాజు, కన్నసోమశేఖర్ , ఎర్ర నరేష్, సంగ వెంకటనారయణ, మాచర్ల శ్రీనివాస్, యతం నర్సింహులు, తాటికాయల నర్సయ్య, ఎండీ.అంకూస్ తదితరులు పాల్గొన్నారు.

వర్తక సంఘం ఆధ్వర్యంలో ఎస్సై కి సన్మానం

నవతెలంగాణ-కొడకండ్ల

కొడకండ్ల ఎస్సైగా చింతరాజు బాధ్యతలు స్వీకరించడంతో సోమవారం వర్తక సంఘం ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షులు సతీష్ కార్యవర్గ సభ్యులు పూర్ణచందర్ కష్ణ నవీన్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని రామవరంకు చెందిన దుంబాల లక్ష్మణ్‌జీ, రంగాపురం గ్రామానికి చెందిన పురుషోత్తం రెడ్డి, రామన్నగూడెం గ్రామ శివారు కున్సో త్ తండా చెందిన మంగమ్మ అనారోగ్యానికి గురై మృతి చెందగా సోమవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సోమవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రామోజీ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాము ఎఫ్ ఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ సోమరాములు గాంధీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మిరప కూరగాయల నారు కొనుగోలు చేసే రైతులు జాగ్రత్త

జిల్లా ఉద్యాన పట్టుపరిశ్రమ శాఖ అధికారిణి సంగీత లక్ష్మీ

నవతెలంగాణ-సుబేదారి

మిరప కూరగాయల నారు కొనుగోలు చేసే రైతులు జాగ్రత్త అని హనుమకొండ జిల్లా ఉద్యాన పట్టుపరిశ్రమ శాఖ అధికారి సంగీత లక్ష్మీ అన్నారు.సోమవారం వారి కార్యాలయంలో మాట్లాడుతూ ఇటీవల కాలంలో రైతులు మిర్చి, కూరగాయలు తదితర సుగంధ ద్రవ్యాలు మొదలైన పంటలకు విత్తనం బదులుగా నారు మొక్కలను స్థానిక నర్సరీలలో కొనుగోలు చేసి సాగుచేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వంవారు కల్తీ నారుని అరికట్టి ఆరోగ్యకరమైన నారును రైతులకు అందుబాటులో తెచ్చేవిధంగా ఉద్యాన శాఖ ద్వారా నర్సరీ రిజిస్ట్రేషన్ చేయుటకు నర్సరీ క్రమబద్ధీకరణ 2017 అమలు కొరకు ఆదేశాలు జారీచేసారు. హనుమకొండ జిల్లా నర్సరీదారులు, నర్సరీలను ఉద్యాన శాఖ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొని నారును నర్సరీ చట్టం ప్రకారం పెంచాలని అన్నారు. రిజిస్ట్రేషన్ అయిన నర్సరీల నుండి మాత్రమే నారును కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు.నర్సరీ లైసెన్స్ లేకుండా నర్సరీ నుండి మిరప, కూరగాయలు మొదలైన నారు అమ్మవద్దు, కొనవద్దని అన్నారు. నర్సరీ నియమ నిబంధనలు పాటించని వారి పై నకిలీ విత్తనాలు, నారు పోసిన వారి పై పిడి యాక్టు పెట్టి జైలు,యాభై వేల జరిమానా విధించబడునని హార్టీ కల్చర్ అధికారిణి సంగీత లక్ష్మీ తెలిపారు.

తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి

నవతెలంగాణ-లింగాలఘణపురం

ప్రతి సోమవారం లింగాల గణపురం తహసిల్దార్ కార్యాలయం నందు ఉదయము 10:30 గంటల నుండి ప్రజావాణి/ గ్రీవెన్స్ కార్యక్రమము నిర్వహించడం జరుగుతుందని తహశీల్దార్ వినయలత తెలిపారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు. ప్రజావాణి లో నాలుగు దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు.

పిఎసిఎస్‌లో విచారణ చేపట్టిన అసిస్టెంట్ రిజిస్టార్ రాధిక

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సోమవారం రాత్రి అసిస్టెంట్ రిజిస్టర్ రాధిక, సీనియర్ ఇన్స్పెక్టర్ అఫ్జల్ విచారణ చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల వరకు రుణమాఫీ ప్రకటించగా, తనకు రుణమాఫీ కాలేదని, రుణమాఫీ విషయమై పలుమార్లు సీఈఓ కు తెలియజేసిన సరిచేస్తానని తెలుపడంతో, ఏవో, ఏఈఓ, బ్యాంకు మేనేజర్ ను సంప్రదించగా మీరు తీసుకున్న క్రాప్ లోన్ కంటే ఎక్కువగా ఉందని, అందుకే రుణమాఫీ కాలేదని తెలపడంతో, తనకు తెలియకుండానే చాలామందికి పంట రుణాలు పెంచి వ్రాసినారని, దీంతో రైతుల రుణమాఫీ జరగలేదని, తనకు న్యాయం చేయాలని మాజీ సర్పంచ్ కందగట్ల రవి ఈనెల 21న డిసిఓకు ఫిర్యాదు చేశారు. డిసిఓ ఆదేశాల మేరకు అసిస్టెంట్ రిజిస్టర్ రాధిక, సీనియర్ ఇన్స్పెక్టర్ అఫ్జల్ సోమవారం రాత్రి కార్యాలయానికి చేరుకొని రికార్డులను తనిఖీ చేశారు. మంగళవారం పూర్తి తనిఖీ అయ్యాక, వివరాలను వెల్లడిస్తామని, నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని అసిస్టెంట్ రిజిస్టర్ రాధిక తెలిపారు. ఈ తనిఖీలలో డిసిసిబి ఆత్మకూరు బ్రాంచ్ మేనేజర్ హరిత, పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, సిబ్బంది పాల్గొన్నారు.

మా ఆస్తి.... మాకు అప్పగించాలని తల్లిదండ్రుల ఫిర్యాదు

నవతెలంగాణ-శాయంపేట



హమాలి పనిచేసి ఆస్తులు సంపాదించి ముగ్గురు కుమారులకు మూడెకరాల చొప్పున భూమిని ఇచ్చానని, పరకాల పట్టణంలో మూడు గుంటల భూమిలో ఇండ్లు కట్టి ఇచ్చానని, వద్ధాప్యంలో ఉన్న తమను ఏ కుమారుడు పట్టించుకోవటం లేదని, మేము అవసరం లేనప్పుడు, మా ఆస్తులు ఎందుకని, మేము ఇచ్చిన ఆస్తులు మాకు ఇప్పించండి అని వద్ధ దంపతులు వేడుకుంటున్నారు. బాధితులు చెక్క చంద్రయ్య, సారమ్మ దంపతుల తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని పెద్దకొడపాక గ్రామానికి చెందిన చెక్క చంద్రయ్య సారమ్మ దంపతులకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె కలరు. చంద్రయ్య హమాలీ పని చేసి గ్రామంలో 10 ఎకరాల భూమి పరకాల పట్టణంలో మూడు గుంటల స్థలాన్ని కొనుగోలు చేశాడు. ముగ్గురు కుమారులకు 2002లో మూడు ఎకరాలకు చొప్పున భూమిని పంపిణీ చేయడమే కాక, పరకాలలో మూడు గుంటలలో కట్టిన ఇంటిని 2012లో సమానంగా పంపకాలు చేసినట్లు తెలిపారు. గ్రామంలో లక్ష ఇరవై వేలతో 8 ఏళ్ల క్రితం షెడ్డు వేసుకొని అందులో జీవిస్తున్నట్లు తెలిపారు. తమకు ఆరోగ్యాలు సరిగా లేవని, ఏ కుమారుడు కూడా తమను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండవ కుమారుడు దామోదర్ ఆసుపత్రిలకు తీసుకెళతున్నట్లు తెలిపారు. కుమారులు పట్టించుకోకపోవడంతో జులై 7న స్థానిక పోలీస్ స్టేషన్లో, 8 న పరకాల ఏసీపి కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు చంద్రయ్య తెలిపారు.

అయినప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడంతో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్ లో కలెక్టర్ ప్రావిణ్యకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అనంతరం శాయంపేట ఎంపీడీవో కార్యాలయం ముందు విలేకరుల ముందు తమ గోడును వెల్లబోసుకున్నారు. తాము కనిపెంచిన తమ పిల్లలు వద్ధాప్యంలో తమ ఆరోగ్యాలు సరిగా లేకుండా ఉన్న తమను పట్టించుకోవడం లేదని, తమ వైపు కన్నెత్తి చూడడం లేదని, అలాంటి వారికి ఇచ్చిన తమ ఆస్తులను తమకే తిరిగి అప్పగించాలని జిల్లా కలెక్టర్ ముందు తమ గోడు వెల్ల బోసుకొన్నట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ న్యాయం చేయాలని వద్ధ దంపతులు కోరారు.